రూపాయలకు ఖరీదు చేసి రైతులు ఎనలేని కష్టాలు అనుభవించి పంటలు పండించినా సంవత్సరం బ్రహ్మాండమైన పంటలు 1975-76 లో పండిస్తే అది మా ఘనత అని చెప్పుకున్నాం. ఏ నాడయితే ప్రకృతి సహకరించి పంటలు సరిగా పండలేదో ఆ నాడు మా లోపమునల్ల ఇట్లా జరిగింది అని అనక ఆ లోపాన్ని ప్రకృతి పైననే నెట్టుతారు కాబట్టి ఏనాడయితే సహకరించి పంటలు పండాయో అది మీ బలం వల్లగాని లేదా రైతులకు మీరు ఇచ్చినటువంటి చేయూతవల్లగాని పండించింది కాదు రైతులు శ్రమ పడివాళ్ళ జీవనాధారము కొరకు కష్టపడి విపరీతమైన ధరలు ఉన్నప్పటికీ ఫెర్టిలైజర్స్ సేకరించుకొని వాటిని ఉపయోగించుకొని పంటలు పండించి చివరకి ఫెర్టిలైజర్స్ ధరలు కూడా లీసుకోలేని కనీసపు ధరలకు విక్రయించవలసిన దుస్థికి పాల్పడిన సంగతి ప్రభుత్వం అర్థం చేసుకోక పోవడం దురదృష్టకరం

నాగార్జునసాగర్, పోచంపాడు ప్రాజక్టుల విషయము ఒకసారి జ్ఞాపకము చేసుకోవాలి. వాటికొరకు ఎన్నికోట్లు ప్రతి సంవత్సరం. ఖర్చు చేస్తున్నాం, ప్రతి సంవత్సరం ఎంత పోచ్చుభూమికి నీరు యివ్వడానికి ప్రయత్నించగలిగాము అనేది అర్థము చేసుకోవాలి. పాత లెక్కలు కలిపి ఏకరేజి చెబుతున్నారు కాని ఖర్చు చేస్తున్న డబ్బుకు తగినట్లు కొత్త భూమి సాగులోకి వస్తున్నదా అనేది చూసినపుడు మీరు ఖర్చు చేస్తున్న డబ్బుకు సరిపోదని మనవిచేస్తున్నాను. 22,000 చౌక దుకాణాలు, 110 సూపర్ బజార్స్ పెట్టి బ్రహ్మాండముగా సేవ చేస్తున్నట్లు చెప్పారు. 22,000 చౌక దుకాణాలు ప్రజలకు ఏ రూపములో ఉపయోగపడుతున్నవి మంత్రి గారు తమ జవాబులో తెలవిచ్చాలి. సిటీలో తప్ప మిగతా ఏ ప్రాంతములోను ఉపయోగము లేదు. చక్కర యిస్తే గోధుమలు మాట అటుంచండి-పేపెండ్స్, ఇతర పెద్దలు, తహశీల్దారు కుమ్మక్కు అయి బ్లాక్ మార్కెటులో అమ్ము కొంటున్నారు. చక్కెర విషయము ఈ హాస్ లో క్రైజరీ బెంచెస్ లోనివాటు, అపొజిషన్ బెంచెస్ లోని వాడు అనేకసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. ఆపోహలు కల్పించి వారిపైన తిరగబడడానికి ఉపయోగిస్తున్నారు. వారి అధికారమును ఉపయోగించి క్రమమైన మార్గములో పెట్టడానికి కృషి చేయడము లేదు. వారికి లోబడి బ్లాక్ మార్కెటీర్లకు, ఆఫీసర్లకు చేయూత యిస్తున్నారు? వారిని వీరి నెత్తిమీద ఎందుకు పెట్టుకొంటున్నారో అర్థము కావడము లేదు. ఎన్నికల ఫలితాలు చూశారు కదా. వారు తమకు మద్దతు యివ్వాలనే ఉద్దేశ్యముతో వారిని కదప లేకపోతున్నారు. కనుకనే వారిపైన చర్య తీసుకొనడంలేదని అర్థమవుతున్నది. సూపర్ బజారులలో అక్రమాలు జరుగుతున్నట్లు స్పెసిఫిక్ గా ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినప్పటికి విచారణ చేసి చర్య తీసుకొనడములేదు. నష్టానికి గురవుతున్నా ప్రజల డబ్బు గురించి లెక్క చేయని ప్రభుత్వము కిన్ అడ్మినిస్ట్రేషన్ ని నడుపుతున్నట్లు చెబుతున్నారు. అధికారుల విషయములో ఏమాత్రము చెక్ లేకుండా వుంది. నేటివరకు 79.5 వేల ఎకరములు పంపిణీ జరిగిందన్నారు. 52,134 మందికి యిచ్చినట్లు చెప్పారు. భూసంస్కరణల ద్వారా ప్రభుత్వము సేకరించిన భూమిలో 79 వేల ఎకరాలు 52 వేల చిల్లర మందికి యిచ్చారు అంటే 10 10 a.m.

చూచాపు కుటుంబానికి ఎకరమున్నర పంచినట్లు అయినది. ఎకరమున్నర భూమి యిచ్చి బాగుపడాలని ప్రభుత్వము చేయూత యిచ్చారు అంటే హాస్యాస్పదమైన విషయం. ఇతరులెవరైనా చెపితే చెప్పవచ్చు కాని వ్యవసాయములో నిపుణులైన మన ఆర్థిక మంత్రిగారు ఒక్కొక్క కుటుంబానికి ఒకటిన్నర ఎకరం భూమి యిచ్చి వారిని బాగుచేశామని పేరొక్కనడము సిగ్గుచేటుగా లేదా అని అడుగుతున్నాను భూసంస్కరణలద్వారా భూమిని సేకరించండి. కుటుంబానికి కనీసము 5 ఎకరాల భూమి అయినా యివ్వకుండా పావు, అర ఎకరము యిచ్చి గొప్పగా చెప్పుకొంటే లాభము లేదు. పేదవారికి 5 ఎకరాలు యిచ్చి పేదవారికి తోడ్పడినామని నెలిచే కొంత గర్వపడడానికి అవకాశము వుంటుంది. ఎన్నికలలో వారిచేత ఓటు వేయించుకొనడానికి ఉపయోగిస్తుంది తప్ప మరొకటి కాదు. వారు కూలి కూడ చేసుకొనకుండా నాశనము చేసినట్లు అవుతున్నది. వారు కూలి పనికి కూడ రాకుండా చేస్తున్న ఎత్తుగడ కాని ఆ కుటుంబాలను బాగు చేయడానికి కాదు. చేతకానితనమును ఈ విధంగా బుజువుపరచు కొనడానికి ప్రయత్నము చేస్తున్నారు. పరిశ్రమలు తాలూకా లెవెల్‌లోను, జిల్లా లెవెల్‌లోను డెవలప్ చేయడము లేదు. గ్రామ లెవెల్‌లో పెట్టడము సంగతి అటుంచండి. ఇంకొక 30 సం.లు ఈ కాంగ్రెసు ప్రభుత్వము పరిపాలన చేసినా గ్రామ స్థాయికి వచ్చే అవకాశము వుండదు. కాని తాలూకా, జిల్లా స్థాయి వరకైనా పరిశ్రమలను పెట్టి డబ్బు చేటాయించి జీవనాధారము కల్పిస్తున్నామా అంటే అది మృగ్యము. 30 సం.ల పరిపాలనా కాలము పేదవారికి ఏమి సహాయము చేశాడు? పరిశ్రమల పేరుతో ఖాది బోర్డులనే తెల్ల ఏనుగును సృష్టించి దానిద్వారా 50 శాతము వరకు యిచ్చే లోన్స్‌ని తినడానికి అవకాశము కల్పించారు. నిరుద్యోగులకు పరిశ్రమలను పెట్టుకొనడానికి లోన్స్ యిస్తామని ప్రకటించాడు. లోను తీసుకొనడానికి 6 నెలలనుంచి ఒక సం.రం వరకు ప్రభుత్వ డిపార్టుమెంట్స్ చుట్టూ తిరగవలసివస్తున్నది. నాలుగవ తరగతి సొమ్మును ఖర్చులక్రింద, ఆఫీసర్లకు లంచాలక్రింద పోతున్నది. బ్యాంక్‌కి వెళ్లేటప్పటికి అక్కడ 10 పెర్సంటు యివ్వనిదే లోను మొత్తము చేతికి అందడము లేదు. సహాయము చేస్తున్నామని చెబుతూ ఈ విధంగా చేస్తే ఎవ్వరు నమ్ముతారు అనేది ఆలోచించాలి? ప్రభుత్వానికి ఒక ప్లాను వుండాలి. ప్రజల స్థితిగతులను అధ్యయము చేసుకొని ఎవరికి ఏ విధంగా జీవనాధారము కల్పిద్దాము అనే పరిస్థితి వుండాలి. ఎంప్లాయిమెంట్ ఎక్స్‌చేంజ్ ద్వారా ఇన్ని వేలమందికి ఉద్యోగాలను యిచ్చామని అంజయ్యగారు అంటారు. కోట్లకొలది వున్న నిరుద్యోగులలో కొన్ని వేల మందికి యిస్తే ఏమి అయింది? వారు పల్లెటూళ్లకు వెళ్లినపుడు అక్కడి ప్రజలు గోచిపాతరాయుళ్లుగా వున్న సంగతి వారికి కన్పించడం లేదా? వారిని ఇంద్ర లోకానికి తీసుకుపోతున్నట్లు వారు అక్కడకు వెళ్లి బ్రహ్మాండమైన ఉపన్యాసాలను యిస్తున్నారు. వీరు చేసిన దుర్బోధలు ఏమి అవుతాయో జూన్ వరకు తెలుసు. ఉన్న కొద్దికాలమైనా పేదప్రజల సంగతి ఆలోచించండి. వారికి చేసిన వాగ్దానాలు తుప్పువాగ్దానాలు కాకుండా నిజాయితీతో చేస్తున్నట్లు కార్యరూపములో చూపించండి. తాలూకా లెవెల్‌లోను, జిల్లా లెవెల్‌లోను పరిశ్రమలను పెట్టాలి.

అక్కడి ప్రజానీకానికి జీవనాధారము చూపించాలి. సూర్యచంద్రులు కన్పించేగుడిసెలవారిని ఇందిరాగాంధి పేరుతో మోసపరచి వారి ఓట్లు సంపాదించారు. ఉత్తర హిందూస్థాన్‌లో పట్టిన గతే వీరికి పట్టబోతున్నది. దరిద్రనారాయణుల సమస్యలను అర్థము చేసుకొనకపోతే ప్రభుత్వము గట్టి సమస్యలను ఎదుర్కొనవలసి వస్తుంది. 8 లక్షల కుటుంబాలకు 35,000 ఎకరాలు ఇళ్లస్థలాల కోసము యిచ్చామని చెప్పారు. చాల గొప్పతనము చేశారు 35,000 ఎకరాల భూమిని స్వాధీనము చేసుకొంటే వారికి పరిహారము యిచ్చారా ? 500 రూపాయలకంటె ఎక్కువ చెల్లించే వారికి కంతుల రూపములో యిస్తామంటారా ? అర ఎకరం మొదలు 2 ఎకరాల వరకు భూమి వున్నవారి నుంచి భూమి తీసుకొనకూడదని రూల్స్‌లో వుంటే అర ఎకరం, ఎకరం వున్న హరిజనులు, పేదవారు, వెనుకపడినవారినుంచి భూమిని స్వాధీనము చేసుకొన్నారు. వారు చేసిన రూల్స్‌కి విరుద్ధముగా చేస్తున్న ఈ చర్యలు ఏమిటి ? ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే ఏ మాత్రము లక్ష్యపెట్టకుండా చేస్తున్నారు. పెద్ద భూస్వాముల భూములున్నాయి. 3 ఎకరాలు కాని, 30 ఎకరాలు కాని కేటాయించినా బాధ లేదు. చిన్నవారికి సహాయము చేస్తున్నామంటూ చిన్నవారికి భూమి లేకుండా చేస్తున్నారంటే ఇదేనా వారి సోషలిజం. ఇందిరాగాంధిని సంతోషపెట్టడానికి ఇన్నిలక్షల మందికి ఇచ్చామని చెప్పుకొనడానికి చేస్తున్నారు తప్ప మరొకటికాదు. పరిస్థితులను అర్థము చేసుకోవాలి. ఈ రోజు ఈ సీటులో వుంటాం. రేపు ఏమి అవుతుందో తెలియదు. దీనిని భద్రపరచుకోడానికి చేసే ప్రచారము మనలను క్రిందకు దింపడానికి గాను తయారవుతుంది. ప్రధానమంత్రి చేసిన శ్రీమతి ఇందిరాగాంధి ఒక సామాన్య వ్యక్తి చేతిలో ఓడిపోయారు. మన పరిస్థితి ఏమిటి అనేది ఆలోచించి ఉన్న 4 రోజులు నిజాయితీతో పని చేయాలని మనవి చేస్తున్నాను. సన్నకారురైతులు అంటే ఎవరికైనా అర్థమవుతుంది కాని ఒక మోస్తరు రైతులు 10-20 a. m. అంటే ఏమిటో అర్థం కావటంలేదు. ఒక మోస్తరు రైతులు ఎక్కడ ఉన్నారో తెలియదు. ఆర్థిక మంత్రిగారు ఒక మోస్తరు రైతని చెబుతారా ? నర్సారెడ్డి గారు ఒక మోస్తరు రైతు అని చెబుతారా ? సన్నకారు రైతులకు రుణాలు యిస్తున్నామన్నాము. వారి పరిస్థితులు బాగు చేస్తున్నామని చెబుతున్నారు. అసలు సన్నకారు రైతులు యీ ప్రభుత్వానికి కనబడటం లేదు. ప్రభుత్వ దృష్టిలో సన్నకారు రైతులంటే మోటార్లలో తిరిగేవారు కావచ్చు కాని మా దృష్టిలో ఒక పూట తిండి లేని వారు కేవలంప్రచారం కోసం సన్నకారు రైతులు అని మాట్లాడుతున్నారు. కేవలం యీ తంతును సాగించటానికి అవకాశం తీసికొంటున్నారు. సన్నకారు రైతులపై ఉన్న రుణభారాన్ని తీసివేయటానికి ఆర్డినెన్సు తెచ్చాము, బిల్లు పాసు చేస్తామని చెప్పారు. ప్రైవేటు వ్యక్తులు సుమారు 600 కోట్ల వరకు రుణాలు యిచ్చారు. మన రాష్ట్రంలో చేసినట్లుగాని మొత్తం దేశంలో చేస్తే నష్టం లేదు. అన్ని సంస్థలు యిచ్చిన రుణాలకు యిది వర్తింపచేస్తే బాగుండేది. కాని కోఆపరేటివ్ సంస్థలు యిచ్చిన రుణాలను ఖచ్చితంగా తీర్చివేయాలని అన్నారు మీ సొత్తు భద్రంగా ఉండాలి. పదులసొత్తు

పోవాలని శాసనం చేసే మీరు నీతిపరులా అని అడుగుతున్నాను సొసైటీలలో ఉన్న డబ్బు ప్రజల డబ్బు కదా. ప్రజల డబ్బును ప్రజల కొరకు మాఫీ చేయటంలో ఉన్న యిబ్బంది ఏమిటి? యితర పంపుకాల్ల వద్ద తీసికొన్న అప్పులకు సంబంధించిన చట్టం తెచ్చి వారు కోర్టులకు వెళ్ళకుండా చేశారు. మీరిచ్చిన డబ్బును కూడా ఎందుకు మాఫీ చేయరు? అది మీ సొత్తు కాదే. అది ప్రజల సొత్తే అయినప్పుడు ఎందుకు మాఫీ యివ్వలేరని అడుగుతున్నాను. వారికి యీ సౌకర్యం కల్పించకుండా వారి బుద్ధులు గొరుగుతూ ఎంత కాలం యీ బోడిగుళ్ళ రాజ్యం చేస్తారు, ప్రజల రక్షణతో అవినీతిని ప్రవేశపెడతారని అడుగుతున్నాను. యిది క్లీన్ అడ్మినిస్ట్రేషన్ అంటే మెదడు ఉన్నవాడు ఎవరూ నమ్మటానికి వీలు లేదు, 1976-77 ప్రణాళికలో 281.5 కోట్లు యివ్వబడిందని చెప్పారు. 1978 లో ఎక్కువ యిచ్చామని చూపటానికి 1976-77కు పెంచామని అన్నారు. 1978లో జరగలేదు 1976 లో చేసిన పనుల కాంట్రాక్టులు ఏమిటని, ఎంత డబ్బును సద్వినియోగం చేశారు? ఏ స్కీముకు ఎంత ఖర్చు చేశారు, క్రమంగా ఖర్చు చేయకపోతే అలా ఖర్చు చేయని అధికారుల మీద ఏమి చర్యలు తీసికొన్నారు? మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి మీరు చెల్లించే బిల్స్ మార్చి 7వ తేదీ లోపునే ఉపయోగించుకొన్నారు. దేశ సౌభాగ్యం, రాష్ట్ర సౌభాగ్యం కొరకు ఖర్చు చేయాల్సిన డబ్బు, అలా, ఆయా వనరులకు ఖర్చు చేశారా అని అడుగుతున్నాను. సేద్యపు నీటి వనరులకు 1973-74 సంవత్సరంలో 21.6 కోట్లు ఖర్చు చేశారు. 1976-77 లో 80 కోట్లు ఖర్చు చేశారని వారి ప్రసంగంలో ఉంది. 1977. 78 లో మన పెట్టుబడి 117 కోట్లు అని వారు తెలియ చేశారు. ప్రగతి మాత్రం 71 వేల హెక్టార్లు. ఆర్థికమంత్రి గారు వాస్తవాన్ని విచారిస్తే ఈ డబ్బు ఎంత వరకు సద్వినియోగమైనదో తెలుసుంది. ఎప్పుడైనా రివ్యూ చేసి తప్పు చేసిన ఆఫీసర్లను మందలించారా అని అడుగుతున్నాను. విద్యుచ్ఛక్తి మంత్రిగారు యిక్కడ లేరు విజయశిఖామణి గారు విద్యుచ్ఛక్తి గురించి బ్రహ్మాండంగా చెప్పారు. యువకుడు కనుక రాత్రులు ఆయన అనుభవించిన ఆవేదన, బాధ ఆయన చెల్లడించారు. 2,3 లక్షలు ఖర్చు చేసి బావులు త్రవ్వించుకొని. ఎరువులు వేసుకొని పంటలు పండించుకొనే వారికి సకాలంలో విద్యుచ్ఛక్తి యివ్వకపోతే కోపం వస్తుంది. మంత్రులకు కోపం ఉన్న శాసనసభ్యుల నియోజకవర్గాలలో సక్రమంగా యివ్వటంలేదు. మీకు కోపం ఉంటే ఆ కోపాన్ని శాసనసభ్యులపై తీర్చుకోండి. కల్వకుర్తి తాలూకాలో బావుల క్రింద పంటలు పెట్టుకొన్నారు. అక్కడ విద్యుచ్ఛక్తి ఇవ్వకుండా బుద్ధి పూర్వకంగా పంటను నాశనం చేశారు. హైదరాబాదులో ఆఫీసులలో రాత్రులు వెలగించే లైట్లను వెల్గించకుండా ఆ విద్యుచ్ఛక్తి యిస్తే అక్కడ సరిపోతుంది. ఒకరిమీద ద్వేషం ఉంటే ఆ ద్వేషాన్ని ఆ ప్రాంతంమీద తీర్చుకొని నష్టపరచటానికే మీరు ప్రభుత్వంలో ఉన్నారా అని అడుగుతున్నాను. అక్కడ వారు ప్రజలు కారా, వారు ప్రభుత్వానికి పన్నులు చెల్లించడం లేదా, వారు

యీ రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కారా అని అడుగుతున్నాను. ఇటువంటి దుర్భర పరిస్థితులు తీసుకురావడం క్షేమం కాదని, అది తప్పకుండా ప్రభుత్వంపై రిఫ్లెక్ట్ అవుతుందని మనవి చేస్తున్నాను.

యిక, శ్రీశైలం ప్రాజెక్ట వ్యవహారం — దాని క్రింద ఉన్న రైతులు టి. బి. పేషెంట్స్ మాదిరి బాధపడుతున్నారు. వారి కోర్కెలు ఫస్ట్ బోర్డు మెంబరుగార్కి, చైర్మన్ గారికి రిహాబిలిటేషన్ కమిటి వారి దృష్టికి తీసుకు రావటం జరిగింది. వారి సూచనలు ప్రభుత్వానికి పంపారని చెబుతున్నారు. ప్రభుత్వం ఎందుకు కదలకుండుతున్నదో తెలియటం లేదు అక్కడి ప్రజలను నిర్లక్ష్యం చేస్తున్నారు. నర్సారెడ్డిగారు రెవెన్యూ మినిస్టరుగా ఉన్నారు కనుక పోచంపాడు ప్రాజెక్టు పూర్తయిన తరువాత యిచ్చిన సౌకర్యాలు అన్ని ప్రాంతాలలో యివ్వవలసిందని రెండు సంవత్సరాలనుండి చెబుతున్నాము. ఆ ఫిగర్సు తెచ్చి చూపించాను, ఆ రేట్సు యివ్వాలని చెప్పాను. ముఖ్యమంత్రి గారు తప్పకుండా అమలులో పెడుతామని చెప్పారు. ఫస్టు మెంబరు అమలు చేయగలమంటాడు కాని ఆర్డర్సు రావు. గ్రుడ్డి ప్రజలు వ్యామోహములో పడి యిందిరాగాంధీ పేరుతో ఓట్లు వేశారు ఏమో తెలియదు గాని ఓట్ల విషయములో కమీషను కూర్చున్నప్పుడు మీనిజాయితి బయట పడుతుంది ఇందిర పేరుతో మోసము చేస్తూ, దగా చేస్తూ చాలా మందికి లాభాలు చేస్తున్నామని చెప్పి 92 గ్రామాల ప్రజలను నాశనం చేయడం జరిగింది. ఇండ్ల స్థలాల విషయములో భూముల విషయములో కాంపెన్సేషను సక్రమంగా యివ్వకపోవడం హాస్యాస్పదంగా వుంది. గ్రామాలలో బంజర్లు గాని పోరంబోకుల్లో గాని రీహాబిలిటేషను సెంటర్సు పెట్టాలని కమిటీస్ తీర్మానం చేస్తే, మరి ఫస్టు మెంబరుగారు చెప్పేదాని నవకారం ప్రభుత్వం దానిని నిరాకరించింది. రీహాబిలిటేషన్ సెంటర్సు యివ్వ ఎవసరం లేదని డబ్బు యిచ్చి వేయాలని. యీ మాటలు అసెంబ్లీలో కమిటీలలో పందుకు చెప్పకూడదు? శాసనసభలో వాగ్దానాలు చేస్తారు. శుష్కవాగ్దానాలు లంటివి. అలాంటి శుష్క వాగ్దానాలు ఎందుకు? ప్రజల ముందుకు వెళ్లి ప్రభుత్వం యీ విధంగా హామీ యిచ్చిందని మేము చెప్పితే తరువాత మేము అబద్ధం చెప్పినట్లుగా కనబడుతుంది. అసలు చేయదలచుకున్నది యిక్కడ చెల్లడించండి. యీ రోజు పరిస్థితులు కాంగ్రెసుకు వ్యతిరేకంగా లేవు అనుకోకండి. యిలా స్వార్థం మాటలు చెబుతూ మోసము మాటలు చెబుతూ సాగిపోతామనేది మర్చిపోండి. వటవృక్షం కూకటి వ్రేళ్ళతో కదిలిపోయింది. దానిమీద వున్న పిట్టలు రెప రెప కొట్టుకుంటూ శృంగార పలుకులు పలికే రోజులు మారుతున్నవి. రేడియోలో విచారకరమైన నినాదాలు వినవలసి వస్తున్నది. ఇటువంటి పరిస్థితులలో మోసపు మాటలు చెప్పకూడదని మనవి చేస్తున్నాను. అనావృష్టి ప్రాంతాల అభివృద్ధి పథకాల గురించి యిందాక ఏదో సమాధానం చెప్పారు. 100 కోట్లు పస్తున్నాయని చెబుతున్నారు. అనావృష్టి ప్రాంతాలలో మహబూబ్‌నగర్ జిల్లా వుంది. నేను ఆ జిల్లాకు చెందినవాడిని, అనావృష్టి వర్కున్ చూస్తే కాంటూరు బండ్ స్కీము తప్ప యింకొక స్కీము లేదు. మా జిల్లాలో గ్రౌండువాటరు సమృద్ధిగా లభిస్తుంది. అయినా ఒక్క తాలూకాలో గ్రౌండువాటరు పైకి 10-30 a.m.

తీయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయలేదు. సెంట్రల్ గవర్నమెంటు ఆమోదం వచ్చింది. ఫండ్సు వచ్చినవి. మరి ఎక్కడికి పోయినవి ఆ ఫండ్సు? వైతుకు వుపయోగపడే విధంగా ఎందుకు వినియోగించడం లేదు? ఇక బలహీనవర్గాలకు ఉని 1977-78 లో షెడ్యూల్డు కులాల కొరకు 2 కోట్ల 48 లక్షలు, గిరిజన అభివృద్ధికి 1 కోటి 82 లక్షలు, వెనుకబడిన వర్గాలకు 1 కోటి 17 లక్షలు కేటాయించినట్లు ఆర్థిక మంత్రిగారు ప్రకటించారు. ఇది, వారందరు ఒక రోజు తాజ్‌మహల్‌లో టిఫిన్ చేస్తే సరిపోదు. దీనితో ఆర్థిక సంక్షేమం చేస్తామంటారు. హాస్యాస్పదమైనటువంటి యీ కేటాయింపులు చేసి వారికి ఆశలు కల్పించి, ప్రజలు వూరకనే లేజిస్లేటర్సు. కార్యకర్తల వెంట పడి పీకుతినేట్లు ఎందుకు చేస్తున్నారు. ఏదో పి.డబ్లు.డి. పద్దుల క్రింద పెడితే రాబోయే ఎలక్షన్స్‌లో కొంత పర్సంటేజ్ తీసుకోడానికి వీలుంటుంది. అనవసరంగా ప్రజలు వచ్చి కార్యకర్తలను పీక్కుతినే పరిస్థితులు ఎందుకు తెస్తారు? యీ డబ్బుతో ఆ మూడు వర్గాలకు చేయగలిగింది ఏమీ లేదు. సెక్రటరీయిగతా వారు ఎప్పుడైనా వెళ్ళినప్పుడు వారి డిన్నర్ల ఖర్చులకు సరిపోతుంది. ఇక ఆరు సూత్రాల పథకానికి తెలంగాణాను అమ్ముకున్నారు మా నాయకులు. ఏదైనా బాగు చేశారా అంటే ఆ డబ్బు కేటాయించడం జరిగింది తప్ప ఆ డబ్బు ఏమి అవుతుందో తెలియడం లేదు. ఖర్చు అవుతుందో కావడం లేదో తెలియడం లేదు. కమిటీలో చెప్పుకుంటే వినే నాధుడు లేడు, ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని మా చైర్మన్ గారు అంటారు. కాని ఆయనకు చర్యలు తీసుకునే అధికారము లేదు. డబ్బు వస్తున్నది. సక్రమంగా ఖర్చు కావడం లేదు. అందుకని ఆరు సూత్రాల పథకము అడుగంటిపోయిందని చెప్పితే అతిశయోక్తి లేదు. మినీ వాటరు స్కీమ్సు రెండు సంవత్సరాల క్రితం సాంక్షన్ చేస్తే యీ రోజు వరకు ఒకటి చేపట్టలేదు. కావాలంటే చీఫ్ యింజినీరు గారిని విచారించండి. ఎగ్జామ్ పూర్తి చేయాలని ప్రయత్నం చేస్తున్నాడు చీఫ్ యింజినీరు ఆయ నెలల క్రిందట జరిగిన రెవ్యూ కమిటీలో మార్చి వరకు చేస్తామన్నారు. యీ రోజు వరకు తీసుకోలేదు. వేల రూపాయల జీతాలు యిస్తున్నారు. అది ప్రజల సొత్తుకాదా? వారికి జీతము, ఆర్థిక మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు తమ యింటి నుండి యిస్తున్నారా? ప్రజల సొత్తు యిస్తున్నప్పుడు యీ అధికారుల శ్రద్ధ తీసుకున్నప్పుడు ప్రభుత్వ కర్తవ్యం ఏమిటి? అధికారులకు లోబడవలసిన గతి ఎందుకు పట్టింది? కౌరవ సైన్యం లాగ 250 కి మించి మీకు బలగం వుంది కదా? అలాంటప్పుడు బలహీనతతో అధికారులకు లోబడి ఎందుకు వుండాలి పబ్లిక్ మీటింగ్సులో కలక్టర్సు గురించి కాంగ్రెస్ వారి స్తోత్రాలు, పరిస్థితి అలా దిగజారిపోతే అది మాకు సిగ్గుచేటుగా వుంది. ఈ మధ్యన ఢిల్లీకి విజయపతాక ఎగరవేశామని యిక్కడి నుండి వెళ్ళిన వారికి ఢిల్లీ రైల్వే స్టేషనులో రాళ్ళ దెబ్బలు. టాక్స్ ఎక్కించుకుని ఆంధ్రులు వుంటే దించివేయడం ఎందుకంటే ప్రగతిని చూడలేకపోయారు. గ్రుడ్డివారు పెదవులు అని తిట్లు నార్తులో తిడుతున్నారు. అక్కడికి పోతే అవమానం. యిక్కడికిపోతే కష్టం. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వుండేవరకు, ప్రభుత్వ అధికారుల విషయములో ఒక దృష్టి వుంచి ఖచ్చి

మయిన పన్నులు చేయించాలని కోరుతున్నాను. ఆర్.టి.సి. కాలసీ వుంది, దాని గురించి ఎంత నిజాయితీతో ప్రవర్తిస్తున్నారు నీళ్ళ విషయం వుంది. అలంపూర్‌లో కాంగ్రెస్ అభ్యర్థిని సపోర్టు చేసినందున నీరు యిస్తున్నారు. మిగతావి ఏటి పాలు కావలసిందేనా? ప్రక్కన వున్న గ్రామాలలో పైరులు వేసుకొని వుంటే ఎండి పోయే పరిస్థితి వచ్చింది. సిమెంటుతో మోరీలు మూయించారు. కారణం ఏమంటే కాంగ్రెస్ వ్యతిరేకులు. కాంగ్రెస్, వారి తాత సొత్తా? మిగతా వారి సొత్తు కాదా? ఎందుకు యీ ధారుణమైనటువంటి పరిస్థితులు తీసుకువచ్చి ప్రజలను రెచ్చగొడుతున్నాడు. కావాలంటే విచారణ చేయండి ఇక అగ్రికల్చర్ యూనివర్సిటీ వుద్యోగులు 8% అంశాలతో మూడు నెలల క్రితం మెమొరాండం సమర్పిస్తే పలకరించే నాధుడు లేడు. ఏదైనా ప్రభుత్వ దృష్టికి వస్తే ఎస్ లేక నో అని చెప్పే పరిస్థితిలో వుండాలి. అలాగే పడేసి వుంచడం మంచిది గాదు. ఫీఫ్ సెక్రటరీగారు యీ నెలాఖరులో రిటైరు అవుతున్నారు, అసెంబ్లీలో ఏమి చెబుతారంటే రిటైరు అయినవారిని మళ్ళీ ఉద్యోగములో ఉంచము అని విజిలెన్సు కమీషను అనేది పుణ్యానికి దొరికింది, యింతకుముందు రిటైరు అయిన చీఫ్ సెక్రటరీని విజిలెన్సు కమీషనరుగా వేశారు, మళ్ళీ యీయనను వేస్తున్నారు, ఈ నూతన పని చేసేవారు ఎవరు లేరా ? వంశపారంపర్యంగా ఢిల్లీలో ఆక్రమించిన పద్ధతిలో సెక్రటరీలను చీఫ్ సెక్రటరీలను చచ్చేదాకా పదవులలో ఉంచడానికే మీరు నిర్ణయం చేశారా ? అలాంటప్పుడు మా ఇష్టం వచ్చినట్లు పెట్టుకుంటామని చెప్పవచ్చుకదా, అసెంబ్లీలో, రిటైరు అయినవారికి యివ్వము అని ఎందుకు చెబుతారు? చెప్పే మాటలకు చేసే పనులకు పొంతన లేకుండా ఉంది పరిస్థితులను అర్థము చేసుకొని సాధ్యమైనంతవరకు మంచిగా ప్రవర్తిస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను

(శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి —అధ్యక్షా, లోటుతో ప్రారంభం 0 40 a.m
అవుతున్నాం మొరార్జీగారు కేంద్రములో ప్రధానమంత్రి అయిన తర్వాత ప్రథమ ప్రకటనలో మద్యనిషేధాన్ని దేశవ్యాపితంగా అమలుపరచబోతున్నామనేది స్పష్టంగా కన్పించింది రాష్ట్రాలకు ఏటానమీ యిస్తున్నామని చెప్పుతున్న వ్యక్తులు కేంద్రములో పరిపాలిస్తూ వారి నోటి నుండే దేశ వ్యాపితంగా మద్య నిషేధాన్ని అమలుపరస్తామని చెప్పినప్పుడు మన రాష్ట్ర ఎటానమీ పరిస్థితి ఏమిటి? ఆర్థిక పరిస్థితి ఏమిటి అనేది ఆలోచించుకునే పరిస్థితి పర్వడింది - మ్యాండేటరీగా కాకుండా ఆబ్లిగేటరీగా ఉండేట్లు కేంద్ర ప్రభుత్వం చేస్తే మంచిది గాని అలా గాకుండా ప్రజాస్వామ్యములో, వారికి యిష్టం వచ్చినట్లు ఖచ్చితంగా అమలు జరపాలని రాష్ట్రాలకు ఆదేశాలు యిస్తే ఫెడరల్ స్పిరిట్ ప్రభుత్వము కాదేమోనని పిస్తుందని మనము కేంద్ర ప్రభుత్వానికి చెప్పి తీరాలి మన ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసుకోడానికి, ఉన్నటువంటి లోటును భరించలేనటువంటి పరిస్థితిలో ఉన్నప్పుడు, ప్రజలు పన్నులకు సిద్ధంగా లేని పరిస్థితులలో మద్యనిషేధం ఆంధ్ర ప్రదేశ్‌లో అమలు జరపడం మంచిది గాదు ఇక కేంద్ర ప్రభుత్వము విచిత్రమైనటువంటి పోకడ పోయింది, ప్రజాస్వామ్య వ్యవస్థకే గొడ్డలిపెట్టుగా పోయిందని

చెప్పవలసిన అవసరం ఉంది యిదే శాసనసభలో మేము పరిశీలనలో ఉండగా యీ రాష్ట్ర ప్రభుత్వం ఒక శాసన భృందం మీద ఒక కేసును ఉపసంహరించి నందుకు విరుచుకుపడ్డాం. అందులో నేను కూడా భాగస్వామిని, మరి యీనాడు పరిస్థితి ఏమిటి అని అడుగుతున్నాను ? మొరార్జీ దేశాయ్‌గారు, ఫెర్నాండెజ్ మీద బరోడా డైనమిట్స్ కేసు పెట్టారు. ఆ కేసును ఉపసంహరించుకొని తన కేబినేట్‌లో తీసుకున్నారు, యిది ఎంతవరకు సబబుగా ఉంటుంది, ప్రజా స్వామ్య వ్యవస్థ ఏమిటి ? ఆయన ప్రభుత్వములో భాగస్వామిగా అవుతున్నాడు, యీ రోజు కోర్టు తేల్చి చెప్పాలి, అయన తప్పు చేసినాడో చేయలేదో, ప్రభుత్వం కాదు తేల్చవలసింది న్యాయస్థానమందో ఉన్నటువంటి కేసులు ఉపసంహరించుకోవడమే గాని దుష్ప్రభుత్వముతో భాగస్వామి అయినారు ఫెర్నాండిజ్‌గారు. మరి యిది విదేశాలవారు గమనిస్తున్నారు, దేశ ప్రజా నీకము గమనిస్తున్నది, దీనికి సమాధానము ఎట్లా చెప్పాలో, ఎవరు చెప్పాలో, దేశ ప్రజలు ఏ విధంగా ఆలోచిస్తారో ఒక క్షణం ఆలోచించాలని కోరుతున్నాను

(శ్రీ పి జనార్ధనరెడ్డి - అధ్యక్షా

Sri Nallapareddy Srinivasul Reddy - I am not going to yield, Sir

(Claps from Treasury benches)

ప్రతిపక్షాలవారు కాంగ్రెస్‌ను తిట్టినా యింత నేపు ఓర్చుకున్నారు, బడ్జెటు మీద ఉపన్యసిస్తూ ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీని యిందిరా గాంధి గారిని తిడుతున్నారు, రెండు రోజుల నుండి చూస్తున్నాను, నేను ఉన్న విషయం చెబుతున్నాను, నేను ఎవరిని నిందించడం లేదు, వ్యక్తిగతంగా దూషించడం లేదు, న్యాయస్థానాలు చెప్పవలసిన తీర్పును మొరార్జీ దేశాయ్ గారు చెప్పారంటున్నాను. వ్యక్తిగా దూషణ ఎక్కడ ఉంది ? ఎందుకు సమాధానం చెప్పలేకపోతున్నారో ఇ కొక విషయం మనవి చేస్తాను కాంగ్రెస్ పార్టీ నిరంకుశంగా నామినేటెడ్ చీఫ్ మినిస్టర్సును పెడుతూ వచ్చారని నాలుగు రోజులుగా ప్రతిపక్షాలవారు ఆరోపిస్తున్నారు. యీనాడు ఏమిటి ? జయప్రకాష్ నారాయణ గారు, కృపలానీగారు నామినేట్ చేశారు మొరార్జీ దేశాయ్ గారిని. కాదు అంటారా ? ప్రజల వద్దకు పోయి ఎన్నికల ముందు ఏమి చెప్పారు ? సి.ఎఫ్.డి. జనతా పార్టీ కలిసి డెమొక్రటిక్ పద్ధతిలో ఎన్నుకు టామని చెప్పారు, సి.ఎఫ్ డి ఆ సమావేశానికే రాలేదు, జనతా పార్టీ సమావేశం అయింది, జనతా పార్టీ నాయకుడిని సభ్యులు ఎన్నుకోకుండా ఏ జయప్రకాష్‌నారాయణగారు లోకసభ మెంబరు కారో రాజ్యసభ మెంబరు కారో, ఏ కృపలానీగారు లోకసభ మెంబరు కారో, రాజ్యసభ మెంబరు కారో, వారిద్దరికి జనతా పార్టీ ఆథరైజ్ చేసి నాయకుడిని నామినేట్ చేయించింది కాదు అంటారా ?

(Claps from Treasury benches)

Sri A. Sriramulu –I raised a Point of Order Sir.

(Continued Claps from Treasury benches)

Sri Nallapa Reddy Srinivasul Reddy —I am not going to yield Sir. నేను వ్యక్తి దూషణ చేయడం లేదు, డెమొక్రటిక్ సెటప్‌లో ఉన్నామని మనవి చేస్తున్నాను. కేంద్రీ ప్రభుత్వం ప్రజాస్వామ్య ధోరణిలో పోవాలని కోరుకునేవాడిని నేను.

(Interruptions)

I am not going to yield Sir. నా ఉపన్యాసం కొనసాగితీరాలి, ఇది ఎంతవరకు న్యాయం ? మీరు చెబుతున్నారు ఎమర్జన్సీ లిఫ్ట్ చేశాము, మీకు స్వేచ్ఛ వుంది, నోరు కట్టలేదు, వున్నది వున్నట్లు మాట్లాడడానికి భావ ప్రకటన చేయడానికి అవకాశం వుందని చెప్పారు, అలాంటప్పుడు నేను మాట్లాడ కుండా అడ్డుకట్టడానికి ప్రయత్నం చేస్తే న్యాయం కాదు. అది సబబుగా వుందా ? వారుచెప్పేది నాలుగు వైపుల నుండి వింటున్నాము. యింకా ఎక్కువ వింటాం. అవకాశంవచ్చినప్పుడు చెప్పమనండి.

Sri A Sreeramulu.—Point of Order, Sir.

(Sarvasri P. Janardhan Reddy, M. Omkar, and N. Venkata Ratnam stood up to speak)

(శ్రీ) నల్లపరెడ్డి (శ్రీనివాసులురెడ్డి —4 రోజుల నుండి తిట్టినారు. న్యాయమైనటువంటి విషయం, సమర్థనీయమైన విషయం, ప్రజాస్వామ్యానికి అవసరమైనటువంటి విషయాలు మనవి చేస్తున్నాను. తిట్టినా ఒప్పుకున్నాం. యీ రోజు ఓపెనింగు స్పీకరుగారు మాట్లాడింది ఓపికతో విన్నాం, అంతవరకు ఓపిక లేకపోతే దేశాన్ని ఎలా పరిపాలిస్తారని అడుగుతున్నాను. అప్పుడే సమ్మెలు ప్రారంభం అయినాయి మద్రాస్‌లో మరి మిగతా చోట్ల అలజడులు ప్రారంభం అయినాయి.

Sri A. Sreeramulu —Is this the way the Member of the House should be treated? I am raising a Point of Order.

Sri M. Omkar :—He is raising a Point of Order. When a Member raises a Point of Order you must listen That is my request

Sri A Sreeramulu :—Deputy Speaker Sir, you have taken five minutes to give me an opportunity to raise a Point of Order. It is not in keeping with the dignity of the House

Mr. Deputy Speaker :—What can I do?

Sri A Sreeramulu —According to our Rules of Procedure a Member has a right to raise a Point of Order at any stage of discussion. I want to know whether we are discussing on Vote on Account or on political situation in the country That is my Point of Order. Whether such a discussion is permissible as far as discussion on Vote on Account is concerned.

Sri P Janardhan Reddy : We have discussed so many political problems. . ..

(interruptions)

Sri A. Sreeramulu —Are you giving a ruling on my Point of Order ?

(శ్రీ వంకా సత్యనారాయణ) — అధ్యక్షా, గవర్నరుగారి స్పీచులో ఎలక్షన్స్ గురించి మెన్షన్ చేసినప్పుడు ఆ ఎలక్షన్స్ యిన్ స్టేటులోనే గాక యావద్భారతదేశంలో జరిగినవి గాబట్టి అందరు మాట్లాడడం జరిగింది. (శ్రీ రాములు గారు చెప్పేది, అది బ్యాడ్ పిసిడెంట్ అన్న చేసే అది కంటిన్యూ చేయవద్దు అంటున్నారు It was raised on the same floor.

Mr. Deputy Speaker — Since 3 or 4 days we are discussing

(interruptions)

Sri A. Sreeramulu —Kindly listen to me, just because somebody committed a mistake it cannot become a precedent My point is whether such a discussion is permissible under our Rules If it is permissible we should also be given an opportunity to discuss the political situation Now I am objecting This is a discussion on Vote on Account. This is not a general discussion on political situation in the country I want a specific ruling on that

(శ్రీ వంకా సత్యనారాయణ) — అధ్యక్షా, గవర్నరుగారి స్పీచులో ఎలక్షన్ గురించి మెన్షన్ చేసినప్పుడు ఆ ఎలక్షన్స్ యిన్ స్టేటులోనే గాక యావద్భారతదేశంలో జరిగినవి గాబట్టి అందరు మాట్లాడడం జరిగింది. (శ్రీ రాములు గారు చెప్పేది, అది బ్యాడ్ పిసిడెంటు, తప్పు చేస్తే అది కంటిన్యూ చేయవద్దు అంటున్నారు.

Sri A. Sreeramulu. —It was on Governor's Address and not on Vote on Account

Sri Vanka Satyanarayana —Previously the problem was raised on the floor of the House Then we have accepted. Now my suggestion is that even on general discussion we can express on feelings. భారతదేశము నుండి విడిపోవడము లేదు ఆంధ్ర ప్రదేశ్ అటువంటప్పుడు దేశములో జరుగుతున్నటువంటి ప్రాబ్లమ్స్ యింటర్ లింక్ గా వుంటున్నవి, కాబట్టి ప్రతి భ్యుడు జనరల్ డిబేటులో తాను అనుకున్న విషయాలు చెప్పవచ్చు, పొలిటిక్స్ లేకుండా ఆర్థిక వ్యవస్థ లేదు. ఆర్థిక వ్యవస్థ లేకుండా పొలిటిక్స్ లేవు, అటువంటప్పుడు బడ్జెటు సందర్భములో పొలిటిక్స్ గతములో మాట్లాడాము, గతములో జరిగింది, యిప్పుడు జరుగాలి, హౌస్ లో దానిని నిషేధించడం మంచిది కాదని మనవి చేస్తున్నాను.

(శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి .—అధ్యక్షా, ఏమి మాట్లాడుమంటారు? మామూలుగా పొమ్మంటారా ? With due apology to the opposition leaders .. ..

Sri A Sreeramulu —You can take your own time but confine yourself to the subject

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి —డిప్యూటి స్పీకరు గారు రూలింగు యివ్వలేదు, అందుకని ఏదైనా మాట్లాడవచ్చని అర్థం చేసుకొని రెండు మూడు పాయింట్సు చెప్పి ముగిస్తాను, వారు కోపంగా వున్నారు, అందుకని వదలి వేస్తాను.

Sri N Venkataratnam —Whether a member can speak on anything ? We want a ruling

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి — ఈ రోజు భారతదేశములో అంత ర్భాగమైన జమ్ము కాశ్మీరులో...

Sri A Sriramulu — If that is the ruling we shall also take our opportunity.

Mr. Deputy Speaker .— I think that we should confine to Vote on Account only

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి .— ఇప్పటిదాకా వారు చెప్పినప్పుడు మేము నోరు ఎత్తి మాట్లాడలేదు స్పీకరుగారి రూలింగుకు మాత్రం బద్ధులై వుంటాము. 4 రోజులనుండి వారు ఏమి మాట్లాడినా ఓర్చుకొని వున్నాం, యింట రప్షన్ లేదంటే మమ్ములను మేము అభినందించుకోవాలి అని చెబుతున్నాను, వదిలివేయమన్నారు గాబట్టి వదిలి వేస్తున్నాను. ఇక మీదట యీ శాసన సభలో రాజకీయాలు మాట్లాడకుండా వుంటే బాగుంటుంది, మాట్లాడకుండా ఎంత కాలం వుంటారు, ఎంతవరకు సాధ్యం అవుతుంది, రాజకీయాల ప్రస్తావన రాకుండా-డెమొక్రాటిక్ సెటప్‌లో 4 కోట్ల ప్రజలకు ప్రాతినిధ్యం వహించే యీ సభలో రాజకీయాలు మాట్లాడకుండా ఎంత కాలము వుండగలమనేది ఎవరికి వారు ఆత్మపరిశీలన చేసుకోవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. ఇక నెల్లూరు జిల్లాలో భారీ ఎత్తున వర్షాలు, వెల్లువలు వచ్చాయి రోడ్లు అన్ని 10-50 a.m.
కొట్టుకొని పోయాయి. చెరువులన్ని తెగిపోయాయి ఫ్లడ్ బాంక్సు అన్నీ బ్రీచ్ అయినాయి. ఈ నాటికీ సరైన ప్రాంట్సు రాలేదు కొత్తగా వచ్చినా రెండర్సు పైనలైజు చేయకుండా నిలచి పోయి ఉన్నాయి ఆ బ్రీచెస్ అన్నీ వెంటనే చేయకపోతే ఫ్లడ్సు వస్తే మళ్ళీ ప్రాణాలమీదుగా వరదలు పారే ప్రమాదం ఉంది. కనుక వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. బుల్ డోజర్సును పంపించ మని దాదాపు 4,5 నెలలనుంచి దుగుతున్నారు రాష్ట్ర ప్రభుత్వం కాని ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషను కాని కలెక్టరు రిక్విజిషను మీద కూడా ఇంతవరకు పంపించ లేదు. కాబట్టి వెంటనే చర్యలు తీసుకొని 5,6 అడుగుల ఎత్తున నిలచినటువంటి ఇసుకను రిమూవ్ చేసే అవకాశాన్ని ప్రసాదించాలని కోరుతున్నాను. ఇక ఈ సెషనులోనే అడిషనల్ సెట్ ఎసెస్‌మెంటుకు సంబంధించి నటువంటి అమెండుమెంట్సు కాని టాక్సేస్ ఆన్ కమర్షియల్ క్రాప్స్ ఎసెస్‌మెంటుకు సంబంధించినటువంటి అమెండుమెంట్సు కాని వస్తాయని అంటే చాలా

సంతోషంగా ఉందని మనవిచేస్తున్నాను. ఇప్పుడు విద్యుచ్ఛక్తికి సంబంధించి నార్మల్ ప్రోగ్రాం క్రింద ప్రతి సభ్యునికి ఒక 4,5 కొత్త గ్రామాలు ఆ నియోజక వర్గంలో ఎలక్ట్రిఫికేషను చేస్తామని వాగ్దానం చేసారు. ఇప్పటికి ఒక్కొక్క నియోజక వర్గంలో 2 గ్రామాలు ఎలక్ట్రిఫికేషను జరిగినట్లు ఉంది. ఈ మార్చి నెలాఖరులోగా ప్రతి సభ్యునికి 3,4 నూతన గ్రామాలకు విద్యుచ్ఛక్తి ఇచ్చేట్లు ఏర్పాటు చేయాలని కూడా కోరుతున్నాను. నార్మల్ ప్రోగ్రామే కాకుండా రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషనుకు ఆంధ్ర ప్రదేశ్ ఎలక్ట్రిసిటీబోర్డు వారు అనేకమైనటువంటి పథకాలు పంపించారు, అవి మంజూరు కావడం లేదు. అక్కడ జాప్యం జరుగుతున్నది. వారు ఏమైనా క్వశ్చన్స్ వేసి పెనుకకు పంపిస్తే ఎలక్ట్రిసిటి బోర్డునుంచి అవి ఆన్సర్ చేసి పోవడంలో ఆలస్యం అవుతున్నది. ఆ విధంగా జరుగకుండా రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషనునుంచి ఆంధ్ర ప్రదేశ్‌కు మంచి వాటా లభించేట్లు చూడాలని కోరుతున్నాను. పట్టాల విషయంలో మన రాష్ట్ర ప్రభుత్వం ఎంతో చురుకుగా చర్యలు తీసుకొంటున్నా క్రింది స్థాయిలో వ్యవసాయానికి సంబంధించిన పట్టాలలో చురుకుగా సాగినా ఇళ్ల స్థలాల కార్యక్రమంలో ఇంకా చురుకుగా చేయించాలని కోరుతున్నాను. గూడూరు తాలూకాలో బల్లవోలు ఫిర్కాలో పెద్ద భూస్వాములు వందల, వేల ఎకరాలు బినామీ పట్టాలు తీసుకొనడమే కాకుండా, బినామీ పట్టాలు కూడా లేకుండా కొన్ని వందల ఎకరాలు ఆను విస్తూ ఉంటే అది రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకొని రావడం జరిగింది. కాని ఇంతవరకు తగు చర్యలు తీసుకోలేదని మనవిచేస్తున్నాను. సోమశిల ప్రోజక్టును అతిత్వరలో నిర్మించవలసిన అవసరం దాని లాభాలను నెల్లూరు జిల్లాలోని దక్షిణ తాలూకాలతో కలుపుకొని అన్ని మెట్ట తాలూకాలకు వచ్చే నీటిపాయం చూడాలని కోరుతున్నాను. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు వాగ్దానం చేసారు. తడవగకు ఓపెన్ చానల్సులో తీసుకొనిపోయి మద్రాసుకు పంపించే కాలువలు తీసుకొని ఫీడర్ చానల్సుద్వారా గూడూరు, సూళ్లూరు పేట, వెంకటగిరి వగైరా తాలూకాలకు ఇస్తామని వారు వాగ్దానం చేసారు. ఈ సందర్భంలో వారికి కృతజ్ఞతలు అందజేస్తూ నెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్ (నగరంపేట):—అధ్యక్షా, ఈ బడ్జెట్‌ను చూసినప్పుడు ఒక సామెత గుర్తుకు వస్తున్నది. "Water, water everywhere, but no water to drink." అని. తెలుగులోకి వచ్చేప్పటికి ఆంగ్లంలో అన్నీ ఉన్నాయి అల్లుని నోట్లో శని ఉండని. మొత్తం మీద మాటలు మాత్రం ఘనంగా ఉన్నాయి. దీనిని చూపిన పరిష్కారం మార్గాలు లేక వాటి వల్ల కలుగుతున్న ఫలితాలు మాత్రకి చాలా తక్కువగా ఉన్నాయి. ముఖ్యంగా ఈ బడ్జెట్ మన రాష్ట్రంలో వీధ్రి తతమవుతున్నటువంటి ఆర్థిక సంక్షోభం, రాజకీయ సంక్షోభం ప్రతిబింబం మాత్రమే. 1972లో పండిన పంటలు మన వెంగళ రావు గారు ప్రత్యేక మైనటు వంటి నాయకత్వ పుణ్యం కాదు. ఎమర్జన్సీ పుణ్యమా అంటూ 8 సంవత్సరాల నుంచి శ్రీ వెంగళరావుగారు అధికారంలో ఉన్నారు ఎమర్జన్సీ లేకపోతే ఎప్పుడో పోయేవారు, పంటలు ఎక్కువ పండడానికి ప్రధానమైన కారణం—వర్షాలు

అనుకూలంగా ఉండడం. ఋతువుల అనుకూల పరిస్థితి తప్ప మన ప్రభుత్వంవారి ప్రత్యేక చర్యలు ఏమీ లేవు. ధరల పరిస్థితి చూస్తే - 1974 అక్టోబరు నాటికి అంటే ఎమర్జన్సీ ప్రవేశపెట్టకముందే ప్రపంచములో పెట్టుబడిదారీ మార్కెట్లన్నింటిలోను హోల్ సేల్ రేట్లు కొన్ని తగ్గుముఖం పట్టాయి. అది ఎమర్జన్సీతో కూడా కొనసాగింది. కాని చిల్లర ధరలలో ఎక్కువగా సామాన్య జనానికి దాని ఫలితం అందించలేదు. ఈ రోజువరకూ పెరగుతున్నాయి కాని తగ్గడం లేదనేది వాస్తవమైన విషయం. బియ్యం నిల్వలు ఉన్నా సప్లయి సిస్టం చాలా లోపభూయిష్టంగా ఉంది. అందువల్ల నిల్వ ఉన్న బియ్యం ముక్కి పోతున్నాయి. వాటిని వేద జనం తినలేక చుస్తున్నారు. నేను జైలులో ఉండగా డి.ఆర్.ఒకు ఉత్తరం వ్రాసి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియావారి బియ్యాన్ని తెప్పిస్తే అవిపురుగులు పట్టి తినడానికి పనికి రాకుండా ఉన్నాయి ఇప్పుడు మన బడ్జెటును చూస్తే - మొట్ట మొదట భూసంస్కరణల గురించి ప్రస్తావించారు పంచపాండవులు ఎంతమంది అంటే మంచపు కోడులు మాదిరిగా నలుగురు అన్నట్లుగా ఉంది అట్లాగే భూకమతాల గరిష్ట పరిమితి క్రింద 10,64,426 ఎకరాల మిగులు భూమిగా ప్రకటించారని అన్నారు. అది గమనించాలి. ఇది ఎప్పటి మిగులు ప్రకటికచారో నాకు తెలియదు. 1972లో యాక్టు చేసారు 1972 చివరిలో అమలు చేస్తాము అన్నారు 1973లో ప్రెసిడెంటు రూలు. ఇప్పుడు మనం 1977లో ఉన్నాము. వారు ఈ 3 సంవత్సరాలలో ఒక లక్ష ఎకరాలు కూడా పంచలేదు ఈ పంచాము అనేదానిలో కూడా నాకు నమ్మకం లేదు ఇది కాగితాలమీద లెక్క తప్ప ఏమీ లేదు ఇది జిల్లాల వారిగా ఎంతమందికి పంచారో చెబితే నేను స్పష్టంగా ఇందులో ఎంత నిజం ఉందో చెబుతాను పెద్ద భూస్వాముల భూములు పోలేదు ఇదివరకే అమ్ముకున్నారు ఈ రోజుకు అమ్ముకొంటున్నారు. పాత తేదీలు వేసుకొని దస్తావేజులమీద వ్రాస్తున్నారు తహశీల్దారులు వారితో మిలాఖత్ అయినారు. ట్రిబ్యునల్సు కూడా వారితో మిలాఖత్ అయినాయి. ఒక్కొక్కరు లక్షల రూపాయలు కూడబెట్టు కుంటున్నారు ఇక 90,640 మంది రక్షిత కౌలుదార్లకు సుమారు 4.35 లక్షల ఎకరాల భూమి భూభాగమందునుండి నేరుగా బదిలీ చేయడం జరిగిందన్నా మాటికి 89 పాళ్ళు కాగితాలమీదే కాని ఆచరణలో లేదు. నేను ఛాలెంజి చేస్తున్నాను కావాలని అంటే కమిషను వేయండి ఎంక్వరీకి వేయండి. 5, 10 సంవత్సరాల క్రితం ఏ రైతుల ఖజ్జాలో ఉందో ఆ రైతులకు బజారు ధరకు ఇచ్చారు. వారు కొనుకున్నారు రైతులందరికి ఇవ్వవలసిన మేము ఇచ్చి చేసారు ప్రభుత్వం ఏమిచేయలేదు. అట్లాగే త్వరితగతిలో భూములు పంచే పథకం క్రింద భూమిలేని వేదలకు సుమారు 22 లక్షల ఎకరాల భూమి పంచామని చెప్పారు అంతకన్నా అబద్ధం ఏమీ లేదు. నా నియోజక వర్గంలో గత రెండు సంవత్సరాలలో ఒక్క ఎకరం భూమి కూడా అదనంగా పంచలేదని ఈ సభాముఖంగా నేను మనవి చేస్తున్నాను నేను జైలుకు పోక ముందు కొన్ని వందల ఎకరాల ప్రభుత్వ భూముల పట్టాల విషయంలో ఆయా పట్టాలు వేదవారికి వచ్చాయి కాని భూములు మాత్రం భూస్వాముల ఖజ్జాలోనే ఉన్నాయని చెప్పాను. ఇప్పటికి 3 సంవత్సరాలు అయింది ఇక్కడ ప్రదర్శనే

కూడా చేసాను. అందులోనుంచి ఒక్క ఎకరం కూడా భూస్వాములనుంచి తీసి గించి అసలు రైతుకు ఇవ్వడం జరగలేదు. ఇప్పటికి అదేపరిస్థితి ఉన్నది. ఒక కమిషను వేస్తే రుజువు చేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను. ఒక్క నరసం పేట తాలూకాలో సుమారు 8 వేల ఎకరాల ప్రభుత్వ భూమిని పేరుకు హరిజనులకు పట్టాలు ఇచ్చారు. కాని ఆ భూమి భూస్వాముల చేతులలోనే ఉందని మనవిచేస్తు న్నాను. ఇక కార్మికుల విషయం చెప్పాలి. కార్మికశాఖామాత్యులు ఎన్ని లాకౌట్లు జరిగాయో, ఎన్నిరిట్రెంచిమెంట్లు జరిగాయో చెప్పారు 11-8-77 తేదినుంచి ఏలూరు శ్రీకృష్ణ జూట్ మిల్ కార్మికులు 8,500 మంది, గుంటూరు భజరంగ జూట్ మిల్ కార్మికులు 2,000 మంది సమ్మె చేస్తున్నారు చిట్టివలస జూట్ మిల్లులో 4 వేలమంది కార్మికులు ఈ రోజునుంచి సమ్మె చేయబోతున్నారు. జీవితావసర వస్తువుల ధరలు తగ్గాయి కనుక మీకు ఇస్తున్నటువంటి భయ్యం ఏవైతే ఉన్నాయో వాటి ధరలు తగ్గాయని 1-8-1978 నుంచి నెలకు 18 రూపాయలు కోత పెడుతున్నారు దుర్దృష్టం ఏమంటే ఈ రోజువరకు ఈ మంత్రివర్గం కదలి లేదు. ఆ సమస్యను పరిష్కరించలేదు. పైగా తీవ్రమైన పరిణామాలు రాబోతు న్నాయి. పైగా ఈ కార్మిక రంగంలో సి.ఐ.టి.యు. ఒక ప్రధానమైన శక్తి. ఒక ప్రోగ్రసివ్ ఫోర్సు. ఈ సి.ఐ.టి.యు.ను రాష్ట్రప్రభుత్వం కావాలని పక్షపాత దృష్టితో అది కార్మికులకు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికిన్నీ, అశేష కార్మికులు దానివెనుక ఉన్నప్పటికిన్నీ కూడా దానిని గుర్తించకుండా, దానిని అణగద్రొక్క డానికిచర్యలు తీసుకొంటున్నారు. అది చాలా దారుణమైన విషయమని మనవి చేస్తున్నాను. జూట్ మిల్లు కార్మికులు ఎవరైతే సమ్మె చేస్తున్నారో వారి డిమాండ్సును వెంటనే పరిష్కరించమని కోరుతున్నాను. ఇరిగేషన్ విషయంలో మన బడ్జటులో గత మూడు సంవత్సరాలుగా ఏడాది ఏడాదికి వివిధ పద్దుల క్రింద ఎంతెంత డబ్బు కేటాయిస్తున్నామో చూపించారు మంత్రిగారు. చాలా చక్కగా ఉంది. కాని నాకు ఒక ధర్మసందేహం. దానిని తీర్చవలసిన బాధ్యత మంత్రిగారి మీద ఉంది. 1952 డిసెంబరు 10 న నాగార్జునసాగర్ ప్రారంభోత్సవం జరిపి నప్పుడు వంద కోట్ల రూపాయలతో దానిని పూర్తి చేస్తామన్నారు. కాని 850 కోట్ల రూపాయలు ఉంటే తప్ప పూర్తి కాదనే విషయం ఇప్పుడు చెబు తున్నారు. అది ఇంకా పూర్తి కాలేదు. ఎన్నేళ్ళకు పూర్తి అవుతుందో తెలియదు. వంద కోట్ల రూపాయలతో పూర్తి కావలిసిన దానికి 850 కోట్ల రూపాయలు ఈ రోజున మీరు ఖర్చు పెడుతున్నప్పుడు పెరిగిన ధరవల్ల ఖర్చు పెడుతున్నారు తప్ప దాని లెవెల్ ఏమయినా పెంచడానికా, లేక రిజర్వింగ్ కెపాసిటి ఏమయినా పెంచడానికా, ఆయకట్టు పెంచడానికా, కెనాల్సు లెంగ్తు పెంచడానికా లేకపోతే ఇంకా ఏమన్నా అదనపు సదుపాయాలకా? కాళ్ళు. అందుకు మీరు అదనంగా చూపిస్తున్న డబ్బు అంతా కూడా పెరుగుతున్న ధరలు చూసినట్లయితే అది నిజంగా పెరుగుదల కాదనేది స్పష్టం అవుతుంది. అంతే కాకుండా మీరు నిర్ణయించిన ఏ ప్రాజక్టు కూడా ఈ రోజువరకు పూర్తి కాలేదు.

11-00 a.m.

ఉదాహరణకు 1964లో ప్రారంభమయిన పోచంపాడు 74కు పూర్తి అవుతుందన్నారు. ఈ రోజువరకు పూర్తి కాలేదు. ఎప్పుడు పూర్తి అవుతుందో తెలియదు. 1968లో ప్రారంభించిన నంశధార 9 కోట్ల రూపాయలతో మొదటి దశ పూర్తి చేస్తామన్నారు. కాని ఆ మొదటి దశ ఈ రోజున 18 కోట్లు అయితే గాని పూర్తి అయ్యేట్లు లేదు. అట్లాగే లోయర్ సీలేరు. అది ఎప్పుడో 1974 కే పూర్తి కావలసివుంది. ఈనాటివరకు పూర్తికాలేదు. శ్రీశైలం 1964లో ప్రారంభించి 1974లో పూర్తి చేస్తామన్నారు. 46 కోట్లతో మీరు పూర్తి చేస్తామనుకొంటే ఇప్పటికి 47 కోట్లకు పైగా ఖర్చుపెట్టారు. సగం పని కూడా పూర్తి కాలేదు. ఇంకా 110 కోట్లు అయితే తప్ప అది కాదంటున్నారు కదా? ఇది అంతా చూస్తే మనకు ఆ డబ్బు వచ్చేది ఎక్కడ, ఆ ప్రాజక్టులు పూర్తి అయ్యేది ఎప్పటికి? ఈ ప్రభుత్వం కనుక ఇదేప్రకారం కొనసాగితే ఇంక వంద సంవత్సరాలు అయినా కూడా ఈ పనులు పూర్తికావు. కనీసం నా నియోజకవర్గంలో నేను అరెస్టు కాకముందు అనేకసార్లు సభవారి దృష్టికి, మీ ద్వారా మంత్రిగార్కి మనవి చేశాను. నా నియోజకవర్గంలో 8 మీడియం ఇరిగేషన్ ప్రాజక్టులు అన్నీ తయారు అయివున్నాయి. ఒక్కటి ఎమర్జన్సీలో చేపట్టలేదేమండి? అట్లాగే పాకాల చెరువుకు కందిపంపుల వాగు మరల్చగున్నాము. ఒక్కటి మరల్చలేదు. మద్దుంపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముగురించి ఎంతో మొత్తుకున్నాం. ఈ రోజువరకు అమలు జరపలేదు వరంగలు పట్టణానికి ప్రధానమయిన ఆధారం లోయర్ మానేరు ప్రాజక్టు అది వస్తేనే అక్కడ మంచినీటి సమస్య పరిష్కారం కావడం కాని, విద్యాసంస్థలు అభివృద్ధి కావడం కాని, పారిశ్రామిక సంస్థలు అభివృద్ధి కావడం కాని ఆధార పడివుంటుంది. అటువంటి లోయర్ మానేరు ప్రాజక్టు పూర్తి కావడానికి ఇంకా ఎన్ని సంవత్సరాలు పడుతుంది? దానియొక్క ఫలాలు కూడా చాలా మందకొడిగా ఏదో చూచేచానికి పని చేస్తున్నట్లుగా ఉన్నది తప్ప మరేమీలేదు. అంతకన్నా ముఖ్యమయినది నేను జైలునుంచి వచ్చాక అడవి భాగాలన్ని తిరిగి వచ్చాను. ములుగు, నరసంపేట తాలుకా నా నియోజకవర్గం అంతా కూడా అడవి భాగాలలో నేను జైలుకు వెళ్ళకముందు మంచినీళ్ళగురించి ఏ దుస్థితిలో ఉన్నదో అదే దుస్థితిలో ఉంది కాని ఎమర్జన్సీలో ఒక్క బావికాని, ఒక్క బోరింగుసెట్ గాని వేసిన పాపాన పోలేదు. కొన్ని గ్రామాలలో ఒక్కొక్కళ్ళు మూడు మయిళ్ళు, నాలుగు మయిళ్ళు పోయి మంచినీళ్ళు తెచ్చుకోపలసిన దుస్థితి వస్తున్నది చివరికి నరసంపేట టవున్‌లో గాని, ములుగు టవున్‌లోగాని మంచినీళ్ళు లేక ఎండకాలంలో చాలా అవస్థపడి పోతున్నారు. ఇదీ ఈ ప్రభుత్వ స్థితియని మీకు మనవిచేస్తున్నాను. వ్యవసాయ కూలీల గురించి జీతాలు, కూలీ రేట్లు పెంచుతున్నట్లు ప్రకటించారు కాని ఏ ఒక్క గ్రామంలో అయినా గ్రామాధికారి గాని, సర్‌పంచ్ గాని, మాజీ సమితి అధ్యక్షులు గాని, బి. డి. ఒ. గాని, తాసిల్దారు గాని, రెవెన్యూ ఇనస్పెక్టరు గాని వ్యవసాయ కార్మికులతో మీ కూలీ రేట్లు ప్రభుత్వం ఈ విధంగా పెంచింది కనుక పీటికోసం నిలబడి పోరాడండి అని చెప్పారా? చెప్పలేదు. అది ఇంతవరకు అమలు

జరగలేదు. పైగా వాటికోసం నిలబడి పోరాడుతున్న మార్క్సిస్టు పార్టీ కార్యకర్తలను మాత్రం చితుకకొడుతున్నారు పోలీసులు, ధనికులు, భూస్వాములు ఏకమయి. నానా రకాల హింసలు పెడుతున్నారని మనవి చేస్తున్నాను. గ్రామీణ రుణభారం విముక్తి గురించి మంత్రిగారు చాలా ఘనంగా చెప్పుకుంటున్నారు. ప్రభుత్వ పాలసీ గురించి. ఒక్క విషయం మనవి చేస్తాను. ప్రభుత్వం ప్రకటించిన లెక్కల ప్రకారంగానే దేశం మొత్తం మీద నూటికి 42 గ్రామీణ కుటుంబాలు సగటున 508 రూపాయల అప్పుతో అలమటిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఈ పరిస్థితి దేశ సగటు స్థితికంటే హీనంగా ఉన్నది. రిజర్వ్ బ్యాంకు ఇటీవల ప్రకటించిన దాని బట్టి మన రాష్ట్రంలో నూరింట 48 కుటుంబాలు సగటున 685 రూపాయలు అప్పు కలిగి వున్నాయి. పరిమిత వ్యవసాయ కార్మిక కుటుంబానికి సగటున రు. 159 అప్పు ఉంది. ఇది మనం ఉన్న స్థితి. కాని మీరు పేదవాళ్ళకు, చిన్న బాళ్ళకు ఉన్న పాత అప్పును రద్దుచేస్తూ ఆర్డినెన్సు ప్రకటించారు. ఆ ఆర్డినెన్సు కాగితంమీదనే ఉందికాని అది అమలు చేసి ఏ ఒక్క కుటుంబాన్ని అయినా విముక్తి చేశారా మంత్రిగార్ని చెప్పమని మీద్వారా చాలెంజి చేస్తున్నాము. అసలు ఆ సమస్య కాగితం మీద ఉంచడమే కిందట ఎవడి అప్పులు వాడు గోళ్ళు ఊడగొట్టి వసూలు చేసుకొంటూనే ఉన్నాడు. యథావిధిగా సాగిపోతూనే ఉన్నది. ముఖ్యమైన విషయమేమంటే అల్టర్‌నేట్ అప్పులు ఇచ్చే సదుపాయం కలిగించలేదు. మాటలవరకే ఉండిపోయింది. ఎవరైనా పేదవాడు రేపు నాగతి ఏమిటని చూసుకుంటాడు. మార్గం లేనప్పుడు ఎంత కష్టమైనా కూడా పాత జానిసత్వం చేయడానికి సిద్ధమవుతాడు. ఇదంతా ఎలా ఉందంటే అరచేతిలో పెట్టి మోచేతితో నాకమన్నట్లున్నది. చేనేత పరిశ్రమ గురించి మంత్రిగారు చాలా చెప్పుకుంటున్నారు, నేను ఒక శాంక్షన్ ఉదాహరణ ఇస్తున్నాను. వీరాంజనేయ పవర్ లూమ్ కోఆపరేటివ్ సొసైటీ, వెలిదండ, జనగాం తాలూకా, గాంధి పవర్ లూమ్ కో ఆపరేటివ్ సొసైటి సెల్లుట్ల, జనగాం తాలూకా శ్రీ వివేకా పవర్ లూమ్ కో ఆపరేటివ్ సొసైటీ, కోమళ్ళ జనగాం తాలూకా, అన్నపూర్ణ పవర్ లూమ్ కో ఆపరేటివ్ సొసైటీ, జవగాం, భవాని పవర్ లూమ్ కో ఆపరేటివ్ సొసైటీ, ఎన్. పి. కోమళ్ళ, శ్రీ లక్ష్మీ పవర్ లూమ్ కో ఆపరేటివ్ సొసైటి, నిడిగొండ, జనగాం తాలూవా, ఇవన్నీ కూడా 1971లో షేర్ ధనం కూర్చి 1978లో రిజిస్టరు అయ్యాయి., ఇప్పుడు 1977లో ఈ రోజు వరకు వీటికి ఒక్క నయాపైసా అప్పు దొరకలేదు. పవర్ లూమ్ దొరకలేదు. పైగా 1971 నుంచి 78 దాకా వీటి రిజిస్ట్రేషన్ కోసం సుమారు ఒక్కొక్క సొసైటీ రెండు వేల రూపాయలు ఖర్చు పెట్టుకొన్నది. 1978 నుంచి 77 దాకా అప్పులకోసం తిరగడానికి ఒక్కొక్క సొసైటీ సుమారు ఆరువేల రూపాయలు ఖర్చు పెట్టుకొన్నది. పైగా వీటిలో ఉన్న సభ్యులు మహారాష్ట్ర ప్రాంతాలకు, బొంబాయ్, నాగపూర్, షోలాపూర్ ప్రాంతాలకు అక్కడ బతికడానికి వలస వెళ్ళిపోతున్నారు,. ఇందులో ప్రభుత్వం వెంటనే మంజూరు చేస్తుంది కచ్చా అని చెప్పి కొన్ని సొసైటీలు ముఖ్యంగా జనగాంలో ఉన్న కొన్ని సొసైటీలు కరెంటు తీసుకొన్నాయి కాని కరంటు చార్జీలు కడుతున్నాయి తప్ప దీనిని ఉపయోగించుకోడానికి లూమ్స్ లేకపోయాయి. వీళ్లు తమకు అప్పులు ఇవ్వమని ప్రభుత్వం

త్వరగా చుట్టూ బ్యాంకుల చుట్టూ తిరగడమే కాకుండా బేక్‌వర్డ్ క్లాసుల్స్ కార్పొరేషన్, షెడ్యూల్డ్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ చుట్టూ కూడా తిరిగి చూస్తున్నారు కాని వాళ్లు అనేది ఏమంటే మా దగ్గిర డబ్బు లేదు అంటున్నారు పైగా అనేక చిక్కులు పెడుతున్నారు మరి కొందరికి దొరకడమేమి కొందరికి దొరకక పోవడమేమి ? ఈ రకమైన అవస్థకు అత్యధిక భాగం ఎందుకు గురిఅవుతున్నాను ? ఇదంతా నాకు బడ్జెటులో ఇచ్చిన ఆ రోజీ పిక్చర్, ఆ బ్రయిట్ పిక్చర్‌కు అవరణలో ఉన్న అనుభవానికి ఎక్కడా పొంతన కలగడంలేదు పరిశ్రమగురించి చెబుతున్నారు మన పరిశ్రమలు ఎంత వేగవంతమైన సంతోషంలో ఉన్నాయో మొన్న మంత్రిగారి జవాబులోనే తెలిసింది నేను ఇంకొక ఉదాహరణ మాత్రం సభ దృష్టికి తెస్తున్నాను జనగాంలో ఒకటి, వరంగలులో ఒకటి ఇండస్ట్రియల్ ఎస్టేట్స్ ఉన్నాయి అని 1976లో రిజిస్టరు అయిన లెక్కల ప్రకారం ఆ జిల్లాలో 1740 పారిశ్రామికి రిజిస్టరు అయ్యాయి ఆ 1740లో నూటికి 75 పరిశ్రమలు ఇప్పటికి మూతపడి పోయాయి ఊరు పేరు లేకుండా పోయాయి రిజిస్టరు అయినది 76లో, ఇప్పుడు ఇది మాట్లాడుతున్నది 77లో ఏడాది తిరగక ముందే, పురిట్లోనే సంధికొట్టి పోయాయి అన్న మాట నూటికి 75 వంతులు ఇక మిగిలిన 25 వంతులు చాచావుగా అని మూసివేయటడవమో, లేక ఇతరులకు హస్తాంతరం చేసుకొనే ధృష్టితోలో ఉన్నాయి కారణమేమంటే రిజిస్టరు అయితే చేశారు కాని ఆవ్వులు దొరకడం లేదు వాటికి కావలసిన వర్కింగ్ కేపిటల్ లేదు బ్యాంకులు ఇవ్వాలేదు వాళ్లు అక్కడో ఇక్కడో ఇప్పులు తెచ్చుకొని నానా అవస్థలు పడి, చాలా దుర్గతిపాలు అవుతున్నారు కనుక మీరు నిరుద్యోగుల గురించి గాని వాళ్లకు ఏర్పాటు చేస్తున్న సదుపాయాలగురించి గాని మీరు ఏర్పాటు చేసిన ఈ కార్పొరేషన్లు కలిగిస్తున్న సదుపాయాలగురించి గాని చాలా ఘనంగా చెప్పుకొనడం తప్ప దానివల్ల ప్రత్యేకమైన ఉపయోగం ఏమీ కనపడడం లేదు ఈ కార్పొరేషన్లు అన్నీ కూడ మీ రాజకీయ నాయకులయొక్క ఉద్యోగాలు భర్తీ చేయడానికి తప్ప, వారిని సంతృప్తి పరచడానికి తప్ప వాటికి తగిన కేపిటల్ లేదు ఏవిధంగామా వాటికి సదుపాయాలు లేవు. ప్రయివేటు రంగంవల్ల కలుగుతున్న ఫలితం శూన్యం అని నేను మనవిచేస్తున్నాను ముఖ్యమైన మరొక విషయం ఇప్పుడు పోలీసు విషయంలో నాకు కొన్ని విషయాలు ఆశ్చర్యంగా ఉన్నాయి ఐ పి ఎస్ ఆఫీసరును హోమ్ సెక్రటరీగా చేయడం ఏమండి ? ఐ పి ఎస్ ఆఫీసర్లను ఆర్ టి సి కి కానివ్వండి, లేక ఇతర పారిశ్రామిక సంస్థలకు కానివ్వండి జనరల్ మేనేజరుగానో మేనేజింగ్ డైరక్టరుగానో వేయడం ఏమిటి ? ఇంక అంతా పోలీసు రాజ్యం ఇప్పటికి వీళ్లు వీపులు పగులకొట్టేడి చాలక పరిశ్రమలలోను, మిగతా ప్రభుత్వ సంస్థలలోమా కూడా దూరుస్తున్నారా వీరిని ఈ పద్ధతి చాలా దురాచారమని మనవి చేస్తున్నాను నేను జైలులో ఉన్నప్పుడు నా నియోజక వర్గానికి గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు వెళ్లి ఒక ప్రకటన చేశారు ఆ ప్రకటన రేడియోలో ప్రసారం అయింది పేపర్లలో ప్రచురణ అయింది ఆ ప్రకటన ఏమంటే ఈ తాలూకాలో మార్క్సిస్టు పార్టిని అణచిపారేస్తామని ప్రకటన చేసి

వచ్చాడు. మన ముఖ్యమంత్రిగారు. బహుశా అది ముఖ్యమంత్రిగార్కి తగునో ఏమో ? ఎందుకంటేఅది ఏ కానిస్టేబులో, గ్రామంతో పోలీసు పటేలో చెప్పే మాటతప్ప గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు చెప్పే మాట మాత్రంకాదు. నాకు ఒక బాధాకరమైన విషయం ఈ ఊపును అందుకొని 2-11-76న మహ్మదాపురం అనే గ్రామంలో మాంక్సిస్టు కార్యకర్తల ఇళ్లు మీద వారి కార్యకర్తలు దాడి చేసి యాక్షన్ అనే మా కార్యకర్తలను కత్తితో పొడిచారూ

11-10 a.m. చాలా కేసులు పెట్టారు అంతేకాదు. నేలపల్లి సబ్‌ఇన్స్పెక్టరు వెంకటరెడ్డిగారు అక్కడ మకాము వేసి మా ఇళ్ల మీద పడి ఆడవాళ్ని, పెద్దవాళ్ని కొట్టుకుంటూ పోతూంటే ఎట్టబోయిన కుమరమ్మ, ఎట్టబోయిన కట్టమ్మ అనబడే హరిజన్ వర్డ్ క్లాసుకు చెందిన స్త్రీలు 8 ఏళ్ల వయస్సు గల సాంబయ్య అనే పిల్లవాడు ఫ్యాయానికి ఉరుకులూపోతూ ఉంటే ఆ పిల్లవాడు అక్కడ ఉన్న బావిలో పడకుండా చూశారు. అయ్యో, నా పిల్లవాడు బావిలో పడ్డాడు అని కట్టమ్మ బావిలో పడింది. అయ్యో నా కోడలు బావిలో పడింది రక్షిద్దామని కుమరమ్మ బావిలో పడింది. సబ్‌ఇన్స్పెక్టరు అక్కడే ఉన్నాడు. చూస్తూఉన్న మిగతా మనుష్యులు కూడా అక్కడే ఉన్నారు రక్షిద్దామని ముందుకు వస్తూంటే కబర్ దార్ ఎవరైనాముందుకు వచ్చారంటే కాల్చిపారేస్తానని సబ్‌ఇన్స్పెక్టరు తుపాకి చూపించే సరికి అక్కడి వాళ్లంతా వెళ్లిపోయారు. బావిలో ఆవైపు ఈ వైపు పట్టుకోవడం వలన ఆ ఇద్దరు స్త్రీలు బ్రతికారు కాని ఆ పిల్లవాడు మాత్రము చచ్చిపోవడం జరిగింది. పైగా ఈ రకంగా చచ్చిన సంగతి ఎక్కడైనా పైటపెడితే మొత్తము ఊరంతని కాల్చిపారేస్తామని సబ్‌ఇన్స్పెక్టరు చెప్పాడు. మా మాటే యం. పి (శ్రీ) భీమిరెడ్డి నరసింహా రెడ్డిగారు 2-12-76న ఆ గ్రామము వెళ్లి చూసి ప్రభుత్వానికి మెమొరాండము ఇచ్చారు. దాని మీద ఈరోజు వరకు గతిలేదు. పైగా ఈరోజున ఆ వెంకటరెడ్డిగారు స్పెషల్ బ్రాంచిలో మంచి పోజిషన్‌లో ఉన్నారు

ఇకపోతే విద్యాశాఖ గురించి మాట్లాడతాను. ఏ రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే ఆర్థికాభివృద్ధితోబాటు విద్యాభివృద్ధి కూడా ఎంతైనా అవసరం. ప్రొఫెసర్ యస్. గోపాల్‌గారి అధ్యక్షతన 18 మంది సభ్యులతో కూడిని ఒక సంఘము మన ఆంధ్ర దేశములో పర్యటించింది. ఆ తరువాత వారు ఒక రిపోర్టు ఇచ్చారు ఇది మేము బైటలో ఉండగా వచ్చిన రిపోర్టు, బైట ఉండి తయారు చేసినది కాదు. వారు అన్నది చదువుతాను ఇది హిందూ పత్రికలో 10-12-1976న ప్రకటింపబడింది 2 లక్షల 76 వేల చదరపు కిలోమీటర్ల వైశాల్యముతో 4 కోట్ల 35 లక్షల జనసంఖ్య గల ఆంధ్రప్రదేశ్ మిగతా భారతదేశములో పోలిస్తే విద్యారంగములో వెనుకబడిఉంది అన్నిశాఖలలోను విస్తరించవలసిన అభివృద్ధి చెందవలసిన అవసరంఉంది. దేశములో సగటున అక్షరాస్యత 30 శాతము ఉండగా ఆంధ్రప్రదేశ్‌లో అది24.57 శాతమువరకేఉన్నది ప్రాథమిక పాఠశాలల్లో ఆ వయసు కలిగిన పిల్లలు 68 శాతము మాత్రమేఉన్నారు. అలాగే మాధ్యమిక పాఠశాలల్లో 19.5 శాతము ఉన్నతపాఠశాల్లో 16.1 శాతము మాత్రమే ఉన్నారు. దేశములో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న వారు వెయ్యికి 6 గురు

ండగా ఈ రాష్ట్రములో ఉన్నది 4 గురే. దేశములో ప్రతి 0 లక్షల మందికి 250 పోస్టుగ్రాడ్యుయేషన్ చేస్తూ ఉండగా ఇక్కడ ఆ సంఖ్య 10 గా మాత్రమే ఉన్నది. అలాగే దేశములో 10 లక్షల జనాభాకి 22 మంది సెర్చి విద్యార్థులు ఉండగా ఇక్కడ ఆ సంఖ్య 13 గా మాత్రమే ఉన్నది. కనుక ప్రభుత్వము విద్యారంగమునకు సంబంధించిన అన్ని శాఖలలోను చేయవలసినది ఎంతో ందని అన్నారు. ఆ రకంగా చూసినప్పుడు మనమూ, మన విద్యా శాఖ ఎక్కడ ఉన్నామో అర్థము అవుతోంది

ఇంకొక విషయము అధ్యక్ష ఇప్పుడు కేంద్రప్రభుత్వమును ఎర్పాటు చేసిన జనతా పార్టీ రాజకీయాలను గురించి ఆది ఇప్పుడు తీసివేసిన ఎక్స్‌పెండిచర్ సర్వేను గురించి చెప్పుకుంటున్నారు. తరువాత జార్జిఫెర్నాండెజ్ కేసు .

(శెల్ మోగినది)

శ్రీ యస్ వెంకటరత్నము నాయుడు -ప్రప్రథమంగా ఈరోజు కాంగ్రెసు శాసనసభా పక్షములో సభ్యుడిగా నాకు మాట్లాడే అవకాశము కలుగజేసిన మన ముఖ్యమంత్రిగార్కి దన్యవాదాలు చెపుతూ, గౌరవనీయులు ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశపెట్టిన ఈ ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్ను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. ఈ బడ్జెట్ నేను కాదు ఎవరైనా సరే హృదయపూర్వకంగా బలపరచవలసినదే. ఎందుకంటే ఈ అంకెలు చూడడానికి సర్వసాధారణంగా లేవు గతం సంవత్సరం బడ్జెట్ను మనము ఇప్పటి బడ్జెట్తో చూసకుంటే ఇందులో చాలా పెద్ద మొత్తాలు కేటాయించబడ్డాయి. భారీ ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు అమలుజరుగుతున్నాయి కూడా. అయితే ఈ సంవత్సరము కొంత లోటు బడ్జెట్ను ప్రవేశపెట్టడము కొంత విచారంగా ఉంది. అయినా కూడా అభివృద్ధి కార్యక్రమాలు భారీ ఎత్తున తీసుకోవడం వలన లోటు ఉండడం అంతగా కనిపించదు. మనము తీసుకోబోయే విధానాల వల్ల ఇదీ అంతా గికవరీ అవుతుంది. దానిమీద రెమ్యూనరేషను కూడా వస్తుందీఅనే ఆశాభావముతో ఈ బడ్జెట్ను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను మనము ఇంత ద్రవ్యాన్ని వినియోగించి అభివృద్ధి కార్యక్రమాలు అమలుజరుపుతున్నా మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికలలో మనకు పల్లె ప్రాంతాలలో ఎక్కువ వ్యతిరేకత, ముఖ్యంగా రైతాంగములో కొట్టొచ్చినట్లు కనిపించింది. ఏమిటి దానికి కారణం? ఇంత అభివృద్ధిని ఈ నాడు సాధించినా కూడా ఈ ప్రభుత్వం పట్ల వీళ్లలో చులకన భావము కలగడానికి కారణం ఏమిటని మనము విచారిస్తే ప్రభుత్వ వీరిమీద విధించిన మోయలేని పన్నులే కారణమని తెలుస్తోంది ఒక విధంగా కూడా కాదు. అనేక రూపాలో వారిమీద పన్నులు పడ్డాయి. పన్నులే కాదు వ్యవసాయపు ఖర్చులు కూడా విపరీతంగా పెరిగినవి. వారు పండించిన పంటకు సరి అయిన రెమ్యూనరేషను రావడం లేదు పంటల ధరలు పడిపోయాయి రైతాంగము స్థాయితో చూస్తే. మరల కన్‌స్యూమరు సైడు చూచినప్పుడు ధరలు పెరిగాయనిపిస్తుంది. అలాగే ప్రొడ్యూసరు సైడు చూచినప్పుడు ధరలు పడిపోయినట్లుగా ఉంటుంది మధ్య ఈ లేడా ఎక్కడ నస్తుందో ప్రభుత్వం గమనించవలసిన అవసరం ఉంది. అయితే

ఇదే పరిస్థితిలో పల్లె ప్రాంతాలలో ఉన్నటువంటి హరిజనులు, గిరిజనులు, వెనుక బడిన జాతులు అన్నీ కూడా సంఘటితముగా ఇందిరా గాంధీ గారి మీద ఎంచలమైన విశ్వాసము పెట్టుకొని వారు కాంగ్రెసుకు ఓటు చేశారు. రైతులు మొట్టమొదటి చాలా వ్యతిరేకత ప్రదర్శించారు దాని, ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు చిన్న కారు, సన్నకారు, అన్ని కారులు ఏకమైనాయి. ఏకమైగట్టిగా ఎదురుతిరిగాయి. వారు వేసే ప్రశ్నలకు సమాధానము చెప్పే సరళిలో కూడా ఎక్కడకు వెళ్లిన ప్రచారకులు లేని మాట వాస్తవమే. కడకు నేను ఒక చోట ఎదుర్కొన్న సమస్య ఏమిటంటే ఏమి చేసింది మనకు కాంగ్రెసు ప్రభుత్వము అని రైతాంగము తరపున కొందరు ప్రశ్నించినప్పుడు కాంగ్రెసు ప్రభుత్వము ఏమి చేయకపోతే ఇంక ఏ ప్రభుత్వము వస్తుందని ఆశిస్తున్నారు, మంచి ప్రభుత్వము ఏదైనా వస్తుందని ఆశిస్తే ఆ ఓటు మీ ఇష్టము వచ్చినట్లు చేసుకోండి అని చెప్పవలసిన పరిస్థితులు కూడా వచ్చినవి. కాని రైతాంగము ఇంత కన్నా మంచి ప్రభుత్వము వస్తుందని ఆరోజు ఆశించలేదు. జనతా పార్టీ వస్తుందని కూడా ఈ ఆంధ్రప్రదేశ్‌లో ఎవరూ అనుకోలేదు. ఈ పరిస్థితిలో నిరాశ, నిస్పృహలతో కొట్టుమిట్టాడుతూ కొనకు రైతాంగమంతా కూలంగానే ఓట్లన్ని కాంగ్రసుకు మెజారిటీగానే వచ్చినవి. మన పరువు ప్రతిష్టలు నిలిచేదానికి అవకాశము కల్గింది. ఈ సన్న జనములో మాత్రము సంఘటితముగా వని జరిగింది. ఈ నాడు శ్రీమతి ఇందిరా గాంధీ గారు ప్రధానిగా వచ్చి ఉన్నట్లయితే వీరు చేసిన సంఘటితమైన కృషికి ఈ జన్మలో ఆమె ఎంత సేవ చేసినా తీర్చుకోలేనటువంటి పరిస్థితికి కూడా పల్లె ప్రాంతాలలో బాగా కనిపించింది అయితే ఈ రైతాంగము దేనిలో అయితే నిరాశ,నిస్పృహాలకు లోను అయ్యారో ఆదీ మరల రేపు ఈ సన్న జనము నుండి మనము ఎదుర్కొనవలసిన పరిస్థితులు వస్తాయి ఏమో. ఇప్పుడు మనము కొంచెము ప్రివెంటివ్ మెజర్స్ తీసుకోవలసిన అవసరం కూడా ఉంది. ఈ రోజు చాలా మంది వ్యవసాయకూలీలను మనము రైతాంగముగా తయారు చేసినాము. అనేక స్కీములు పని చేస్తున్నాయి పల్లెలలో పేదలకు, భూములు లేని వారికి భూములు ఇచ్చాము. వారు ఈ భూములను అభివృద్ధి చేసుకోనేందుకు అనేక రకాల ధన సహాయము ఇతర సహాయములు చేసినాము. ఇతనరకు వీరు పుచ్చుకోవడమే గాని ఇచ్చే పరిస్థితి రాలేదు అనేక పరిస్థితులలలో మనము వాళ్లను ఎదుర్కొన్నాము. నేడు మరమ్మత్తు కైము నుంచి విత్తనము నిసుకొనే వరకు కావలసిన పెట్టుబడి, ఎరువులు మొదలైనవన్నీ ఈ రోజు వారికి సరఫరాచేసి పైరులు పెట్టించాము. ఇంతవరకు సంతోషంగానే జరుగుతూ ఉన్నది వాళ్ల కార్యక్రమము. నిస్పృహ చెందడానికి ముఖ్య కారణము వాళ్ల మీద పడిన పన్నులే పెరిగిపోతున్నా వ్యవసాయం ఖర్చులు కూడా ఇందుకు దోహదము చేస్తున్నాయి ఇది ఇలాగే కొనసాగితే రేపు వారు మరల రేపు కాంగ్రెసుకు విశ్వాసముగా ఓటు వేస్తారా అన్నదే అనుమానాస్పదంగా తయారౌతుంది, దానికి మనము ఇప్పుడే ప్రివెంటివ్ మెజర్సుతీసుకొని ఎకరాల పు వారికి పన్నులు లేకుండా చేయాలి. జనతా పార్టీ కూడా ఎకరాల లోపు వారికి పన్ను లేకుండా చేస్తాము అంటున్నారు. ఇది చేయన రోజు వారినుంచి తిరుగుబాటు వచ్చే పరిస్థితి ఉంది.

ముఖ్యంగా అప్పు తీసుకొనేటప్పుడు మనము ఆ ఆస్తిమీ ద్వారా నుంచి లాభంతో అప్పు తీసుకుంటాము. సరిగా తిరిగి ఆ అప్పును చెల్లించలేని పరిస్థితి వస్తే అప్పుడు బాధపడడం జరుగుతుంది. దీనిని ముందుగా జాగ్రత్త వహించి పన్నుల భారము కొంతవరకు తగ్గించవలసిన అవసరం ఉంది. ఈ పన్నులు కూడా చాలా విచక్షణా రహితంగా ఉన్నాయి. లాంగ్ డ్యూ కేషను క్రాప్ను అయిన సీక్రెస్ గార్డ్స్ మేంగో గార్డ్స్, కోకోనట్ గార్డ్స్ వాటి మీద మొక్కుబడిగా చిన్నది మొదలు వ్యాపారపు పంట పన్ను ప్రారంభిస్తే అది రైతుకు చాలా భారము అవుతుంది. అది లేకుండా చేయవలసిన అవసరం ఉంది. మొన్ననే మన ముఖ్యమంత్రిగారు గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పుతూ సీక్రెస్ గార్డన్ మీద మొక్కుబడిగా ఉండగా వేసినది కాకుండా క్రాప్ ఈల్డుకు వచ్చిన తరువాతనే పన్ను వేస్తామని చెప్పడం జరిగింది. దానికి నేను వారికి ధన్యవాదాలు చెపుతున్నాను. ముఖ్యంగా ఇప్పుడు నెల్లూరు జిల్లాలో పొగాకు, మిరప అన్ని పంటలు కూడా అవసరము. దానిలో ముఖ్యంగా మా రాపూరు తాలూకాలో పొగాకు, మిరప, వేరుసెనగ మొదలైన వ్యాపారపు పంటలు వేస్తూ ఉంటారు. ఈ సంవత్సరం అధిక వర్షాల వల్ల ఈ వ్యాపారపు పంటలు అన్నీ దెబ్బతిన్నాయి. ఈ సంవత్సరం అధిక వర్షాల వల్ల వ్యాపార పంటలు బాగా దెబ్బతిన్నాయి. ముఖ్యంగా వేరుసెనగ పంట పూర్తిగా దెబ్బ తినిపోయింది. పూర్తిగా దెబ్బ తిన్నా 11-20 a.m. కూడా ఆ వ్యాపార పంట మీద అదనపు పన్నులు వేయడంతో పాశికంగా వేయడం జరిగిందనే మాట నేను అధికారుల వారి దృష్టికి తెస్తే ఆ విషయాలు బడ్జెట్ ఉపన్యాసంలో చెప్పమన్నారు. పంట మీద వచ్చిన దిగుబడి మీద కాకుండా ఆ పంట వేసిన విస్తీర్ణము ప్రకారము వేయడం జరిగింది. ఒక గ్రామంలో 150 ఎకరాల విస్తీర్ణంలో పంట వేసినట్లయితే 5 మేరకు మాత్రమే అన్వయిస్తుందని, 5 ఎకరాలు, 10 ఎకరాలు వేసిన గ్రామంలో ప్రకారం వేయడం అన్వయించమని అని రెవెన్యూ అధికారులు చెప్పడం జరిగింది. పంట నాశనం అయినప్పుడు అది 5 ఎకరాలు గాని, 10 ఎకరాలు గాని, 100 ఎకరాలు గాని, 1000 ఎకరాలు గాని పంట దిగుబడి మీద ప్రకారం వేత ఆధారపడి ఉండాలి గాని విస్తీర్ణం మీద అని చెప్పడం వల్ల రైతులకు అన్యాయం జరుగుతుంది. ఆర్థిక శాఖామాత్యులు రెవెన్యూ శాఖా మాత్యులతో సంప్రదించి ఆ జిల్లాలో రాపూరు తాలూకాలో పన్ను ప్రకారం వేసే పరిస్థితి పోయేటట్లు చూడాలని మనవి చేస్తున్నాను. ఈ బడ్జెట్‌లో విద్యుచ్ఛక్తికి బాగానే కేటాయింపు జరిగింది. విద్యుచ్ఛక్తి శాఖా మాత్యులు ఒక్కరే ప్రజా ప్రతినిధులకు విలువ యిచ్చినట్లుగా భావిస్తున్నాను. లెజిస్లేటర్స్ అందరికి వారు ఉత్తరాలు వ్రాశారు. మీ కాన్‌స్టిట్యుయన్సీలో నాలుగు గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేసే దానికి సిద్ధంగా ఉన్నాము. ఆ నాలుగు గ్రామాలు సెలక్ట్ చేసి పంపమని, ఆ ప్రధాన బాధ్యత ప్రజాప్రతినిధులకు యివ్వడం చాల సముచితమైనది. మా తాలూకాలో నాలుగు గ్రామాలు యిచ్చాము. ఇవన్నీ త్వరగతిన ప్రారంభం అవుతాయని భావిస్తున్నాను. ఇంకొన్ని గ్రామాలకు కూడ యిచ్చే అవకాశం చూడాలని మనవి చేస్తున్నాను. కరెంట్ టారిఫ్ చాల ఎబ్‌నార్మల్‌గా పెరిగిపోయింది. మినిమమ్ గ్యారంటీ లేసివేసినారు. దాని నే

యిచ్చే పద్ధతిలో నెల 1 కి హె. పి. కి మూడు రూపాయలు వేయడం, కాల్చినా కాల్చకపోయినా ఈ పన్ను రైతు నెత్తిమీద రుద్దడం బాధాకరంగా యున్నది. అందుచేత పునఃపరిశీలించాలని మనవి చేస్తున్నాను. నీటి వనరుల విషయంలో ప్లడ్స్ వచ్చినప్పుడు నెల్లూరు జిల్లాలో చాల చెరువులు తెగి పోయినాయి. ఈ చెరువులు కొన్ని పంచాయితీ సమితి చేతులలో, కొన్ని జిల్లా పరిషత్ చేతులలో, పి డబ్ల్యుడి చేతులలో కొన్ని వున్నాయి. ఈ విధంగా ఉండడంవల్ల ఆ చెరువుల మరమ్మత్తు చాలా క్లిష్టదశ వచ్చినదని చెప్పకతప్పదు ఈ నీటి వనరులు అన్ని పి డబ్ల్యుడి తీసుకొని మరమ్మతులు చేస్తే తప్ప లేకపోతే వాటిమీద వచ్చిన మెయిన్ టెనెన్స్ గ్రాంట్‌లో చేయాలంటే దుస్తరం సంవత్సరానికి రూ 6-25 పైసలు మెయిన్ టెనెన్స్ గ్రాంట్ గా యిచ్చినప్పుడు గ్రామానికి 20 ఎకరాలు ఆయకట్టుగా ఉన్న చెరువుల గురించి వచ్చే ధనం చాలా తక్కువగా ఉంటుంది ఆ ధనంతోవాటిని మరమ్మత్తు చేయాలంటే అసాధ్యమైనపని కనుకపీటిని పి. డబ్ల్యు డి తీసుకొని చెరువులు మరమ్మత్తు సాగించకపోతే చాల దారుణమైన పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుంది. జూన్‌లో వర్షాలు ప్రారంభం అవుతాయి. ఈ లోపల వాటిని పూర్తి చేయించాల్సిన అవసరం యున్నది

శ్రీమతి ఎన్. విజయలక్ష్మి (తుని) —అధ్యక్షా, ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశపెట్టిన వోట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ సందర్భంలో కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను ఈనాడు మన రాష్ట్ర ప్రభుత్వం, 76-77 బడ్జెట్‌లో గణనీయమైన అభివృద్ధికి పాటు అఖండ విజయాన్ని సాధించింది శ్రీమతి ఇందిరాగాంధి పరిపాలన dawn of the new era ప్రారంభం అయిందని మహిళా ప్రభుత్వాలిగా నగర్వంగా మనవి చేస్తున్నాను ఈ బడ్జెట్‌లో బలహీన వర్గాలలో పేదప్రజానీకం అందని చేర్చి యిళ్ళ స్థలాలు మంజూరు చేయడం చాలా హర్షదాయకమైన విషయం. జాతీ సంపదకు ప్రతి పేదవాడిని వారసుడుగా చేయడం హర్షదాయకమైన విషయం యీ విషయంలో ప్రభుత్వం నిర్దిష్టమైన కార్యక్రమాలు చేపట్టాలని మనవి చేస్తున్నాము. differentiation between the poor and rich not between the castes. అనేది ఆర్థిక మంత్రిగారును స్పష్టంగా చేయాలని కోరుతున్నాను. "Freedom is my birth right" అని బాలా గంధాధర తిలక్ చెప్పినట్లుగా. "Economic freedom is my birth right" అని ప్రతి పేదవాడికి యీ సదవకాశం కల్పించాలని మనవి చేస్తున్నాను

రవాణాదారుల సౌకర్యం విషయంలో ప్రభుత్వానికి సూచించదలచుకున్నాను యీనాడు గ్రామీణాభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నాము. గ్రామాలలో పంచాయతి భవనంకట్టాలన్నా, స్కూల్స్ కట్టాలన్నా, బ్రిడ్జెస్ నిలపాలన్నా ప్రభుత్వం వారు కఠినమైన నిబంధన పెట్టారు ప్రజల యొక్క విరాళం సేకరించాలి అంటున్నారు. పట్టణాలలో పార్క్స్ కట్టాలన్నా, ఓవర్ బ్రిడ్జెస్ కట్టాలన్నా ప్రజల దగ్గర నుంచి ఒక్క పైసా కూడా నిరాళం అడగడం లేదు ఎక్కడైతే వెనకబడిన ప్రాంతం పీడిత ప్రజానీకం యున్నదో

అక్కడ కేవలం విశాఖం మీదనే ఫిక్ వర్క్స్ చేస్తామనే దృక్పథాన్ని మడలించి, యీ నిబంధనను వదించాలని మనవి చేస్తున్నాను ఆరు నూరాళ్ల పథకం కిందరోడ్స్ కమ్యూనికేషన్స్ ఎలాంటి ప్రాధాన్యత యివ్వడం లేదు బ్యాక్ వర్డ్ ఏరియాస్ కు డెవలప్ చేయాలంటే కమ్యూనికేషన్స్ రోడ్డుకు ప్రాధాన్యత యివ్వాలి రీ పాయింట్ ఫార్ములాలో కేంద్ర ప్రభుత్వంతో గట్టిగ కృషి చేసి యీ సౌకర్యం కలిగించవలసిందిగా కోరుతున్నాను పార్లమెంట్ ఎన్నికల సందర్భము లో మేము మా కాన్స్టిట్యుయన్సీలలో పర్యటించినప్పుడు ముఖ్యంగా స్త్రీ లెజిస్లేటర్స్ ఒక సమస్యను ఎదుర్కొవడం జరిగింది స్త్రీలకు కనీసావశ్యమైన మరుగు ఏర్పరచాలని వారు ఎంతో దినంగా మమ్ములను కోరారు యిది సభ ముందు ఉంచడం లజ్జాకరమైన విషయం అయినప్పటికి స్త్రీ శాసనసభ్యురాలిగా పరిభుత్వ దృష్టికి తీసుకురావలసిన కనీస ఆవశ్యకత నా పై యున్నది కాబట్టి వచ్చే బడ్జెట్ లో పరిషత్ సమితికి కొంత మొత్తం కేటాయించి స్త్రీల కొరకు యీ సమస్యను పరిష్కారం చేయాలని మనవి చేస్తున్నాను

మున్సిపాలిటీలలో యీనాడు విధించిన టాక్స్ చూసినట్లయితే, చాలా మంచి సోదర సభ్యులు మాట్లాడారు, హవుస్ టాక్స్, వాటర్ టాక్స్ విపరీతంగా పెరిగిపోతున్నది సెంట్ పర్సంట్ కాకుండా యింకా విపరీతంగా పెంచుచున్నారు ప్రతి పూరి గుడిసె మీద టాక్స్ వసూలు చేయడం అనేది చూస్తే ఆ నాడు బ్రిటిష్ పరిపాలనలో జుట్టు పన్ను ఏవిధంగా వేసారో అంతకన్న విపరీతంగా మన ముని పాలటీపారు వేస్తున్నారు ఇది సమంజసంగా లేదు యీ విషయం పునరాలోచన చేయవలసిన అవసరం యున్నది పట్టాలు మంజూరు చేసినప్పుడు చాలా అవకతవకలు జరిగినాయి తూర్పు గోదావరి జిల్లాలో నా నియోజకవర్గం కోన ఏరియాలో యిసుక తిన్నెల మీద వ్యవసాయం చేస్తున్న వారికి, వాళ్ళ హక్కులో ఉన్న భూములు వారికి యివ్వకుండా యితరులకు యివ్వడం జరిగింది యీ అవకతవకలు వెంటనే సరిదిద్దవలెనని జిల్లా కలెక్టరుకు పెటిషన్ యిచ్చాము దానిని ప్రభుత్వం వారు మరొకసారి పర్యవేక్షించాలని మనవి చేస్తున్నాను బంజరు భూములు పట్టాలు ఇచ్చేటప్పుడు — పచ్చిక బయళ్ళు చాలా అవసరం గ్రేజింగ్ ఫీల్డ్స్ కోసం కుంటలు ఉండాలి వాటికొరకు ప్రత్యేకంగా స్థలాన్ని కేటాయించిన తరువాత మిగిలిన దానిని పంపకం చేయాలని మనవి చేస్తున్నాను

ఎలక్ట్రిసిటి విషయంలో యీనాడు రైతులంతా చాలా దిగ్భ్రాంతి చెందుతున్నారు ఎలక్ట్రిసిటి రేట్స్ ఎబ్ నార్మల్ గా పెరిగిపోయినాయి దానిని కూడా పునరాలోచించాలి సైక్లోన్ వల్ల మిర్చి తదితర పంటలు చాలా దెబ్బ తిన్నాయి ధాన్యం కూడా పూర్తిగా పాడైపోయిన పరిస్థితులు ఉన్నాయి ఈ ధాన్యాన్ని ఎఫ్ సి ఐ వారి చేత కొనుగోలు చేయిస్తామని ప్రభుత్వము అంటున్నారు అది త్వరలో చేయించకపోయినట్లయితే రైతు ఖరీఫ్ పంటకు పెట్టుబడి పెట్టుకోడానికే డబ్బు ఉండదు కాబట్టి ఎఫ్, సి ఐ ద్వారా

ఈ ధాన్యాన్ని కొనుగోలు చేయి చాలని కో తున్నాను. ఇరిగేషన్ గురించి నా వియోగకవర్గమునకు సంబంధించి ఒక సంస్థ గుర్తుకు వస్తుంది. ఇన్ స్ట్రక్షన్ యిరిగేషన్ చార్ కోపెన్ అని ప్రపోజ్ పెట్టాను. ప్రస్తుతం అండ్ పెండయుమ్ యిరిగేషన్ కు ఎక్కువ నిధులు చేస్తారు చా . మన ఆంధ్రాలాంతో ని త భాగం పశ్చిమ రిజర్వాయర్ క్రింద మున్నది. ఆ ర్కుడ మన్ ప్రాజెక్ట్ ఆ కోట్ల ముందు ఎడమ కాల్వ త్రవ్వుటకును ప్రతిపాదన చేయడం జరిగింది. కేవలం యిరిగేషన్ వారి యొక్క నిధుల వలన మాత్రమే కాకుండా అని త్రవ్వాలి. ఆ ప్లాన్ ప్రతిపాదనలో ప్రభుత్వం నిధులు అ ప్రాజెక్టులో సాయిజ్ లెవల్ 470 ఉంటే కాల్వ సైడ్ లెవల్ 470 ఉండడం వల్ల అక్కడ ఉన్న నీ ఆయకట్టు కింద పొలాలకు పోవడం గుతోంది వెంటనే అక్కడ హై లెవల్ కాలువ ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను

11-30 a m అదే విధంగా మా తాలూకాలో ప్రధానంగా సమస్యను గురించి నేను చాలా సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడం జరిగింది. కేవలం ఈ నియోజకవర్గమునకే కాకుండా ఇటు ప్రతిపాదించి నియోజకవర్గాలలో ఉన్నటువంటి ప్రజలకు ఎక్కువ పంట పండించి ఇవ్వడానికి అక్కడ ఉన్నటువంటి సమస్యలను అన్ని విధాల అభివృద్ధి చేయాలి. అక్కడ ఫ్లడ్ ఎఫెక్ట్స్ వచ్చి దాదాపు 60 మైళ్ళ దూరములో ఉన్న రిజాపట్టణానికైనా, 60 మైళ్ళ దూరములో ఉన్న కాకినాడకు గాని పరుగెత్తవలసిన పరిస్థితులు ఉన్నాయి. అందుచేత అక్కడ ఉన్నటువంటి తాలూకా హాస్పటల్ ను బెడ్ హాస్పటల్ ను ఇంట్స్ హాస్పటల్ ను రెండిటినీ మెర్జి చేసి దాదాపు 40 పడకలు గల హాస్పటల్ గా మలచి అక్కడ ఒక బ్లడ్ బ్యాంకు లేబరేటరీ ఎక్స్ రే ప్లాంటు కూడా నెలకొల్పడానికి అవకాశాలు ఉన్నాయి కాబట్టి అది మూడు తాలూకాలకు సంబంధించిన ప్రజలకు ఉన్న సమస్య కాబట్టి దీనిని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను.

డిగ్రీ కాలేజీ గురించి నేను ఇంతకు ముందు ప్రభుత్వానికి విన్నవించాను. సిక్స్ పాయింటు ఫార్ములాలో మూడవ మనం ఉన్న తవిద్యకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాము. వెనుక బడిన ప్రాంతాలలో ఒక డిగ్రీ కాలేజి ఉండాలి అంటే ఈ నాడు ప్రభుత్వం ఎంతో అనేక నిబంధనలను పెట్టారు. అందుచేత తుని తాలూకాలో ఉన్నటువంటి ఒక ఉన్న పాఠశాలను ఒక జూనియర్ కాలేజీగా మలిచాము. ఆ ఉన్నత పాఠశాలను పరిశీలించి 761 సంవత్సరాలు అవుతుంది. అందులో మామూలుగా పాఠశాల విద్యార్థులకు ఇంటర్ కాలేజి విద్యార్థులకు కూడా విద్య జరుపుతూ ఉంటే అక్కడ సరి యిన ఎకామడేషన్ లేకపోవడం వల్ల మిట్టు సిస్టము మీద విద్యా విధానం జరుగుతోంది. దీని వల్ల అధ్యాపనా సమయం అంతా పూర్తిగా దుర్వినియోగం అయిపోయింది. దీనిని గృహ్యిలో పెట్టుకొని తప్పకుండా అక్కడ బిల్డింగు ఎకామడేషన్ కి ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయాలని అని మనవి చేస్తున్నాను. అక్కడ ఒక డిగ్రీ కాలేజి ఉండడం ఎంతయినా అవసరం. ఎందుచేతనంటే మూడు తాలూకాలకు సంబంధించిన విద్యార్థులు అక్కడ చదువుకుంటున్నారు. స్టూడెంట్స్ ఆర్ ది బిల్డర్స్ ఆఫ్ నేషన్ అని మనం అంటాము. అందుచేత విద్యకు మనం ఎక్కువ ప్రాధాన్యత

ఈ ధాన్యాన్ని కొనుగోలు చేయించాలని కోరుతున్నాను. ఇరిగేషన్ గురించి నా నియోజకవర్గమునకు సంబంధించి ఒక సమస్య చెప్పగలవప్పడు. ప్రభుత్వం యిరిగేషన్ కార్పొరేషన్ అని ప్రకటించారు. మైనర్ అండ్ మీడియమ్ యిరిగేషన్‌కు ఎక్కువ నిధులు కేటాయించారు. మా నియోజకవర్గంలో కొంత భాగం పులిచింతల రిజర్వాయర్ క్రిందకు వస్తున్నది. అక్కడ పునరావాస ప్రాజెక్టు నెలకొల్పే ముందు ఎడమ కాల్వ ప్రవ్వుతామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఆ మేరకు రిపోర్టు కూడా తయారు చేయడం జరిగింది. అయితే కేవలం యిరిగేషన్ వారి యొక్క తప్పు వల్ల ఎడమ కాలవకు బదులు డి కాలవ అని ప్రవ్వారు. అది ప్లేట్ ఫారియాలోకి ప్రవహించడం జరిగింది. అసలు ప్రాజెక్టులో సూయజ్ లెవల్ 479 ఉంటే టూక్స్ హెడ్ లెవల్ 470 ఉండడం వల్ల అక్కడ ఉన్న నీరు అంతా ప్లేట్ ఫారియాలోకి పోవడం జరుగుతోంది వెంటనే అక్కడ హై లెవల్ ఛానల్ నెలకొల్పాలని మనవి చేస్తున్నాను

11-30 a. m అదే విధంగా మా తాలూకా పోస్టాఫీస్ గురించి నేను చాలా సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడం జరిగింది. కేవలము నా నియోజకవర్గమునకే కాకుండా ఇటు ప్రక్కపొడు ఉన్న ఎలమంచిలి నియోజకవర్గాలలో ఉన్నటువంటి ప్రజలకు ఎక్కువ సౌకర్యాలు కల్పిస్తుంది కాబట్టి అక్కడ ఉన్నటువంటి పోస్టాఫీసులను అన్ని విధాల అభివృద్ధి చేయాలి అక్కడ పడైనా ఎమర్జన్సీ కేసు వచ్చినట్లయితే 60 మైళ్ళ దూరములో ఉన్న విశాఖపట్టణానికిగాని, 60 మైళ్ళ దూరములో ఉన్న కాకినాడకు గాని పరుగెత్తవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అందుచేత అక్కడ ఉన్నటువంటి తాలూకా హాస్పటలును లేడీ హాస్పటలును జంట్స్ హాస్పటలును రెండిటినీ మెర్జి చేసి ఒక 40 పడకలు గల హాస్పటలుగా మలచి అక్కడ ఒక బ్లడ్ బ్యాంకు లేబరేటరీ ఎక్స్‌రే ప్లాంటు కూడా నెలకొల్పడానికి అవకాశాలు ఉన్నాయి కాబట్టి అది మూడు తాలూకాలకు సంబంధించిన ప్రజలకు ఉన్న సమస్య కాబట్టి దీనిని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను.

డిగ్రీ కాలేజీ గురించి నేను చాలా సార్లు ప్రభుత్వానికి విన్నవించాను. సిక్స్ పాయింటు ఫార్ములాలో కూడా మనం ఉన్నత విద్యకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాము. వెనుక బడిన ప్రాంతంలో ఒక డిగ్రీ కాలేజి నెలకొల్పాలి అంటే ఈ నాడు ప్రభుత్వం వారు అనేక నిర్బంధాలను పెట్టారు. అందుచేత తుని తాలూకాలో ఉన్నటువంటి ఒక ఉన్నత పాఠశాలను ఒక జూనియర్ కాలేజీగా మలిచాము. ఆ ఉన్నత పాఠశాలను నెలకొల్పి 7వ సంవత్సరాలు అవుతుంది. అందులో మామూలుగా పాఠశాల విద్యార్థులకు జూనియర్ కాలేజి విద్యార్థులకు కూడా విద్య బోధించాలి అంటే అక్కడ సరిపోయిన ఎకామడేషన్ లేకపోవడంవల్ల షిఫ్టు సిస్టము మీద విద్యా విధానం జరుగుతోంది. దీని వల్ల పరిశోధనా సమయం అంతా పూర్తిగా దుర్వినియోగం అయిపోయింది. దీనిని దృష్టిలో పెట్టుకొని తప్పకుండా అక్కడ బిల్డింగు ఎకామడేషన్‌కి ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయాలని అని మనవి చేస్తున్నాను. అక్కడ ఒక డిగ్రీ కాలేజి ఉండడం ఎంతయినా అవసరం. ఎందుచేతనంటే మూడు తాలూకాలకు సంబంధించిన విద్యార్థులు అక్కడ చదువుకుంటున్నారు. స్టూడెంట్స్ ఆర్ ది బిల్డర్స్ ఆఫ్ నేషన్ అని మనం అంటాము. అందుచేత విద్యకు మనం ఎక్కువ ప్రాధాన్యతని

ఉండాలి. ప్రతి బ్యాక్ వర్డ్ తాలూకాలోను ఒక డిగ్రీ కాలేజి రావాలి. ముఖ్యంగా మా తుని తాలూకాలో వచ్చే బడ్జెటులో అయినా సరే తప్పకుండా డిగ్రీ కాలేజిని ఏర్పాటు చేయాలని నేను సవినయంగా మనవి చేసూ ఈ అవకాశం ఇచ్చినందుకు నా హృదయపూర్వక ధన్యవాదాలు చెబుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. వెంకటరత్నం (గుంటూర్-II)-అధ్యక్షా, మన ప్రభుత్వంవారు దాదాపు 891 కోట్లురూపాయలు కావాలని చెప్పిమనచేతులను అడిగారు గతంలో జరిగిన 18 సంవత్సరాల పాలనచూసినట్లయితే ఈ ప్రభుత్వానికి 891 కోట్ల రూపాయలు కాదుకదా 891 పైసలు కూడా అడిగేటటువంటి అర్హత లేదని నేను మనవి చేస్తున్నాను. మాకంటే అధికారము లేదు గాని లేకపోతే ఇది ఓట్ డౌన్ చేయవలసిన పరిస్థితి. ఈ 18 మాసాలలో జరిగినటువంటి పరిపాలనను ఏ పరిపాలన అనాలో మనం ఊహించలేము దానిని పేరిగాడి ప్రభుత్వం అనడం సబబుగా ఉంటుంది ఇంగ్లీషులో చెప్పాలంటే డామ్ డిక్ ప్రభుత్వం జరిగింది అంటే సరిపోతుంది గతంలో ఈ ప్రభుత్వానికి ఇచ్చిన డబ్బు చాల దుర్వినియోగం జరిగింది అట్లా జరిగింది కాబట్టి ఇక డబ్బు అడిగే అర్హత లేదని మనవి చేస్తున్నాను ఎట్లా దుర్వినియోగం చేశారు అనేదానికి ఒక చిన్న ఫార్స్ చెబితే సరిపోతుంది, మన రాకుమారుడు ఢిల్లీ నుంచి బయలుదేరి కొత్తగూడెం వచ్చిన సందర్భములో అక్కడ ఇంటర్ కాస్టు మేరేజస్ అని చేశారు దాదాపుగా 800, 400 వూర్లు మనిషికి ఒక వెయ్యి రూపాయలు కూడా ఇచ్చారు నాకు తెలిసిన సమాచారం ప్రకారం అవి ఇంటర్ కాస్టు మేరేజస్ కాదు అసలు మేరేజే కాదు రిజిస్ట్రేషన్ వర్కర్స్‌ని, అక్కడ ఉన్నటువంటి వర్కర్స్‌ని బ్రాతల్స్‌నిలో ఉన్నవాళ్ళు ఫారెన్ వుమెన్‌ని వీరందరినీ తీసుకువచ్చి వారిని జతగా చేసి జరిపారు. అక్కడ ఉన్న తాసిల్దారు, డిప్యూటీ కలెక్టర్లు గ్రామాలమీద పట్టణాలలోను వెదికి తీసుకు వచ్చి పెళ్ళిళ్ళు చేసి ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు ఇప్పించారు కమిషన్ మీదనే అనుకోండి ఇది అందరికీ తెలిసినదే. కొత్తగూడెంలో ఇది దుర్వినియోగం జరిగింది మొదటిసారి ఈ రాకుమారుడు మన రాష్ట్రం వచ్చినప్పుడు ఎయిర్ కండిషన్ కోచిలో గుంటూరుతీసుకువెళ్ళారు, ఎందుకు తీసుకువెళ్ళారు అని అడిగితే అప్పుడు ముఖ్యమంత్రిగారు చాల హిరాయిక్ గా సమాధానం చెప్పారు ఇది పార్టీ వ్యవహారం, పార్టీ ఖర్చులమీద తీసుకువెళ్ళాము అని చెప్పారు కాని అదే రాకుమారుడు కొత్తగూడెము వచ్చిన సందర్భంలోనూ, తాడేపల్లిగూడెం వెళ్ళిన సందర్భంలోనూ ఆ రాజకుమారుడు బ్రతకనటువంటి చెట్టుకు నీరు పోయడం ఆ నీరు పోసే కేన్ చీఫ్ మినిష్టరుగారు ఎత్తి పట్టుకోవడం మొదలైనవి మనం ఫొటోస్‌లో చూడడం జరిగింది

మన రంగారెడ్డిగారి మినిస్ట్రీలో సంజయగాంధీగారి సందర్శాన్ని ఒక రంగుల ఫిలిమ్ తయారు చేశారు ఆ రంగుల ఫిలిమ్‌కి అయినటువంటి ఖర్చు మరి ఏ పద్దు క్రింద జమ చేస్తారో దానికి ఉన్నటువంటి జస్టిఫికేషను ఏమిటో దానిని ఎట్లా లెక్క వేస్తారో మనకు ఎవరో అక్కరలేదో రంగారెడ్డిగారు స్వయంగా సమాధానం

సంలు వున్నట్లు, భార్య, ఇద్దరు పిల్లలు వున్నట్లు రికార్డు చేశారు. డాక్టరు రామసీతపైన దీని చర్య తీసుకొనలేరు ఎందువల్ల అంటే ఆమె మొన్న ఎన్నికల లో రఘురామయ్యగారికి వర్క్ చేసినది. ఆమె పైన చర్య తీసుకొంటే సంతో షిస్తాను హరిజనులపైన హెరాస్మెంట్ జరుగుతున్నది. స్పెషల్ సెల్ చేశామని చెబుతున్నారు నాకు వచ్చిన మెమో రాండమును మంత్రిగారికి పంపుతాము తెనాలి తాలూకాలో ఈ నాటికి హరిజనులను హింసిస్తున్నారు 100 మంది సంతకాలు పెట్టిన మెమోరండం కాపీ నాకు వచ్చింది. ముఖ్యమంత్రిగారికి కూడ కాపి పంపించారు దానిపైన చర్య తీసుకొనలేదు. గంటూరు స్పెషల్ కేసు. హాస్పిటల్‌లో వున్న పిల్లను ఎత్తుకు పోయారు అట్లాగే ఈ నెల 17 వ తేదీన బస్ స్టాండ్‌లో తల్లి ఒడినుంచి పిల్ల వాడిని దొంగతనము చేశారు. దీనిపైన చర్య తీసుకొనలేదు. ఆంధ్రా అండ్ ఆర్డరు మెయిన్ టెనెన్స్‌కి ఎన్నో కోట్లు ఖర్చు పెడుతున్నట్లు చెబుతున్నారు. ఇట్లా వుంది లా అండ్ ఆర్డరు. సిచ్యుయేషన్. ఎడ్యుకేషన్‌కి 50 కోట్లు ఇస్తున్నాం. కాంప్రెహెన్సివ్ ఎడ్యుకేషన్ బిల్లు ఈ సమావేశములో తీసుకురావలసివ అవసరం వుంది. నాన్ టీచింగ్ స్టాఫ్‌కి సెక్యూరిటీ ఆఫ్ సర్వీస్ వుండాలని ఆడిగారు. దానిని కన్సిడర్ చేయడము మొన్న దానికిగాను వారు స్ట్రయిక్ చేశారు, వాళ్ళకి ఏదో చెప్పారు దానిపైన వారు స్ట్రయిక్‌ని మానుకొన్నారు అనుకోండి. డి ఫ కలిసిన స్కేల్స్ యిస్తామని యిక్కడ చెప్పారు. ఇంతవరకు యివ్వలేదు నాగార్జున యూనివర్సిటీని కొత్తగా పెట్టారు. దానికి స్పెషల్ ఆఫీసర్‌గా శ్రీ శ్రీమన్నారాయణగారికి వేశారు ఆయన బిల్డింగ్స్ కన్‌స్ట్రక్షన్ స్టేజిలోనే లక్షల రూపాయలు తీసివేశారు. దానిపైన విచారణ జరుగుతూ వుండగా ముఖ్యమంత్రి గారు స్వయముగా ప్రాసి చీఫ్ ఇంజనీరు స్వయముగా ఎంక్వయిరీ చేయాలని ఎండార్స్ చేసి, ఒక ప్రక్కన ఎంక్వయిరీ జరుగుతూ వుండగా వారిని ఆ యూనివర్సిటీకి రిజిస్ట్రార్‌గా అపాయింట్ చేశారు. విక్టిమైజేషన్ గురించి చెప్పవలసినప్పుడు సత్యనారాయణ అనే ఆయన న్యాయం జరగలేదని కోర్టుకు వెడితే అయన రిజియన్‌కి సంబంధము లేకుండా ఆదిలాబాదుకు ట్రాన్స్‌ఫర్ చేశారు, ఫోర్‌మన్‌ని వర్క్ మాస్టర్ సూపరింటెండెంట్‌గా ప్రమోట్ చేశారు, రంగారెడ్డిగారికి రిప్రజెంటేషన్ పంపించారు. 2 సంవత్సరాలు అయినది. ఫైనాన్స్ డిపార్టుమెంట్ నుంచి క్లియరెన్స్ రాలేదు. మధ్యలో ఉద్యోగులు యిబ్బంది పడుతున్నారు. దాని వల్ల వాళ్ళకి జీతాలు రావడము లేదని మనవిచేస్తున్నాను. డెయిరీ డెవలప్‌మెంటు డిపార్టుమెంటుకి సంబంధించి ఒక విషయము మనవిచేస్తాను. ఈ డిపార్టుమెంటులో జరుగుతున్న కుంభకోణము శెలియక మంత్రిగారు ఈ శాఖకు వచ్చారేమో శెలియదు కాని వారు మనుషు పెట్టి పని చేస్తే తల తిరిగిపోయేంత కరప్షన్ వుంది. లంచగొండులకే దానిలో పెత్తనము వస్తున్నది. అందులో ఉన్న ఎంప్లాయీస్ 20 పేజీల పుస్తకాన్ని దానిలో జరుగుతున్న విషయాలను పేర్కొంటూ అచ్చువేశారు. ఆ పుస్తకాన్ని తెప్పించుకొని మంత్రిగారు విచారణ చేయించాలని కోరుతున్నాను. వాస్తవమైన విషయాలు వున్నాయి. హరిజనుల హౌస్ సైట్స్ విషయము. వానియోజక వర్గములో పేదిచర్ల లో హౌస్‌లెస్ వాళ్ళకు సైట్స్‌కి డి: యల్. డి. డి: పబ్లిష్ అయినది. అక్కడ ఏదో పరిస్థితి

పెట్టబోతున్నామని వారికి ఇంకొక చోట సైట్ యిస్తామని చెప్పారు. వారు రెండవసారి దరఖాస్తు చెట్టుకొంచే డి. యల్. డి. డి. పబ్లికేషన్ అయినది. స్థానికముగా వున్న మంత్రిగారు అక్కడ ఒక ప్రైవేటు డెయిరీకి శంకుస్థాపన చేశారు. మంత్రిగారు శంకుస్థాపన చేశారు ఇది కూడ యివ్వడ నికి వీలు లేదు. ఊరిబయటకు పోవాలంటున్నారు. ప్రభుత్వము ఈ విధంగా సహకరిస్తున్నది. ఈ విషయములో చేతనైతే మంత్రిగారు విచారణ చేయించండి. లేకపోతే చెప్పేది ఏమీ లేదని మనవిచేస్తున్నాను.

Sri Syed Hasan (Charminar) :— The Finance Minister has to face the music though most of the other Ministers are responsible for their misdeeds Sir, it would have been easy for him if the concered Ministers also were present to note the points raised by the members but it shows how scant respect they pay to the House that most of them are not seen throughout the day However I hope that the Finance Minister would hear and note the points raised by me 11-50 a.m.

Sir, I would start with courts, There is provision that some buildings should come up but so far no construction work has been started Since 1968 due to shortage of accommodation the Civil Courts 5, 6, 7 and 8 are located in tin sheds in temporary structures aud Judges and the staff could hardly move from one place to another, if all the lawyers, peons and staff stand in the court, it becomes difficult for others to move Similarly the Criminal Courts 4, 5 and 6 are in a dilapidated building exposed to sun and rain; one could hardly move abou. in those courts; for the lawyers and clients no chairs are provided for sitting I hope that the Finance Minister as a good administrator would look into these things If the Minister concerned is not bothered about this, it is the duty of the authorities who are conscious of these things to look into these points For under-trials a new building has been erected and no provision has been made for keeping the under-trials till such time they are called by court They are shoved at a particular place and they have to be there exposed to sun and rain It is the duty of the Government to treat them as innocent persons until such time they are convicted. But here in the administration we do not find such a thing.

Now all the time I was under the impression that the practice of sending an officer from one place to another in the city is confined to Police Department only. Some of the Police personnel are kept at a place till they retire But a lawyer had given me details as to how Magistrates and Assistant Civil Judges, etc. are kept in the city without being transferred. The Metropolitan Sessions Judge is continuing for the last 4 years as Metropolitan Sessions Judge and for over 13 years in the different capacities he is in the city As a rule a person should be transferred after 3 years. Then why this privilege is given to some persons A person may belong to the ruling class or ruling community but he is one of the persons working in the Department and

there should be no discrimination in such matters whether one belongs to to the ruling community or other community Again one Mr Y. Venkateswararao wo was earlier 3id Assistant Judge posted to the Criminal Court, with a small break, is continuing in the city for the last 9 years Similarly one Mr Gopalkrishnamurthy, Third City Magistrate was demoted after 3 years and sent to Guntur but again he returned as Railway Magistrate, later posted as Metropolitan Judge and he is continuning since a long time Similarly Mrs Sarawathi Devi and Mrs Jayalakshmi and so many others are there whose names I have got with me and I want to give the list. Why should these persons be privileged all the time This would naturally lead to corruption The parties should get an impression that they would get impartiality and justice in the court If these persons all the time continue like this, I am sure that no justic could be got by the people who go to the court. The Judges for Labour Tribunal, Anti-Corruption, etc. they are continuing for 4 to 5 years. The former Chief Justice who is the Chief Justice of Gujarat and his clique wanted to retain all these persons and that is why they are being continued He is no more here, I have got authentic record to show that former C hief Justice is the most corrupt person I have record to show what he had done against persons who had gone to him for seeking some assitance.

Such persons are in the high posts and even they are taken as Governors, when the Governors are removed. This is the important point to be investigated.

About the appointment of Public Prosecutors and Assistant Public Prosecutors this is an important point which you have to look into, selection should be made from among those lawyers who practie in the same Court Here unfortunately we are orphans, the Muslimes are orphans. the Telengana persons who have no capacity to approach, we approach the Ministers with begging bowls, no consideration is given to the Telengana persons and all A.P.Ps. and P.Ps. are all from Andhra. Similarly all the appointments of the Government Advocates and Pleaders and P.Ps. in the High Court are all political appointments and that has to go.

I would like to go to another point i. e,, about police. Mr Finance Minister, you are aware of the fact that corruption prevailed in the Police Department, especially after the Chief Minister has taken over He is the back-bone of the Police. His survival depended on the police. He is supporting them and he is retaining the office of the Chief Minister. In the Afjulgunj police station, Rs. 15000 they get per month. This matter can be investigated. The Finance Minister should look into this. He should order for an enquiry.

One or two instances I would like to give. One is about an excise case, lease of a car and payment of Rs 10,000 The Court had issued the orders The letter was given to the Sub-Inspector of Bolarum Police Station It was torn to pieces I will give the case No. and the date also. The Case No. is 16/77 from the 11 Metropolitan Magistrate and the letter was issued on 23rd March. Similarly, one Musaddilal Vishnu Mills, there is a fraud of Rs 18 lakhs out of which Rs 9 lakhs pertains to Andhra Bank He is staying in Rajasthan Police is aware of it. But they did not take any cognigance of it, and that person is not arrested because they are hand in glove The money is shared between them I repeated it but it had gone on deaf ear I request the Finance Minister to look into this Lingampalli Palace affairs. Those boys had been to the Step-Mother's area, they broke open the lock and they had deprived all the valuables which had been given as a gift to his wife by the Late Nawab of Masulipatnam and the three-year old child They are scot free because police are supporting them and in many places, they are taking drinks with the police and womanising also is there Therefore, police is not taking any action, against those culprits The second son of Nuwab of Musulipatnam, who happened to the son in law of Nawab Mozamjah, has complained that all his valuables in the palace were taken, he was looted and cheated and there were many cheating cases against him. Because he goes in an Imphala car and spends money like water, no action is taken against the culprict These things can be investigated by the C.I.D. or even by the D.C.P Law and Order I who is honest person and he would bring the correct facts.

Now about Doctors I have never seen indecent and communal person like the Health Minister Most communal person he is But where Andhras are concerned, because he is threatened with consequences, he bows his head on their shoes but not otherwise I will give instances One Dr Jaswantha Rao in the Gandhi Medical Hospital was transferred to Guntur or Visakhapatnam He said 'I won't go'. Our Minister for Municipal Administration, though lean, his voice is very strong, has said that That person should be retained here He bowed on the shoes, and said yes 12-00Noon

Sri A Ramachandran, Assistant Surgeon till this day, is continuing in the Osmania Hospital But he was transferred, 8 or 9 Ministers went, and asked "what is it you want to take him back or you want our resignation?" The Chief Minister ordered 'no' he should not be disturbed'. He is continuing. But who were disturbed, the orphans, the Muslims Dr Azam, Dr. Nayeem You are aware of Dr Nayeem. He is the best Thorasic Surgeon He was posted to the T B Hospital. He improved the condition of the Surgical units there. He was there for 9 months. One person from America has come. Because he had come, this

person was disturbed His mother is seriously ill and his childrens education problem was there Like that there were so many problems He had applied for leave. The same person who had come from America, inspite of Government's decision, Wanted to go back on visa. After two months he left Dr. Nayeem should have been given the same post. But they said no, Dr Nayeem should go to hell because he had not obeyed the orders But did this person who came from America and after two months left againt for America obey the orders ? This is a very serious matter, you have to see, Because you are aware of the capability of the persons, you must look into those cases where they are efficient and devoted their service They should not be treated like this But they are treated like this, because they are Muslims.

A famous Cardiologist Dr Hyder Khan had been deprived. Why ? Because he does not take the apparatus to take blood pressure to the Ministers every morning He is capable of his work and therefore, he does not go there. Those who go, they are the Professors in the Osmania Hospital. What is this discrimination ? You are threatening us that Jana Sangh will finish Muslims. What you are doing ? What your Government is doing ? All the time, this is a regular genocide.

About these roads and buildings. For the appointment of 29 Executive Engineers, 90 persons were called. Actually, you know, the practice, that 10 persons more would be called for selection. But here 90 persons were called because the 90th persons was a favourite of the Chief Engineer or somebody. Therefore, 90 persons were called and not a a single muslim was taken Are we having Jana Sangh Government ? You are accusing us that Janatha Party is Jan Sangh. Prove it, if it is not Jan Sangh, that you are friendly to Muslims Why this enimical attitude towards Muslims ?

The other point is a about the Auto Rickshaws and Taxis. Look at the Meters You go from here one kilo meter. One Taxi should show Rs. I and some other taxi would show Rs. 1-75 or Rs 2.00 No action is taken. Why ? Because it is a source of income. They are not to be disturbed. If this is the situation how can the Government claim that they should continue with this ?

About the Corporation. One Mr. Subbaraju, a close friend of Minister was given a contract and on his wishes the Chief Engineer has given award of Rs 70,000 and the case was referred to the Anticurruption Bureau and the Vigilence Commissioner has written much against that person. But the Minister said : 'No,' shelve it' because he is my friend Similarly one Prasada Rao who moves with

e Minister in his car, was given crores of rupees of work of anjira works. Venkateswerulu and Balaiah, two contractors of hot ixture process—Just to allot work to those fellows to the extent of s. 5 lakhs each—the work has been allotted With that amount ore than two hot mixture process machines could have been ought.

For Mr Sanjay Gandhi's programme, Rs 12 lakhs was spent n plantation of trees

In the Municipal Corporation also, it is a hoax Just because, s I told you, it is the special Officer who is in authority. Therefore, he is being continued He is inefficient, corrupt and he did ll wrong in the interests of the people and in the interests of all of s, but still he is being continued, Because he is a drum beater f the Chief Minister I hope these points would be looked into.

Lastly, a point which pertains to the Finance Minister.

Now that the emergency has gone, this vindictive attitude also hould go in your Information Department For the last three or our years, this Anti Corruption Weekly is not getting any advertisement Small Newspapers also met the Director. But the Director seems to be from that category of arrogant person. The Director refused. Since you are directly concerned, I hope you will look into it. I want some replies about the points I raised.

12 10.p.m.

శ్రీమతి ఎమ్. కమల—ఛైర్మన్, వైనాన్స్ మినిష్టరుగారు ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంటు బడ్జెటును బలపరుస్తూ కొన్ని సూచనలను మీ ద్వారా ప్రభుత్వానికి అందజేస్తున్నాను. ప్రభుత్వంవారు ఇచ్చిన పుస్తకంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు గురించి, శ్రీశైలం ప్రాజెక్టు గురించి ఇచ్చారు. నాగార్జునసాగర్ వల్ల నల్గొండకు కావలసిన నీటివసతి 16 లక్షల ఎకరాలు. కాని ఈ రోజున ఎడమ కాల్వ క్రింద 8 లక్షల ఎకరాలు మాత్రమే అవుతున్నది. శ్రీశైలం ప్రాజెక్టు ఎలక్ట్రిసిటి కోసమే కడుతున్నారు. కాని దాని నుంచి ఎలక్ట్రిసిటియే గాకుండా నీటి వసతి కూడా ఇవ్వడానికి అవకాశం ఉంది. ఈ విషయం ట్రిబ్యునల్‌లో కూడా రెయిజ్ అయింది. 150 డి. ఎమ్. సి. నీరు నల్గొండ, ఖమ్మం, వరంగల్, పశ్చిమగోదావరి జిల్లాలకు వెళ్ళడానికి అవకాశం ఉంది. శ్రీశైలానికి 885 టి. ఎమ్. సి.—ఫుల్ రిజర్వాయరు ఉంది. 800 అడుగుల క్రింద టన్నెల్ ద్వారా తే నల్గొండకు నీరు రావడానికి అవకాశం ఉంది. నల్లగొండ రావడానికి మొట్టమొదట ఎక్కడి నుండి యీ నీరు వస్తుంది? మొట్ట, మొదట దిండి ప్రాజెక్టు దగ్గర 90 మైళ్ళ దూరములో కట్ అవుతుంది, అవాల్యా, మూసి, మున్నేరు, పాలేర్లపైన యాక్విడెక్ట్ కడితే శ్రీశైలం నీరు డ్రాట్ పరియాస్‌కి

రావడానికి అవకాశం వుంది ప్లానింగు కమీషను వారికి యీ ప్లేసెస్ అన్ని డ్రాట్ ఎఫ్‌క్టెడ్ ఏరియాస్ క్రింద సూచించబడినవి. 17-6-1969 నాడు ప్లానింగు కమీషను డ్రాట్ ఏరియాస్ అని చెప్పింది టన్నల్ త్రవ్వితే ఖర్చు అవుతుందనుకుంటున్నారు ఉత్తర హిందుస్తానములో సత్లెజ్ బియాస్ కలప డానికి 54 మెళ్ల టన్నల్ త్రవ్వబడింది. ఆ రెండు కలపడం వల్ల నీరు రావడానికి అవకాశం కలిగింది దక్షణ దేశములో ఆ విధంగా టన్నల్ త్రవ్వడానికి అవకాశం లేదా ? 80 కోట్లు ఖర్చు అవుతుంది నాగార్జునసాగరుకు వంద కోట్లు అనుకుంటే 800 కోట్లు అవుతుంది 80 కోట్లు ఖర్చు పెట్టడానికి డబ్బు సమస్యనా ? యీ తోటి దేశాన్ని బాగు చేయడానికి పేదవారికి పైకి తీసుకరావడానికి మూడు నూ తాలు వున్నవి. తిండి, బట్ట, యిల్లు, యీ మూడు కల్పించాలి ఆర్థికంగా బాగుపడినవాడే ప్రబలకు అవి లభిస్తాయి ఆర్థికంగా బాగుపడాలంటే అలాంటి ప్రాజెక్టులు నిర్మించాలి. డిల్లీలో అలాంటి ప్రాజెక్టుల గురించి దఖీచాన వున్న పెద్దలు ప్రయత్నము చేయడం లేదా ? రాయలసీమలో 40 టి యం. సి. నీరు యివ్వడానికి సర్వే జరిగింది. తెలంగాణా ప్రాంతములోని 4 జిల్లాలకు నీరు శ్రీశైలం నుండి వస్తుంది గాబట్టి ఎందుకు దాని గురించి ఆలోచన చేయడం లేదు ? కరెంటు ఆలోచిస్తూ సాగు చేసుకోడానికి నీరు సరఫరాచేయాలనే దాని గురించి ప్రభుత్వం ప్రయత్నం ఎందుకు చేయడం లేదు ? నేను ఎన్నిక అయినప్పటినుండి పదే పదే శ్రీశైలం గురించి చెబుతూనే వున్నాను. కాని ప్రభుత్వానికి, మంత్రులకు, పెద్దలకు చెవిమీద పేనుపడినట్లు లేదు. పూర్తిగా ప్లాను తయారు చేయడం అయింది. దానిని మినిస్టరుగారికి సబ్మిట్ చేస్తాను. ఖరీఫ్ పంటకు ఆ నీరు యిస్తే 8.5 పర్సంటు, రబీ పంటకు 50 పర్సంటు రావడానికి అవకాశం ఉంది. టన్నల్ త్రవ్వితే ఎక్కువ ఖర్చు అవుతుందని ఆలోచించరాదు. డబ్బు ప్రధానం అంటే ప్రజలు దేశంలో వుండాలా ? ప్రజలు బాగుండేటు డబ్బు అదే వస్తుంది దానికి సంబంధించి నా వద్ద రిపోర్టు వుంది, ప్లాను వుంది. వెంటనే సర్వే చేయించాలని కోరుతున్నాను. సెంట్రల్ గవర్నమెంటుతో పోరాటం చేసి శ్రీశైలం ప్రాజెక్టు నీరు యిప్పించడానికి అవకాశం కల్పించాలి. ఇది ముఖ్యమైనటువంటి సమస్య. పోతే బేక్‌వర్డ్ క్లాసెస్ గురించి చెప్పాను. దేశానికి వెన్నెముకగా వున్నటువంటి బేక్‌వర్డ్‌క్లాసెస్ వారు 80 శాతం వున్నారు. వారికి కొంత డబ్బు కేటాయించారు వారి ఆర్థిక పరిస్థితిని బాగుపర్చాలని సైనాన్సియల్ కార్పొరేషనును పెట్టారు వారు కొంత పర్సంటు యిస్తే బ్యాంకులు కొంత యివ్వాలని వుంది. అయితే బ్యాంకులకు రేడియస్ 5 మైళ్ళు పెట్టారు అలాంటప్పుడు ఏ విధంగా సహాయం దొరుకుతుంది ? అప్పు తెచ్చుకోడానికి వెడితే 500 రూపాయలు దొరికితే 250 రూపాయలు ఖర్చు పెట్టవలసిన అవసరము వస్తుంది. ప్రభుత్వానికి ఒకటి మనవి చేస్తున్నాను. ఈ సైనాన్సియల్ కార్పొరేషన్ అన్ని బ్యాంకుల నుండి డబ్బు సుకొని, ఆ కార్పొరేషన్ అప్పు యిచ్చేట్లు చేయాలని మనవి చేస్తున్నాను. ఇక

పరిశ్రమలు చూస్తే పట్టణాలను అభివృద్ధి చేస్తున్నాం గ్రామాలలో, తాలూకాలలో కొన్ని సదుపాయాలున్నవి వాడపల్లిలో సిమెంటు ఫ్యాక్టరీ పెట్టుబడి వుండినది, అది ఎక్కడ వుంది ? ఏమి చేస్తున్నారు ? మరిచిపోయినారా ? ఇక్కడ ఎన్నో ఫ్యాక్టరీల విషయం చెప్పారు అంతేకాకుండా యిన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషను చుట్టు ప్రక్కల బిల్డింగ్సు కడుతున్నారు, గ్రామాలలో తాలూకాలలో యిండస్ట్రీస్‌ను ప్రపోజ్ చేశాము అయితే అధికారులు తమకు యిష్టం వచ్చిన మాటలు చెబుతారు, మంత్రులు ఆ మాటలు వింటారు, ల్యాండు రిఫార్మ్సు అని ల్యాండుఎసైన్ చేస్తున్నారు పట్టాలు కాగితాల మీదవుంటున్నవి పెద్ద పెద్ద భూస్వాములుప్రభుత్వ భూములను స్వాధీనము చేసుకొన్నారు. ఫలానా భూమి ఫలానా వారి చేతిలో వుందని, తహసిల్దారు, డిప్యూటి కలెక్టరు చెబితే, తరువాత ఏమి అయిందని అడిగితే మరిచిపోయామంటారు, లేకపోతే రేపు చూస్తాం అంటారు ప్రజలకు మేము ఏమి చెప్పుకోవాలి ? ఒక ప్రక్కనేమో ప్రభుత్వం యీ విధంగా యిస్తున్నదని చెప్పడం జరుగుతున్నది గ్రామాలలో వెళ్ళినప్పుడు ఏమి చెప్పాలి. మొన్న ఎలక్షన్ అనుభవం చెబుతాను, అమ్మా ఆరు నెలలు అయింది ఆ ల్యాండునుచూపించి, దానిని తీసుకోడానికి లేకుండా పోయింది, ఓట్లు ఎలా వేయాలమ్మా అని అడిగారు, అయినా ఏదో విధంగా నేషనల్ ఫిగరుగా వున్న ఇందిరాగాంధీ గారిని ఆవు దూడను చూపించి గెలిపించుకోడానికి అవకాశం కలిగింది ప్రత్యేకంగా వెనుకబడిన తరగతులవారి, హరిజనుల, గిరిజనులతో 41 సీట్సు మన ఆంధ్రదేశములో తీసుకరావడానికి అవకాశం కలిగింది. పెద్ద 12-20 p.m. లందరికి తెలుసు. పోతే 5వ పేజీలో ఒక ఆర్డినెన్సు జారీ చేశారని చెప్పారు, యీ రుచాల క్రింద హరిజనుల యినాము ల్యాండ్సు తీసుకొని వున్నారు, వాటిని కూడా యింక్లూడ్ చేస్తూ ఆర్డినెన్సును జారీ చేయవలసిందిగా కోరుతున్నాను. హరిజనులకు గిరిజనులకు యిండ్ల స్థలాలు యిస్తున్నారు. ఊరు బయట రెండు మైళ్ళ దూరములో యిస్తున్నారు. అలాంటప్పుడు మహాత్మా గాంధీగారు కన్న కలలు ఎప్పుడు ఫలిస్తాయో. యీ దేశములో, అర్థం కావడంలేదు, ఎదుర్కుంటున్న కష్టాలు, సమస్యలు ఎలా చెప్పాలో తెలియడం లేదు, తన కన్నును తన వేలుతోనే పొడుచుకుని గ్రుడ్డివారు కావలసివస్తుందనే బాధ కలుగుతున్నది. చేసినప్పుడే చెప్పాలి ఏదైనా. చెప్పి చేయకుండ వుంటే బాగుండదు, ఇక లంచగొండితనము విషయం కరంటు బావి విషయం వచ్చినప్పుడు, మేము అంతా మంత్రుల చుట్టూ తిరిగీ సాంక్షన్ చేయించి గ్రామానికి యిస్తే. ప్రభుత్యోగులు 450 రూపాయలు యిస్తేగాని కరంటు యివ్వమంటారు. ఈ లంచగొండితనము ఎలా ఆపాలి ? మంత్రులు ఐ ఎ. ఎస్ ఆఫీసర్సు చెప్పిందే సత్యమని నమ్ముతారు, ఒక నియోజకవర్గములోని ఎం ఎల్. ఎ ప్రజల కష్టాల గురించి చెబితే విన్పించుకోరు పెద్దలు. ఒక విషయం చెబుతాను హరిజనులకు ఎల్. ఐ. సి. నుండి లోన్సు తీసుకొని యిండ్లు కట్టించాము. అందులో 50 పర్సంటు తిన్నారు. 1800 రూపాయలలో 800 తిన్న తరువాత వేయి రూపాయలలో ఏమి యిల్లు అవుతుంది. నాన్ అఫిషియల్ మెంబర్సు వున్నారు, ప్లాను విషయములో వారు చెప్పింది అమలు చేస్తారా ? ఆఫీసర్లు ప్లాను వేసింది మంత్రులు ఆమోదిం

చేస్తున్నారు. ఎప్పుడైనా జిల్లాలకు వెళ్లినప్పుడు, మంత్రుల కంటె కూడా, ఆఫీసర్లు చూస్తాం, చేస్తాం, అంటున్నారు, యిది ఎంత కాలం నిలబడుతుంది? యీ దేశాన్ని బాగుపరుస్తున్నాం, అయితే ప్రభుత్వానికి ఒకటి మనవి చేయదలచుకున్నాను ఎం. ఎల్. ఏ లు ఆఫీసర్ల వద్దకు వెళ్లినప్పుడు వారు చెప్పిన మాటను విని చేసే పంధాలో లేరు, అది చేయించాలని ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఏ విషయం వచ్చినప్పటికి మమ్ములను అందులో యింక్లూడ్ చేసి పనులు చేయిస్తే బాగుంటుంది.

ముఖ్యంగా ఇంకొక మాట చెబుతాను. స్త్రీల గురించి ఈ బడ్జెటులో ఎక్కడా ఒక మాట కూడా చెప్పలేదు ఆ స్త్రీలు చాలా వెనుకబడి ఉన్నారని కూడా ఒక్క మాట చెప్పలేదు పోయిన సంవత్సరం కూడా స్త్రీల నిమిత్తం ఏమీ కేటాయించలేదు ఈ సంవత్సరం కూడా ఏమి కేటాయించలేదు. కాబట్టి స్త్రీలకు ప్రత్యేకంగా కొంత డబ్బు కేటాయించాలని కోరుతున్నాను ఇక సన్నకారులకు ఉన్న ఇబ్బందులను గురించి ఒక్క మాట కూడా చెప్పలేదు ఉద్యోగస్థులకు అయితే ఖర్చు పెట్టగలుగుచున్నాము కాని 20 కూడా రైతుల మీద ఖర్చు పెట్టలేకపోతున్నాము. దేశంలో వాగు ఏన్ని కష్టాలకు తల ఒగ్గి పంటలు పండిస్తున్నారు. అటువంటి వారిని గురించి ఇందులో చెప్పకపోవడం చాలా విచారకరం. సరైన సహాయం ప్రజలకు చేయాలని కోరుతూ తమరు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీమతి డి. భానుతిలకం :— అధ్యక్షా, గౌరవనీయులైన ఆర్థిక శాఖా మాత్యులు ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అక్కౌంటు బడ్జెటును బలపరుస్తూ కొన్ని విషయాలు తమ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ముఖ్యంగా మన రాష్ట్రంలో ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో చాలా ముందంజ వేసాము. ఇండ్లస్థలాలు ఇవ్వడంలో అన్ని కులాల వారికి ప్రాతినిధ్యం ఇస్తామని ముఖ్య మంత్రిగారు చెప్పారు. చాలా సంతోషం. కాని దానికి సరిపడు నిధులు ఈ బడ్జెటులో కేటాయించలేదు. మొన్న జరిగిన ఎన్నికలలో ప్రజల ముందుకు వెళ్లినప్పుడు ఒక ప్రశ్న వేయడం జరిగింది. హరిజనులలోనే కాకుండా అన్ని కులాలలోను పేద వారు ఉన్నారు, వారికి కూడా న్యాయం చేకూర్చాలని కోరడం జరిగింది. అదే విధంగా పేద ప్రజలందరికీ న్యాయం చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని మనవిచేస్తున్నాను అందుకు మరికొంత ఎక్కువ నిధులు కేటాయించి అన్ని కులాలవారికి ఇళ్లస్థలాలు కేటాయించాలని కోరుతున్నాను. ఇండ్లస్థలాలు ఇచ్చే విషయంలో ప్రభుత్వం కొంత యోచించాలి. ఆయా గ్రామాలలో ఇళ్ల స్థలాలకు అనుకూలమైన దేవాలయ భూములు ఎన్నో ఉన్నాయి. కాబట్టి మొట్ట మొదట అవి తీసుకొని తరువాత రైతుల దగ్గర నుంచి తీసుకుని ప్రజలకు ఇస్తే బాగుంటుందని సూచిస్తున్నాను. రైతులనుంచి తీసుకున్నటువంటి భూమికి ఇవ్వవలసిన కాంపెన్సేషను అంతా ఒకేసారి ఇచ్చే యోచన ప్రభుత్వం చేస్తే బాగుంటుందని మనవిచేసున్నాను. ఈ నష్టపరిహారం 5 సంవత్సరాలలో ఇస్తాము

అంచే పర్తి రైతు బాధ పడుతున్నాడు ఒకేసారి ఆ నష్టపరిహారం ఇస్తే ఆడపిల్లల పెళ్లిళ్లు చేసుకోవడానికి, వ్యాపారం చేసుకోవడానికి బాగుంటుంది. అందుచేత ప్రభుత్వం ఆ రైతుకు ఇచ్చే నష్టపరిహారాన్ని ఒకేసారి ఇస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను అలాగ ఇచ్చుటకు ప్రభుత్వం దగ్గర డబ్బు లేదని అంటున్నారు అందుచేత ఉన్న డబ్బుకు మాత్రమే భూమిని ఎంక్వయిర్ చేసి ఆ డబ్బును ఒకేసారి రైతుకు ముట్టచెబితే బాగుంటుందని మనవిచేస్తున్నాను. నా నియోజక వర్గంలో లంకలో నివసించే ప్రజానీకం చాలామంది ఉన్నారు. వారికి ఇళ్లస్థలాలు ఇవ్వడం జరగలేదు, అచ్చట అన్ని కులాలవారు ఉన్నారు వారికి కూడా మనం రక్షణ కల్పించవలసి ఉంది. ఈ విషయంలో నేను ముఖ్యమంత్రి గారికి అనేక సార్లు రిప్రజంటేషన్లు ఇచ్చాను. కాని చర్యలేమీ తీసుకోలేదు. కాబట్టి లంకలలో ఉన్న పేద ప్రజానీకానికి కూడా ఆ సౌకర్యం కల్పించాలని కోరుతున్నాను. ఇక రోడ్ల విషయం చెప్పవలసి ఉంది. ముఖ్యంగా మా సెంట్రల్ డెల్టా ఏరియాలోని రోడ్లు ఎంతో అధ్వాన్నంగా ఉన్నాయి. ఈ విషయం ఆర్.టి.సి వారికి బాగా తెలుస్తుంది. అచ్చట ఏ బస్ వేసినా రెండు మాసాలలో పాడైపోతున్నాయి. కనుక అచ్చట రోడ్లు బాగు చేయించుటకు తగు చర్యలు వెంటనే తీసుకోవాలని మనవి చేస్తున్నాను. కొత్తపేట – ముక్తేశ్వరం రోడ్డు విషయంలో నేను చాలాసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వచ్చాను. దానికి బడ్జెటులో కొంత పోగ్రెసును కల్పించాలని కోరుతున్నాను. తరువాత కమర్షియల్ టాక్సెస్ గురించి ఒకమాట చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉంది ఒకే నెలలో 3 గాలి వానలు రావడం–ఎంతో నష్టానికి గురి కావడం అందరికీ తెలిసిన విషయమే. ఆయా ప్రాంతాలకు జిల్లా కలెక్టరు గారు వెళ్లి చూసి కొన్ని పంటలు పోలేదని చెబుతున్నారు. అది వాస్తవమైన విషయం కాదని, మొత్తం పంటలన్నీ పోయాయని మనవిచేస్తూ ఈ సంవత్సరం కమర్షియల్ టాక్సెస్‌ను వసూలు చేయకుండా ఆపుదల చేయించాలని మనవిచేస్తున్నాను. మా కొత్తపేటలో జూనియర్ కాలేజీ ఉంది. దానిని డిగ్రీ లెవెల్ వరకు అప్‌గ్రేడ్ చేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

(Mr Speaker in the Chair)

Sri Ch Parasurama Naidu:—Mr. Speaker, Sir before I speak on one major matter, I want to draw the attention of the hon, Finance Minister to one aspect of our district. It has been stated both in the Governor's address as also in the Budget Speech of the Finance Minister that Srikakulam and Visakhapatnam districts have also affected by prolonged drought conditions, prolonged failure of rains, etc. But what have you done. Sir? You cannot name even one action that has 12.30 p.m.

been taken in order to relieve the ryots from their hardships I was the person who led a deputation to the Chief Minister to draw his attention to the fact that the conditions are serious The crops have affected so much and even the ryots are not having enough food to eat Today, we are suffering for want of fresh water. There is no work for labour. The labour are suffering. These are facts of our district It is stated in the budget speech that somany fair price shops have been opened, etc It is high time that relief measures should be undertaken and fair price shops opened I request that repairs should be made to the tanks as most of them are out of order They have been neglected badly Restoration of those tanks is taking place at the rate of 4or5 in a Samithi. At that rate it takes about 50 years for the restoration

I bring to your notice another aspect of the matter There is a Commercial Crops Enactment There cannot be a worse Enactment than this When the Enactment is made you will be simply handing over the ryots to the village karnam Corruption is taking place These people are at the mercy of village karnam If half-an acre of commercial crop is raised it becomes five acres If five acres is raised it becomes more That is their discretion If it is raised to-day the taxation comes one year later I think this is an Act of not merely oppression but strangulation of the ryot If he protests he is justified We are spending hundreds of crores of rupees by way of raising taxation. There is a general complaint that there is heavy taxation, You cannot have taxation without commensurate benefits to the community: on the other hand we have a top heavy administration. We have a budget, most of which is absorbed by way of salaries and very little is left by way of benefits to the community It has been pointed out in season and out of season and very many times, This top administration is getting much more heavier. No attempt has been done and no measure has been instituted for remedying this top heavy administration. This is linked up with another thing There should be a national policy of ceilings on salaries, incomes. The dumb village agriculturist is limited with ten acres and much less. Very few persons have ten acres. You have not only limited the income of the agriculturist who is the foundation of our society but also his property. It has been propounded with greatest trumpting as a revolutionery act of Congressn This is very well known as 'Neti birakaya' Much is said about socialism. Mr. Bapineedu can be socialist, the prince of Baroda can be a socialist, the prince of Gwaliar can be a socialist. When they are on the other side they become reactionaries and fascists. This is the socialist test that you have Nobody is going to deceived to-day by utterances of mantras of socialism. People have been fooled for some time but they will be no more folled and certainly the retort will be given. What I say is that you have a duty to place ceilings on the urban incomes and on the salaries of the Government servants. Taxation is paid by

the poorer strata of society who are at the semi-starvation level Their standard of living is despicable This is a sacred money and it should be utilised for the purpose of the benefits of the largest section of the community, on the other hand what is happening? 70% of the budget is going towards salaries The lowest of the Government servent is getting Rs 250/- per month Then what is the standard of income of the agriculturist and the labourer and the wage earner and the industrial kalasi? The standard of income of the primary citizen should be our measure It is the measure of justice, it is the measure of equity We cannot have in asocialist society which you are claiming to establish, to have incomes that will enable them to roll in luxury There is an index of living and that has to be brought into effect That will apply not merely to ordinary citizens but to others When that is so why should the Government salaries be upto an extent of Rs 3000 or Rs. 4,000. The Government servant is the first man who shall be brought to order, brought to accept the socialist order Ofcourse, there may be any amount of private income, but the emoluments which you are giving heavily should be stopped There is the urban income What have you done to that? You have failed miserbly When you have failed, you have no right to occupy the treasury benches That is a primary test of your inability translating into practice what you have professed to do, You have simply laid ceilings upon urban house sites and nothing more than that. Is it not an expression of your failure This House has passed a resolution for nationalisation of sugar industry The Government has accepted and they have recommended it to the Central Government If the Central Government has not done it, it is within the power of the State Government You have not done it, on the other hand you are tinkering with the sugar industry Thank you.

12-40.p.m.

(శ్రీ సి. హెచ్. కాశయ్య (పాల్వంచ) —అధ్యక్షా, ఆర్థిక రంగములో ఇంకా అనేక రంగాలలో మన రాష్ట్రము ప్రగతి పథములో ముందుకు పోతున్న మాట వాస్తవము. కాని పీపుల్స్ ఇన్వాల్ మెంటు, పబ్లిక్ రిప్రజెంటేటివ్స్ ఇన్వాల్వ్ మెంటుకు సంబంధించిన వాటిలో మాత్రము ప్రజల యొక్క మద్దతు లభించడం లేదు. ముఖ్యంగా మన రాష్ట్రములో మూడు సంవత్సరాలుగా చూసినట్లయితే జిల్లాలలో కలక్టర్లు ఏకపాత్రాభినయం చేస్తున్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగారి ఏకపాత్రాభినయం జరుగుతూ ఉంది. కాబట్టి ఈ ఏకపాత్రాభినయాలు జరుగుతున్నటువంటి వాటి పట్ల ప్రజలకు ఆశక్తి లేకపోవడం మనము స్పష్టంగా చూస్తున్నాము. మనము కోట్ల రూపాయలు గత సంవత్సరము ఖర్చు పెట్టిన దానిలో నేను చూస్తున్న ప్రకారం, మనకు వినపడుతున్న విషయాల ప్రకారం ఇందులో కేవలం 45 శాతము మాత్రము ప్రజలకు వాస్తవంగా వినియోగపడుతూ ఉంది. మొత్తము కేటాయిస్తున్న బడ్జెటులో జరిగిన ఖర్చును చూస్తే ఇందులో 15 శాతం పొలిటికల్ ఫండు క్రింద పోతూ ఉంది. 20 శాతం దానికి సంబంధించినటువంటి ఆఫీసర్లకు క్రింది నుంచి పైదాకా భాగాలు పంచు

కోవడంలో పోతూ ఉంది. ఇంకొక 15 శాతం ఏజన్సీలు, కంట్రాక్టర్ల లాభాల కోసం తీసుకున్నటువంటి పరిస్థితుల్లో తక్కిన 45 శాతం మాత్రమే వినియోగ పడుతోందని చెపుతూ ఆర్థిక మంత్రిగారిని తగిన చర్యలు తీసుకోమని కోరుతున్నాను. ముఖ్యంగా మన రాష్ట్రంలో ఉన్న పబ్లిక్ అండర్ టేకింగ్సులో జరుగుతున్న ఖర్చును గురించి అనేక మార్లు నేను సావధానముగా చెప్పిఉన్నాను. వీటి మీద పర్యవేక్షణకు గాని మంత్రిగారికి గాని ఎటువంటి కంట్రోలు లేకుండా వీరు చాలా నిస్సహాయ స్థితిలో ఉన్నారని మనవి చేస్తున్నాను. ముఖ్యముగా సింగరేణి కోలరీస్ కంపెనీ 11 శాతం ఉత్పత్తి పెంచినా 7 కోట్ల రూపాయలు లాభము చూపించినా ఈ నాటి వరకు కార్మికులకు బోనస్ ఇవ్వలేదు. కనీసం ఎలక్ట్రిసిటీ బోర్డు వంటి పబ్లిక్ అండర్ టేకింగ్సు 4 శాతం ఎక్స్‌గ్రేషియా ఇచ్చినా ఈ కోలరీస్ వారు బోనస్ ఇవ్వలేదు. అంతేకాకుండా ఈ కోలరీస్ మేనేజింగు డైరక్టరు శ్రీ బి. యస్. రామన్‌గారు చేస్తున్నటువంటి దౌర్జన్య పూరితమైన చర్యల వల్ల కార్మికులు విపరీతమైన నిరసన తెలియచేస్తున్నారు.మీరు పత్రికలు చూశారు. 12 వేల మంది కార్మికులు రామగుండములో సమ్మె చేయడం జరిగింది. కొత్తగూడెం, రామగుండంలలో అయన పోలింగు బూతులకు వెళ్ళడం వల్ల కార్మికులు తిరుగుబాటు చేసినందున 20 మంది కార్మికులను రామగుండము, ఇతర జిల్లాలకు వారిని ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. ఈ దౌర్జన్య చర్యలను నేను ముఖ్యంగా రాష్ట్ర ఆర్థిక మంత్రిగారిని ఇప్పటికైనా ఆకేషన్‌కి రెయిజ్ అయ్యి నివారించవలసినదిగా కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారికి రామన్‌గారికి ఉన్న స్నేహాన్ని తమరు దృష్టిలో పెట్టుకోవద్దని నేను ఆర్థిక మంత్రిగారికి మనవి చేస్తున్నాను. కార్మికుల బాధను, రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని తమరు ముఖ్యమంత్రిగారికి సలహా యిచ్చి, వెంటనే తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని కూడా మనవి చేస్తున్నాను. నేను సవినయంగా అధ్యక్షుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే ఇప్పుడు రాష్ట్రములో ఉన్న ఏకపాత్రాభినయాన్ని —రాష్ట్రములో ముఖ్యమంత్రిగారి, జిల్లాలో కలక్టర్ల ఏకపాత్రాభినయాన్ని —నిలు పుదల చేస్తేనే ఈ అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు పాల్గొనటానికి ఇవి ఇంకా ముందుకు పోవడానికి అవకాశం ఉంటుందని మనవి చేస్తూ ఈ అవకాశం నాకు కల్గించినందుకు నేను అధ్యక్షులవారికి ధన్యవాదాలు చెప్పుకుంటున్నాను.

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ) —ఇప్పుడు సుమారు 888.07 కోట్ల రూపాయలు బడ్జెటు ఆమోదించాలని ప్రభుత్వమువారు ఈ శాసన సభలో ప్రవేశ పెట్టారు. అందులో ఖర్చుల క్రింద 891 కోట్ల రూపాయలు వివిధ పద్దుల క్రింద ఈ 4 నెలలకు ఆమోదించాలని కూడా పెట్టారు. మరి ఈ సందర్భములో ప్రభుత్వము శాసనసభ్యుల యొక్క అభిప్రాయాలు తెల్సుకోవాలన్నట్లయితే కొద్ది రోజులు గడువు ఇచ్చి చర్చలకు అవకాశం ఇవ్వవలసింది. కాని అదీ కాకుండా ఇప్పుడు పరిస్థితులు చాలా విడ్డూరంగా ఉన్నాయి. కేంద్రములో ఒక ప్రభుత్వము, రాష్ట్రంలో ప్రతిపక్షానికి సంబంధించని ప్రభుత్వము అధికారంలో ఉన్నవి. ఈ పరిస్థితులలో ఈ ఆర్థిక వ్యవహారాలు ఎలాగుంటాయో మనము చెప్పలేము,

ఈ సమావేశములో ఈ ఓట్-ఆన్-అకౌంట్ చర్చకు తగినటువంటి అవకాశాన్ని ప్రభుత్వము కల్పించలేనందుకు నేను చాలా చింతిస్తున్నాను ఇది అస్థిరత్వము స్థిరత్వము లేని వ్యవహారము క్రింద ఉంది ఇక ఇందులో లెక్కలు చూస్తూంటే ఇవి గారడి లెక్కలుగా తయారైనవి. మూడు సంవత్సరాలు తీసుకొని చూసే 1975-76లో ఆదాయములో మిగులు ఉంటుందని మనము అంచనా వేశాము ఎక్కౌంట్స్ బట్టి మనము వేసినటువంటి అంచనా ప్రకారము 57 కోట్ల రూపాయలు మిగులు ఉంటుందని అంచనా వేసిన తరువాతనే ఇప్పుడు మిగులు 147.14 కోట్ల రూపాయలు ఉందని చెప్పారు. ఇది కూడా కేవలము పన్నుల వసూళ్ళ వల్ల వచ్చింది అంటున్నారు కేంద్రప్రభుత్వము కూడా పన్నులలో కొంత భాగం ఎక్కువ కావటం వల్లనూ జరిగిందని కూడా అంటున్నారు ఇక 1975-76 చివరకు వచ్చేటప్పటికి 29.11 కోట్ల రూపాయలు లోటుతో ముగిసింది అన్నట్లు యితే ఏమిటి ఈ వ్యవహారమని నే, అడుగుతున్నాను ఇది సామాన్య మానవుడు అర్థము చేసుకోగలడా ? నాకు తెలుసు ఈ ఖర్చు ఈ వ్యవహారము ఇలాగే ఉంటుందని అందుచేత ఏమిటంటే ఇది సైనాన్సియల్ ఎడ్మినిస్ట్రేషన్ లెక్కలు ఇక తరుగు ఉండదని అనడంలేదు - ని మిగులు వచ్చిన మీదట ఈ మిగులు ఏ ఏ కార్యక్రమాలకు వినియోగించింది, ఆ వివరణలు లేవా ? దీనిని ఒక చాకచక్య పద్ధు క్రింద పాలవేయడమేనా ? ఇప్పుడు ఈ 888 కోట్ల రూపాయలు మేరకు ఉన్నదానిలో కార్యక్రమములు ఏమిటి అన్న వివరణ లేదు ఖర్చు లెక్క లేకుండా వేయడం ఆ తరువాత ఆమోదముద్ర పొందడము జరుగుతూ వచ్చింది. ఇక 1976-77 వ్యవహారం తీసుకుంటే కూడా రెవెన్యూ అంచనాలను బట్టి మిగులు 48.48 కోట్ల రూపాయలు అని అంటున్నారు ఇప్పుడు ఈ మిగులు వచ్చిన వాటికి చివరకి సుమారు 49 కోట్ల రూపాయలు లోటు ఉండవలసిందని కాని ఇప్పుడు ఒక కోటిరూపాయలు మిగులు ఉంటుంది అంటే ఈ వ్యవహారము అంతా ఏమిటని నేను అడుగుతున్నాను ప్రజల వద్దనుంచి వసూలు చేసినటువంటి ఈ డబ్బును ఖర్చుపెడుతున్నాము. ఈ డబ్బు ఏ ఏ వర్గాలనుంచి వసూలు చేశారో- కార్మికులు, రైతులు, వివిధ వర్గాలు - ఆ వర్గాలకు ఏమి చేశారన్న స్పష్టమైన వివరణ లేదు అది ఉండాలి ప్రజలకు కావలసిన కార్యక్రమాల గురించి తమ నియోజక వర్గాలలో ఫలానా కార్యక్రమాలు అమలు జరగాలి అని ప్రజా ప్రతినిధులు చెప్పిన కార్యక్రమాలు అమలు జరపాలి ఈ కార్యక్రమాలను సున్నితంగా చర్చించడం జరగాలి కనుక బలహీన వర్గాలు, మధ్యతరగతివారు, లోయర్ క్లాసు వీరందరికి చేస్తున్నది యేమిటి ? ఈ నాడు వారు స్వల్ప ఆదాయముతో సగటున నెలకు 80 రూపాయలతో ఏ విధముగా మనిషి బతుకగలడు.

కేంద్రములో వివిధ పార్టీలతో కూడిన సమిష్టి ప్రభుత్వం ఇప్పుడు ఏర్పడింది. ఇక్కడ కేవలము తమ రాజకీయ విధానాలు, అవకాశవాదము, స్వార్థము విలయ తాండవముచేస్తూ ఉన్న వాతావరణంలో పౌరునియొక్క జీవితము దుర్భరంగా తయారైంది. ఈ లెక్కలనుబట్టిచూచినట్లయితే ఈ 888 కోట్ల రూపాయలు బడ్జెట్ ఖర్చు చేసినప్పటికి కూడా ఆ మనిషికి జీవించడం అసాధ్యమౌతుంది కాబట్టి సరిఅయిన

దృక్పథముతో ఈ రాష్ట్రములో ఒక్క పార్టీ కాకుండా ఒక ఉమ్మడి, ఒక నిధ మైన యునైటెడ్ ఫ్రంట్ గవర్నమెంటు క్రింద సమర్థులైన వారు కూర్చొని వ్యవహరిస్తే బాగుంటుంది కనుక దీన్ని చాలా దూరదృష్టితో వ్యవహరించమని నేను కోరుతున్నాను అలాగే నాకు ప్రభుత్వములో చేరాలన్న ఉద్దేశము లేదు. ప్రతిపక్షములో ఉండడం అవసరం కనుక దూరదృష్టితో వ్యవహరిస్తే తప్ప ఈనాడు ఈ ప్రజానీకాన్ని చైతన్యవంతముతో, నూతన విధానాన్ని పర్వరచి, నిష్పృహలను పోగొట్టవలసిన పరిస్థితి ఉందని చెపుతున్నాను ఈ నాడు ఈ 688 కోట్ల రూపాయల ఆమోదము అగ్నప్పుడు ఈ డబ్బు ప్రజల యొక్క రక్త మాంసాలు చీల్చి సంపాదించిందని దూరదృష్టితో వ్యవహరించమని నేను కోరుతున్నాను

12-50 p.m.

శ్రీ వి. శ్రీకృష్ణ :— అధ్యక్షా, మన రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆర్థిక శాఖామాత్యులు వోట్ ఆన్ ఎకౌంట్ ప్రవేశపెట్టారు. రెగ్యులర్ బడ్జెట్ ప్రవేశపెట్టేటప్పటికి, కేబినెట్‌లో మరొక పార్టీకి సంబంధించిన ప్రభుత్వం ఏర్పడి ఉన్నది కాబట్టి దాని ఫైనాన్షియల్ పాలసీస్ అన్నీ బైటికి వస్తాయి. మన బడ్జెట్ తరహా ఎట్లా ఉంటుందో అప్పుడు చూసుకోవచ్చు. అది ఎన్నికల ప్రణాళిక బట్టి. వారు తీసుకొనే వైఖరి బట్టి వస్తుంది. గోల్డెన్ ఆఫ్ సోషల్ జస్టిస్ అనేది మన బడ్జెట్ యొక్క లక్ష్యంగా యిప్పుడు యిక్కడ అధికారంలో ఉన్న పార్టీ తోడ ప్రకటించింది ఆర్థిక శాఖామాత్యులు యిచ్చిన దానిలో గోల్డెన్ వున్నది అని చెప్పినా అవాస్తవమే. రాష్ట్రంలో లేదు అని చెప్పినా అవాస్తవమే. గోల్డెన్ ఎంత ఉన్నది అనేది లేదు. డిస్ప్యూటబుల్ పాయింట్. బడ్జెట్‌లో యిచ్చే ఫిగర్స్ అంతకన్న డిస్ప్లీజింట్‌గా ఉంటాయి. సోషల్ జస్టిస్ అనేది ఫార్స్. ఇళ్లస్థలాలు యిచ్చామా లేదా ? మొత్తం మీద అంచనాలు అటంతా ఒక ఫార్స్ క్రింద తయారైంది. ఈ గోల్డెన్ అంతా కాన్‌సెన్‌ట్రేట్ అయి కొంతమంది చేతులలోకి పోతోంది. సామాన్యులు అనుభవించడం లేదనేది వాస్తవం. కారణం ఏమంటే స్ట్రక్చరల్ చేంజెస్ లేవు. ఎన్ని బడ్జెట్ కేటాయింపులు చేసినప్పటికి స్ట్రక్చరల్ చేంజెస్ లేకుంటే మాత్రం గోల్డెన్ యొక్క ఫలితాలు సామాన్యుడికి పోవు అనేది స్పష్టంగా గుర్తు పెట్టుకోవాలి. లివింగ్ స్టాండర్డ్స్ ఆఫ్ ది పీపుల్ ఎట్లా ఉన్నాయో చెప్పాలి అంటే Percentage లో people below poverty line during 1961-62 was 37% In 1971-72 it was more than 50% and now it came up to 60% బాక్‌లాగ్ ఆఫ్ అనెంప్లాయిమెంట్ ఫస్ట్ ప్లాన్ పారంభం అయ్యేనాటికి మూడు మిలియన్స్ ఉంటే 74-75కి నాటికి 20 మిలియన్స్‌కు పెరిగింది. గవర్నమెంట్ లెక్కల ప్రకారం More than 2/3rd rural working class have fallen into debts ఇవి రియాలిటీస్. ఈ రియాలిటీస్‌లో మన రాష్ట్రం భాగం. దీనివల్ల ఇన్ కాలిక్యులేటెడ్ గా జరిగేది ఏమిటి Under utilisation of installed capacity of the industries. Mill after mill have fallen sick. again retrenchment, unemployment,

పైకి ఎన్ని చెప్పినా అది మార్చకుండా ఈ ప్రాబ్లెమ్‌ను సాల్వ్ చేయడం అసాధ్యమైన విషయం అని మనవి చేస్తున్నాను.

Annual working per capita income is varying between 7 and 2 1% at constant prices
ఒక రైటర్ వ్రాశాడు.

Greed without rains,
Profits without production
Wealth without tax
Authority without taxability
Definance without punishment,
Power without responsibility, have become the order of the day.

ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని మన రాష్ట్రం యొక్క ఎకానమిని కూడ balanced growth bet been various sectors ఆలోచించి మన బడ్జెట్‌ను రూపొందించుకోవాలని మనవి చేస్తున్నాను

స్టీల్ ప్లాంట్ గురించి గవర్నర్స్ అడ్రస్‌లో లేదు బడ్జెట్ స్పీచ్‌లో లేదు. ముఖ్యమంత్రి గారి రిప్లయిలో చెప్పారు ఇప్పటికి 1600 కోట్ల రూపాయలకు పెరిగింది 600, 700 కోట్ల నుంచి. అది పూర్తి అయ్యేప్పటికి రెండు వేల కోట్లకు పోతుందో, యింకా పెరుగుతుందో ఎప్పటికైనా పస్తుంతని చెప్పగలిగినటువంటి ధైర్యం యున్నదా ? పబ్లిక్ సెక్టార్‌లో ఎక్సెప్టు డిఫెన్స్ ఏదీ కూడ ఎక్స్‌పాన్షన్ ఉండదని యిన్నాళ సెంటర్‌లో వచ్చిన గవర్నమెంట్ వారి పాలసి చెప్పిన తరువాత Lake for instance Steel plant Are you going to get it or not ? That is the problem. ఎంతమంది పార్టిచాలు యిచ్చారో ? విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని. ఆంధ్ర రాష్ట్రం మొత్తం పోరాడినటువంటి పోరాటం యొక్క ఫలితం ఏమి లేకపోతోంది దానిని గురించి ఆలోచించాలి. దానిని మనస్సులో పెట్టుకోవాలి. పైర్స్ ఫ్యాక్టరి. ఐ డి పి ఎల్. క్లియరెన్స్ వచ్చినా దాని మెన్షన్ లేదు. 36 కోట్ల రూపాయలు ఐ.డి.పి.ఎల్. క్లియరెన్స్ వచ్చినది. ఆగ్రిమెంట్ ఎంటర్ అయినాము. రు. 40 లక్షలు. టెక్నికల్ కొలాబరేషన్ విత్ డన్‌లప్. అది అయిన తరువాత కూడ మెన్షన్ చేయలేదు. ఎందుకో తెలియదు. మన రాష్ట్రంలో మినరల్ డిపాజిట్స్ కావలసినన్ని ఉన్నాయి. మేజర్ మినరల్స్ యాజ్‌బెస్టాస్ యున్నది. బరైట్స్ ఉన్నాయి బరైట్స్ 30 మిలియన్ టన్స్ ఉన్నాయని చెపుతున్నారు. ఇప్పుడు 1.4 లాక్స్ టన్స్ ప్రొడక్షన్ వస్తే ఫారెన్ ఎక్స్‌చేంజ్‌లో సంవత్సరానికి నాలుగు కోట్లు మిగుల్చుకోంటున్నాము. కాల్సైట్స్‌లో బిగ్గెస్ట్ డిపాజిట్ యిన్ ది వరల్డ్. మనకు 28 మీటర్స్ లోతున కాల్సైట్ దొరుకుతున్నది. ఎక్కడా ఒకటి రెండు మీటర్స్ కంటె ఎక్కువ దొరకదు. కోల్ వున్నది. లో గ్రేడ్ లైమ్ స్టోన్ ఉన్నది.

50% of the country's resources are in our state ఇలాంటి వన్నీ ఉన్నప్పటికి ఎందుకని మనం వెనకబడి పోతున్నాము. 1961 లో కంచె Rs. 23 crores worth of minerals మనం పొడ్యూస్ చేస్తున్నాము. దానికి కమెన్సరేట్ గా యిండస్ట్రియల్ డెవలప్ మెంట్ రాష్ట్రంలో ఎందుకు జరగడం లేదు అనేది దృష్టిలో పెట్టుకోవాలి అవన్నీ కూడా చూడాలి. మన యిండస్ట్రిస్ డివార్ట్ మెంట్ ఒకటి రెండు మేజర్ ప్రాజెక్ట్స్ను తయారు చేసినది. We can plan many industrial ventures.

నోవా, డిజైనింగ్, ఫాబ్రికేషన్, ఎరక్షన్, కమిషన్, మొత్తం యిండిదీని యస్ నోవా తో తయారు ఫాక్టరి అలాంటి మన రిసర్చ్ లేబరేటరి ఫంక్షన్ చేస్తున్నది. కాపర్ ఓర్, బంగారం కాపర్ కాన్సెన్ట్రేట్ లో గ్రేడ్ ఐరన్, ఇమ్మ్లం, లైమ్ స్టోన్, సిమెంట్ ఫాక్టరీస్ ఎన్ని అయినా కట్టుకోవచ్చు హైగ్రేడ్ మెగ్నైన్ సాల్ట్, సోడా మచిలీపట్నం లో గాని, యింకొక చోట్ల గాని సోడా యాష్ ఫాక్టరి పెట్టుకోవచ్చు పెట్రోలియమ్ తో కాల్షియమ్ కార్బైడ్ కర్నూలులో తయారు చేయడానికి అవకాశం యున్నది. మహబూబ్ నగర్ ఫైబర్ గ్లాస్ తయారు చేయవచ్చు. జింక్ కాన్సెన్ట్రేట్ తో విశాఖపట్టణంలో జింక్ లెడ్ సల్ఫ్యూరిక్ యాసిడ్ సోడియమ్ తో తయారు చేయవచ్చు వీటన్నిటి పబ్లిక్ సెక్టార్ కార్పొరేషన్స్ ఉన్నాయి. వాటిని సక్రమంగా ఫంక్షన్ చేయించుకొన్నట్లయితే యివన్నీ చేసుకోడానికి అవకాశం ఉంటుంది. మన రాష్ట్రంలో ఉన్నటువంటి హైగ్రేడ్ క్వాలిటీ కార్బొరేట్ ఫాక్టరి పెట్టడానికి అవసరమైన నైనిగీ లీజ్ను ప్రైవేట్ కంపెనీస్ తీసుకొని రాష్ట్రం వెలుపల ఫాక్టరి పెట్టి అక్కడ ఉపయోగం పెట్టుకుంటే యిక్కడ పెట్టాలని పబ్లిక్ సెక్టార్ లో యిండస్ట్రియల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ పెడితే లైసెన్స్ కొంత ఆలస్యం, మైనింగ్ కార్పొరేషన్ తీసుకోవడం ఆలస్యం, మైనింగ్ కార్పొరేషన్ ఈ రేట్ కు యిస్తాము అంటే తప్పి బి.డి.పి ఎల్. ఒప్పుకోదు. ఈ రేట్ యిస్తామని కమిట్ మెంట్ యివ్వడానికి యిదంతా ఆలస్యం, యిట్లా వాయిదాలు పడుతున్నాయి. ఇవన్ని ఎందుకు జరుగుతున్నాయో కొంచెం దృష్టిలో పెట్టుకోవాలి. రా మెటీరియల్ ఎక్కడికక్కడ అక్కడికి చేరాలి రా మెటీరియల్ దొరికే చోటు ఒకటి అయితే ఫాక్టరి యింకోచోటు ఉంటుంది. అక్కడికిచేరాలి, సోడా యాష్ ఫాక్టరి ఒంగోలులో పెట్టండి. మచిలీపట్టణంలో పెట్టండి. పలాసు నుంచిగుంటూరు నుంచి, యితర చోట్ల నుంచి రా మెటీరియల్ చేరాలి. అది చేర్చడానికి నడికూడి-వీటీనగర్ రైల్వే లైన్ గురించి ఎంత త్వరగా చేస్తే అంత సాధ్యం అవుతుంది. లేకపోతే యిది ఒక బాటిల్ నెక్ అవుతుంది. ఈ రకమైన బాటిల్ నెక్స్ తయారు కాకుండా చూడాలి రోడ్ రవాణా యున్నది. ఇంతవరకు, 28,29 సంవత్సరాల నుంచి ఒక్క మైలు కూడ గవర్నమెంట్ ఆఫ్ యిండియా నేషనల్ హైవేస్ లో తీసుకోలేదు. గుర్తు పెట్టుకోండి. షోలాపూర్-హైదరాబాద్-మచిలీపట్నం లైన్.. బళ్ళారి-బొంబాయిరోడ్డు, లక్కెట్టిపేట-చెన్నూరు, పాలవంచ-విజయవాడ, నాగపూర్-రాజమండ్రి రోడ్ గత దశాబ్దం నుంచి

గవర్నమెంట్ ఒప్పుకోకుండా వాయిదా వేసి పెట్టినది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బిల్టపై చేసుకోకుండా పరిశ్రమల అభివృద్ధి వాయిదా వేసుకొన్నవి లేవ ప్లాన్‌లో కొత్త రోడ్స్ ఏవి మన రాష్ట్రం కోసం చేయలేదు. పొగ్రెస్సివ్ నిల్ బై పాస్ రోడ్స్, మిస్సింగ్ లింక్స్ తప్ప ఏవి చేయలేదు ఈ పరిస్థితిలో ఎందుకు ఉన్నామో గుర్తు పెట్టుకుంటూ యిన్‌ఫ్రాస్ట్రక్చర్ లేకపోతే ట్లా అభివృద్ధి పొందుతుందనేది ఆలోచించమని కోరుతున్నాను

ఇవి అన్ని చూస్తున్నపుడు గవర్నమెంటు మా తర్వాత కొంచెం షిటిని 1-0 p.m
దృష్టిలో పెట్టుకోవాలి అని మనవి చేస్తున్నాను ఊరికే ఫీగర్స్ ఇస్తే కాదు, ఎన్సిలరీ ఇండస్ట్రీస్ ఎన్నో పెట్టవచ్చు కాని గవర్నమెంటు ఇంటర్‌ఫీర్ కావడం లేదు దానిమీద మనకు ఇంతవరకు ఒక ప్లాన్ లేదు రామగుండం పెర్టిలైజర్ ప్లాంటు తయారయితే 30,000 బేగ్స్ రోజుకి పేకింగ్ కావాలి. దానికి కావలసిన ఏన్సిలరీ ఇండస్ట్రీ ఒకటి అక్కడ డెవలప్ చేసుకోవచ్చు 16 మిలియనుల గాలన్ల నీళ్లు కావాలి కొన్ని కెమికల్స్ తయారు చేసే యూనిట్లు పెట్టవచ్చు 400 tonnes of dry ash per day will be made available for brick making industry కాబట్టి బ్రిక్ మేకింగ్ ఇండస్ట్రీ దానికి ఏన్సిలరీగా పెట్టుకోవచ్చు. ఇండస్ట్రీయల్ గాసెస్ కావాలి. వాటిని అన్నిటిని ఉత్పత్తి చేయడానికి ఏన్సిలరీ ఇండస్ట్రీ పెట్టుకోడానికి అవకాశం ఉంది. అందుచేత ముందు పెరస్పెక్టివ్ ప్లానుతో ఒక మేజర్ ఇండస్ట్రీ వస్తే దానికి ఏన్సిలరీ ఇండస్ట్రీ పెట్టి ఉన్న కేపిటల్ రిసోర్సెస్‌ని బట్టి ఎంప్లాయిమెంటు పొటెన్షియల్ తయారు చేయడానికి అవకాశం ఉంటుంది ప్రభుత్వం ఆ రకమైన ప్లాను ఎందుకు చేయదు? ఇవి అన్ని కొంచెం ఆలోచించ వలసిన విషయాలు కాపర్ కాన్సెంట్రేషన్స్ ఉన్నాయి అది చాల డిమాండుగల ముడి రుక, ఫారిన్ ఎక్స్‌చేంజి చాల సేవ్ అవుతుంది ఇంకా అగ్రోబేస్‌డ్ ఇండస్ట్రీస్ ఎన్నో చేయడానికి అవకాశం ఉంది. మనకు పాజెక్టులు పెరుగుతున్నాయి చాలా భూమి సేద్యానికి వస్తోంది అటువంటి చోట అగ్రోబేస్‌డ్ ఇండస్ట్రీస్ షుగర్ ఇండస్ట్రీ వెజిటబుల్ ఆయిల్ ఇండస్ట్రీల లాంటిని ఎక్స్‌పాండు చేయడానికి చాల అవకాశాలు ఉన్నాయి. మనకు వెజిటబుల్ ఆయిల్ మిల్స్ రెండు మినహా మిగతావి ఏవి కూడా కాంపోజిట్ మిల్స్ కావు. ఒక్క నూలు మిల్లులు మాత్రమే. ఇదికూడా ఆలోచించాలని కోరుతున్నాను

ఇంక బ్యాంకు ఎడ్వాన్స్ విషయానికి వస్తే మనని బ్యాంక్స్ కూడా ఎట్లా చిన్న చూపు చూస్తున్నాయో తెలుస్తుంది. అలాగే ఎలక్ట్రానిక్స్ ఇండస్ట్రీలో యి.సి.ఐ.ఎల్, హెచ్.యి.ఎల్, బి.డి.ఎల్ సుమారు 450 ప్లేట్ల వరకు ఇప్పుడు తయారు చేయడానికి అవకాశం ఉంది మన రాష్ట్రానికి 10 పర్సంటు లెక్క వేసినా 45 కోట్లు సంవత్సరానికి తయారు చేసుకోడానికి, ఎలక్ట్రానిక్స్ మనం అభివృద్ధి చేసుకోడానికి అవకాశం ఉంది.

ఈ లార్జి గాప్ ఫిలప్ చేసుకోడానికి హైదరాబాదు, వరంగల్, వైజాగు, తిరుపతి, మొదలైన చోట్ల ఏన్సిలరీ ఇండస్ట్రీస్ ఎలక్ట్రానిక్స్ ఇండస్ట్రీస్ డెవలప్

చేయడానికి మనం పూనుకోవడం చాల అవసరం. వరంగల్లులో ఒక సెమినార్ జరిగితే ఆ సెమినారులో ఐదుగురు ఎంటర్ ప్రెనార్లు 25 లక్షలు పెడతామని చెప్పారు. అయినప్పటికి దాదాపు 1.8 వేల డాలర్స్ ఎలక్ట్రానిక్స్ లాబ్ లో వెచ్చించి రీజినల్ ఇంజనీరింగ్ కాలేజీకి ఇస్తాము అన్నారు. వాళ్లు రిసెర్చి చేసి మనకు కావలసిన పదుపాయాలు అన్నీ కలగచేయడానికి టెక్నికల్ నో హౌ ఇచ్చినట్లయితే, వాళ్లకు అవకాశం ఇచ్చినట్లయితే అల్లా ఎంటర్ ప్రెనార్స్ ముందుకు వస్తూ ఉంటే మన ఎలక్ట్రానిక్స్ ఇండస్ట్రీస్ డెవలప్ చేయడానికి మనం ఏమి చేస్తున్నామో కొంచెం ఆలోచించమని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. బ్యాంక్స్ విషయంలో పరిస్థితి దేశంలో జరుగుతున్న వ్యవహారం చూడండి. డిసెంబర్ 75 కి టోటల్ అవుట్ స్టాండింగ్స్ in West Bengal Rs. 11.6 crores, out of which advnnces to industries Rs 8 20 crores, Gujarat -- Total Advances of the banks Rs 591 crores out of which advances to Industries Rs. 422 crores: Mysore 7-- Total advances of the banks Rs 225 crores, out of which advances to industries Rs 142 crores Tamil Nadu ---Total advances of Banks Rs 83 crores out of which advances to industries Rs. 56 /- Andhra Pradesh - Total advances of the banks :- Rs. 436 crores out of which advances to Industries :- Rs. 247 crores.

ఇది కనుక చూస్తే మెంబర్ స్టేట్స్ లో ఆంధ్రప్రదేశ్ అల్ఫబెటికల్ గా ఫస్టు ఆర్డర్ లో ఉన్నా, పావులేసిన ఎక్కువ ఉన్నాము, మనం ఎక్కడ ఉన్నామో కొంచెం దృష్టిలో పెట్టుకుంటే మాత్రం మనకు ఏ రకమైన అవగాహన అన్యాయం బాంకింగ్ లో జరుగుతుంటుందో తెలుస్తుంది. మనం ఎక్కడ ఉన్నామో, ఏమి చేస్తున్నాము ? ఎలక్ట్రానిక్స్ మంటు బొటన్ డియల్ పెరగడానికి మనం ఏమి చేస్తున్నాము అనేది ముఖ్యంగా గుర్తు పెట్టుకోవాలి. తరువాత మనం ఫారిన్ ఎయిడ్ తీసుకునేప్పుడు చాల జాగ్రత్తగా ఉండాలి. ఇప్పుడు మనం ఇరాన్ తో అల్యూమినియం ఫ్యాక్టరీ కాంప్లెక్స్ విషయంలో పోతూ ఉన్నాము. మన దేశంలో ఉండే ఇరానియన్ స్టూడెంట్స్ అంతా ఒక పాంప్లెట్ వేశారు. ఇరాన్ గురించి. ఆ ఇరాన్ ఎకానమీ ఏమిటో కొంచెం అర్థం చేసుకోండి. ఇంపీరియలిస్టులు ఎప్పుడైనా ఎప్పుడే మన దేశానికి ప్రమాదం కల్పించడానికి ఇంకాడైరెక్టుగా ఆయుధాలు ఫ్లయికి, లేకపోతే మన ఎకానమీని క్రిప్ చేయడానికి ఇరానుని ఏ రకంగా ఉపయోగ పెట్టుకుంటున్నారో తెలుసు. పెట్రో డాలర్ ఏ రకంగా ఆ కంట్రీనుంచి పెనిట్రేట్ అయ్యేటట్లుగా చేస్తున్నారో తెలుసు. అందుచేత దీనికి ప్రయత్నము చేయడం కంటే 72 to 80% aid given by Soviet Union was only for basic industries. అందువల్ల మనం ఏన్సిలరీ ఇండస్ట్రీస్ పెట్టుకోడానికి చాల అవకాశాలు ఉన్నాయి. అల్యూమినియమ్ ఫాక్టరీకి శీలేరు దగ్గర దాదాపు 260 మెగావాట్లు పవర్ జెనరేషన్ కావాలి. మనకి స్టీల్ ప్లాంటు వస్తే 200 మెగావాట్లు కావాలి. ఐరన్ ఓర్ ప్లాంటుకి 100 మెగావాట్లు కావాలి. ఇవి అన్ని కూడా సరాసరి ఎక్కడ ఎలక్ట్రిసిటీ ఉంటే అక్కడకు అందిస్తుంటే ట్రాన్స్ మిషన్ ఖర్చులు లేకుండా

ఎలక్ట్రిసిటీబోర్డు లాభం పొందే అవకాశాలు ఉంటాయి ఆ రకంగా ఎలక్ట్రిసిటీ బోర్డు యొక్క ఎకానమీని కూడా మనం ట్రెసెన్ చేయడానికి అవకాశం ఉంది ఇంకా పైతులకు ఇతర డొమెస్టిక్ కన్యూమర్స్‌కి మనం ఎంతైనా రాయితీ ఇవ్వడానికి అవకాశం ఉంటుంది ముఖ్యంగా దీనిని గురించి ఆలోచించమని మనవి చేస్తున్నాను 1965 లో లోకనాధం కమిటీ, మొక్కో ఎకనమిక్ సర్వే కమిటీ ఇచ్చినటువంటి రిపోర్టు బేస్ చేసుకొని ఈ ఎనర్జీలోనే మనకు కావలసినంత ప్రొవిజన్ ఉంది పవర్ సేవింగ్స్ కట్టమని అంటే 75 వరకు దీనిని గురించి ఏమీ ఆలోచించలేదు నాగార్జున సాగర్ న్యూక్లియర్ పవర్ ప్లాన్ కట్టారు నాగార్జున సాగర్ దగ్గర పైలు దగ్గర సర్వే చేశారు ఈ రెండు సర్వేలు కాకుండా మన సేటు ఇంకో రెండు చోట్ల సర్వే చేశారు ఇంత వరకు ఫైనల్ చాయిస్ ఇవ్వలేదు మనల్ని అడిషనల్ డేటా అడిగారు ఆ డేటా కూడా పర్నిష్ చేశాము కాని సెంట్రల్ నుంచి క్లియరెన్స్ రావడంలేదు తరువాత రామగుండం సూపర్ థర్మల్ స్టేషను గురించి చెప్పారు దీనిని గురించి మనకు ఉన్న ఫెసిలిటీస్ ఒకటీ రెండూ కాదు అలాలు మనం డెవలప్ చేసే రామగుండంలో ఒక్క సూపర్ థర్మల్ కాదు నక్సెనివ్ సూపర్ థర్మల్ స్టేషన్స్ అక్కడ పెట్టడానికి కుదురుతుంది సింగరేణి వద్ద ఇండిజనస్‌గా కావలసిన మొత్తం మెషినరీ అక్కడే తయారు చేసుకోవచ్చు. (ఫారిన్ ఎక్స్‌చేంజి) ఇంపోర్టు లేకుండా పవర్ ఇన్ వెస్టుమెంటు అవసరం లేదు న్యూ వేలీకి కావలసిన మెషినరీ అంతా ఇంపోర్టు చేసుకోవలసిన అవసరం లేకుండా అంతా అక్కడే మనం తయారు చేసుకోవచ్చు ప్లెంటీ ఆఫ్ గోదావరి వాటర్ ఈజ్ హియర్ వేరేజ్ ఫెటేజ్ నాట్ దేర్ లిగ్నైట్ కెనాట్ బి స్టార్ట్ ఇప్పటికున్న కట్టినటువంటి పవర్ స్టేషన్లకి 600 మెగావాట్లు అక్కడ తయారు అయితే 50 శాతం లిగ్నయిట్ ఇక్కడ వస్తుంది 50 శాతం అన్ యూజ్‌డ్ కెపాసిటీ ఉంటుంది అలాంటప్పుడు 1000 మెగావాట్ ఎలక్ట్రిసిటీ కావాలి మైనింగు కాస్టు ఇక్కడికి అక్కడికి తేడా ఉంటుంది మన ఖర్చు 15 నుండి 20 పర్సంటు ఉంటుంది న్యూ వేలీకి ఒకసారి ట్రబుల్ వస్తే రా మెటీరియల్ ఇతర దేశాలనుంచి దిగుమతి చేసుకోవాలి తప్ప మన దేశంలో ఎక్కడా దొరకదు. అది దూరమునుంచి ట్రాన్స్‌పోర్టు చేసుకోవాలి అందు చేత పవర్ స్టేషన్స్ అన్నీ బలోపేతం కావాలి. ఇన్ని ఉండి కాస్టు ఆఫ్ జెనరేషన్ లెస్ అనుకున్న తరువాత దీనిని గురించి సెంటర్ ఇప్పటికీ తేల్చలేదంటే ఆంధ్ర గవర్నమెంటు ఏమి చేస్తోంది ఎందుకు ఊరుకుంది. సూపర్ థర్మల్ స్టేషన్స్ గురించి ఎందుకు పట్టు పట్టదు మనకు సూపర్ థర్మల్ స్టేషన్స్ పెట్టుకునే అవకాశం ఉంది. మనం చేసుకోవచ్చు సెంట్రల్ ని అడగాలా? 1-10 p. m.

It is a national asset but it is a national waste

ఇవన్నీ ఆలోచించకుండా చేయడము సరియైనది కాదు జాగ్రత్తగా పరిశీలించాలని మనవి చేస్తున్నాను. ఎలక్ట్రిసిటీ బోర్డు. అది ఒక ఆటోనమస్ బాడీ. చర్యలు ఇక్కడ వస్తున్నాయి. కేంద్ర చట్టము క్రింద అది పని చేస్తుంది. దానికి కాస్ట్ అకౌంటింగ్ వుంటుంది. వేజెస్ అడుగుతాము. దాని కాస్ట్ ధగవలసినదే. కాని 20 కోట్ల వరకు ఇంటరెస్టు గవర్నమెంటుకి పే చేస్తున్నది

గరివిడి మైన్స్‌లో ... ప్లాంట్‌కి చెందిన ... యూనిట్ ని పై సలకు యిచ్చి అగ్రికల్చరల్ పంప్ సెట్ ... పైసలు. డొమెస్టిక్ ... 10 పైసల చొప్పున ఛార్జి చేస్తున్నాము. ... ఆ ... పైసలు ... పైసలకు పెంచాము. ఎలక్ట్రిసిటీ ... తగ్గించడం ... సబ్సిడైజ్ చేయడం ... తగ్గించండి. ... పైసలు ... తర్వాత ... చిన్న పరిశ్రమలకు, ... ఉపయోగించే ... సబ్సిడైజ్ చేయండి ... గవర్నమెంటు సబ్సిడైజ్ చేసే సబ్సిడీని పెడితే ... దెబ్బతినదు. వారికైన పీక పిసికైనా ... చెల్లుకొనే శక్తిని ... ఇండస్ట్రియల్ ప్రాజక్టులు. పైమ్ ... యిచ్చాము. ... అవుతుంది ... తెలియదు. ... వాల్లు ... పెట్టిన ... స్పిన్ని ... కి ... మనకు ... అయినా ... ప్రాజక్టులను ... ... మనకు ... ఇక ... పేట ... వుంది. ... ప్రాజెక్ట్ వీడిని ... చేయడముతోపాటు ... రిమేటిగియల్‌కి ... ఇక ... చేసి ... ఆర్డర్ పెట్టాలి. ఆర్గో ... ఇండస్ట్రీస్‌ని పెట్టాలి. ... ఇన్‌స్టిట్యూట్‌ని ... డానికి ... కోర్సులు ... ఇన్‌స్టిట్యూట్స్‌ని ఏర్పాటు చేసి కేడర్ ని బిల్డ్ అప్ చేసుకోవాలి. ... కాలజీ, షుగర్ ... లజీ, జూట్ ... వంటి ... కోర్సులు పెట్టడము అవసరము. రిమోడలింగ్ ... ఇవ్వాలి ... వుంది. ... పడుతూ వుంటాయి. ... సర్ ... వుంటే క్రిందకు తీసుకువెళ్ళారు. ... ... తర్వాతగాని ... రిమోడలింగ్ ... రాములుగారు ప్రశ్న ... రిమోడలింగ్‌ని ... వివరముగా ... ఇన్‌స్టిట్యూట్ ... ఇంజనీర్స్ ... ఇచ్చిన ... వుంది. ... చేయకుండా ... అవసరము ... ... ఇక ... అది ... ఎసెన్షియల్ కమొడిటీస్ ధరలు ... ప్రొడ్యూసర్‌కి ... ఇచ్చి ... సేల్ ... గవర్నమెంటు ... వుండాలి. ... ... పబ్లిక్ ... సిస్టమ్‌ని ... తప్పలేకపోతే ... ... గవర్నమెంటు ... ... గవర్నమెంటు ... ... చేసే ... చేయడానికి ప్రయత్నము చేయాలి. ... గవర్నమెంటు అయినా ... సంబంధించి ... సేల్ ... చేయాలని మనవి చేస్తున్నాను. ... సిస్టమ్‌ని ప్రభుత్వమే తీసుకోవాలి. ప్రభుత్వ ... ముతో ... వుంది తప్పలేకపోతే చేయలేం. ధరలు ... పెరుగుతాయి. ... ... మెషిన్స్ క్రియేట్

చేయకపోవడమువల్ల ఓటర్స్ చాల బాధ పడినారు. టాక్స్ రిలిఫ్ కేంద్రములో కొత్తగా వచ్చిన ప్రభుత్వము రెండున్నర హెక్టార్స్ భూమి లోపల వున్నవారికి శిస్తు తీసివేస్తామని అన్నారు. దానికి ముందే ఈ గవర్నమెంటు ఆ చర్య కు పూనుకొంటే బాగుంటుంది. అక్కడనుంచి డైరెక్షన్ వస్తే మంచిది. బోనస్ డెఫర్ట్ పేమెంటు అని జనతా పార్టీ మానిఫెస్టోలో అంగీకరించారు. వర్కర్స్‌కి రావలసిన దానిని వెనక్కి పాటస్తాము. అది వారికి పే చేయాలి. కంపల్సరీ డిపాజిట్ స్కీమును తీసివేసి ఉద్యోగుల వేతనాలు వాకి పూర్తిగా చెల్లించాలి. స్కూల్స్, కాలేజీలకు యివ్వకుండా ప్రైవేటువారికి పదిలిపెట్టి టీచర్లకు జీతాలు లేకుండా బాధ పెడుతున్నారు. ఆ బాధ లేకుండా చేయాలి. సమితులు, జిల్లా పరిషత్తులలో వున్న టీచర్స్, డాక్టర్స్ ట్రాన్సఫర్స్ చాల విపరీతముగా వున్నాయి. ఏదైనా ట్రాన్సఫర్ చేసినా పనిష్‌మెంట్‌గా వుండకూడదు. ఈ ట్రాన్సఫర్స్ వల్ల టి.ఏ డి.ఏ,ల కిందఎంత బిల్లు అవుతున్నదో చూడండి. కరప్షన్‌ని తగ్గించాలి. ట్రాన్సఫర్స్ అనేది పనిష్‌మెంట్‌గా వుండాలి. కరప్షన్ వుంటే దానికి విజిలెన్స్ కమిటీలను వేసి విచారణ చేయాలి తప్ప ఇది మార్గము కాదు. పీకర్ సెక్షన్స్‌కి యిచ్చినడబ్బు. చేనేత వారి బట్ట విడుదల కాదు. నూలు, రంగు, ధరలు పెరిగాయి. వారికి పవర్ సప్లయి చేసే అధికారము మనకు వుంది పవర్ సప్లయి చేయాలని మనవి చేస్తున్నాను. బలహీన వర్గాల వారికి 5 కోట్లు కేటాయించారు. ఆక్విజిషన్ ఆఫ్ హౌస్ సైట్స్‌కి 4 కోట్లు. ఎన్ని రోజులు పడుతుందో ఆలోచించండి ఈ కేటాయింపు పెంచకపోతే చాల శ్రమ పడుతుంది. 18 కోట్లు చిల్లర ఋణాలుగా యస్తున్నారు. 4.35 లక్షల ఎకరాలు భూస్వాములనుంచి డైరెక్ట్‌గా గవర్నమెంట్స్‌కి ట్రాన్సఫర్ చేసినట్లు చెప్పారు. 8.5 లక్షల కుటుంబాలకు 85,000 ఎకరాలు ఇళ్ళ స్థలాలకు యిచ్చామన్నారు ఈ ఫిగర్స్ కరెక్టు అవునా కాదా అనేది పరిశీలించాలి. లాండ్ డిస్ట్రిబ్యూషన్‌కి పావ్యులర్ కమిటీలను వేయాలి. మునిసిపల్ పరియాలలో కొన్ని పనులు జరగుతున్నప్పుడు పన్నులు పెంచినా అభ్యంతరము లేదు. కాని రెవెన్యూ అధికారులు వారి చిత్తము వచ్చినట్లు పన్నులు విధించారు. 1,000 రూపాయలు లంచము యిస్తే రు. 250 లు పన్ను. లంచము యివ్వకపోతే 1000 రూపాయలు పన్ను వేశారు. ఇంత పరియాకు ఇంత పన్ను అని ప్రిన్సిపుల్ పరికారము విధిస్తే నాకు అభ్యంతరము లేదు. కాని అలా జరగలేదు. ఇక ఎజ్జెటరి కంట్రోల్ మీద మేము కొన్ని సజెషన్స్ యిచ్చాము కార్పొరేషన్స్ పైన గవర్నమెంటు కొన్ని ఫండ్స్ పెట్టినది.

"The Committee, therefore, recommends that an Evaluation Committee may be constituted in the Finance Department consisting of Officials and Specialists in the field to undertake on in depth study of the programmes and functions of all these Undertakings, Corporations and other institutions in which Government money stands invested దీనిపైన వున్న లోపాలను చెప్పి కొన్ని రికమెండేషన్స్‌ని పి. ఎ. పి చేసింది. దానిని ఆలోచించి పని చేయాలని మనవి చేస్తున్నాను. పిల్లల

పార్యపుస్తకాలను చూడండి. అకాడెమి వారు పబ్లిష్ చేసిన పార విజ్ఞాన శాస్త్రీయములో ఇట్లా వుంది. అంతర్జాతీయ—ఐక్యరాజ్యసమితి— పేజి 240 లో ఇట్లా వుంది. "అమెరికా సైనిక సహాయముతో దక్షిణ, ఉత్తర కోరియాల మధ్య యుద్ధవిరమణ సాధించినది కాంగో దేశము ఐక్యం కావడానికి ఇరుగు పొరుగు రాజ్యాలు లెబనాన్‌ని కలిసించకుండా వుండడానికి ఐక్యరాజ్య సమితి సేనలను పంపింది.

ఈ నాటికి మూడవసారి ఇండియా మీద చాడి చేయడానికి పిలుగా మన దేశము మీద స్నేహపూర్వక ప్రకటనలు చేస్తూనే పాకిస్తాన్‌కు అమెరికా, రష్యాలు ఆయుధాలు అందచేస్తూనే వున్నాయి" అని వుంది

1-20 p. m. ఇవన్ని ఏ విధంగా చేస్తున్నారో చెప్పాలంటే చాలా వుంది ఇలాంటివి ఎన్నో వున్నాయి మీరు అంగీకరించిన నేషనల్ ఆబ్జెక్టివ్స్ స్వాతంత్ర్యం రాక ముందు చెప్పిన మీ డెమొక్రటిక్ ఆబ్జెక్టివ్స్‌ను మీరు నిలబెట్టుకోవాలి యాన్టి క్రైడ్ డెమొక్రటిక్ పిన్సపుల్స్‌ను రాష్ట్రాలలో నిలబెట్టాలని మనవి చేస్తూ సెలవు తీసికొంటున్నాను

శ్రీ పి. రంగారెడ్డి:— అధ్యక్షా రెండు రోజులు తాత్కాలిక బడ్జెటుపై 24 మంది గౌరవ సభ్యులు పర్యసంగించారు వారందరకూ ధన్యవాదాలు చెబుతున్నాను. ఒక విషయం పాయింట్ ఆఫ్ ఆర్డర్ వరకు వెళ్ళింది. ఎన్నికలకు సంబంధించిన పర్యసక్తి తీసుకు రావటం సబబా అసబబా అనేది— ఇటీవలనే ఎన్నికలు ముగిసినవి కనుక సహజంగా గౌరవ సభ్యులు వాటి గురించి గవర్నరుగారి ప్రసంగంపై జరిగిన చర్చలో ప్రస్తావించారు. వాటికి ముఖ్యమంత్రిగారు వివరంగా సమాధానం చెప్పారు. శ్రీ రాములు గారు ఎన్నికల గురించి మాట్లాడుతూ కొన్ని రిమార్క్స్ చేశారు. కొద్ది నిమిషాల ముందే చాలా వేడి పుట్టించిన విషయం కూడా ఇక్కడ చవిచూశాము. నేను వివరాలలోనికి వెళ్ళకుండా యదార్థ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొంటామని పర్యతపక్షంలో వుండేవారికి ముఖ్యంగా సవినయంగా మనవి చేస్తున్నాను. లోకసభలో 30 సంవత్సరాలుగా అధికారంలో వున్న కాంగ్రెసు పక్షం ఓడిపోయిందనే మాట నేను అంగీకరిస్తున్నాను. ఈనాడు పర్యతి కాంగ్రెసు వాది కూడా ఇలా ఎందుకు జరిగిందని దీర్ఘంగా ఆలోచిస్తున్నాము. ఆత్మపరిశోధన చేసుకొంటున్నాము ఎక్కడ తప్పు జరిగిందో తెల్సుకొని దానిని సవరించుకొనే పర్యయత్నంలో వున్నాము. ఎప్పుడూ శాశ్వతంగా ఒకే పక్షం పరిపాలన చేయాలని పర్జాస్వామ్యంలో లేదు. చరిత్ర మనకు తెలుసు. అనేక దేశ చరిత్రలు మనం చూస్తున్నాము. ఒకసారి ఎన్నికల్లో అధికారంలోనికి వచ్చిన పార్టీ వచ్చే ఎన్నికలకు అధికారంలోకి రాకుండా వున్న చరిత్ర చూస్తున్నాము పర్యతిపక్షంలో వున్నామనుకొనే గౌరవసభ్యులు ఆంధ్రపర్యదేశ్‌లోని యదార్థ పరిస్థితిని ఎందుకు చూడరని నేను అడుగుతున్నాను. దేశంలో ఏదో జరిగింది. కాని ఇక్కడ ఏమి జరిగింది ? 42 స్థానాలలో 41 స్థానాలు కాంగ్రెసు వాస్తగతం చేసుకొంది. ఉత్తర హిందుస్థానంలో కాంగ్రెసు వాష్ అవుట్ రూపెడ్

అని ప్రతిపక్షాల వారు చెపుతున్నారు నేను అంగీకరిస్తున్నాను కాని వారె ఇక్కడ చిత్తుగా ఓడిపోయారా లేదా అని అడుగుతున్నాను.

(శ్రీ ఎ శ్రీరాములు — మేము ఒప్పుకొంటున్నాము

(శ్రీ పి రంగారెడ్డి — రాజకీయ పార్టీలలో వుండేవారం ఎక్కడ ఏ గుణ పాఠం నేర్చుకోవాలో అది నేర్చుకొందామని మనవి చేస్తున్నాను. ఈ రోజు ఇక్కడ ప్రతిపక్షంలో వున్న పెద్దలు మా పార్టీ ఢిల్లీలో అధికారంలోకి వచ్చిందని చెప్పుకొనే వారి ప్రసంగాలు వింటుంటే నాకు భయం కలుగుతున్నది. ఆంధ్ర ప్రదేశ్‌లోని 42 స్థానాలలో 41 స్థానాలు కాంగ్రెసు గెలుచుకున్నా కేంద్రంలో వున్న ప్రభుత్వం పిరికి పాఠం నేర్పాలని చెప్పటం దురదృష్టకరమైన విషయం ప్రభుత్వంలో ఎవరు వున్నప్పటికి ప్రజల సమస్యను అందరూ దృష్టిలో పెట్టు కోవాలి. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సంబంధించిన సమస్యలకై కేంద్రంలో వుండే ప్రభుత్వ సహాయాన్ని ఈ ప్రభుత్వం కోరుతుంది వాటిని సాధించి ఈ తెలుగు ప్రజలకు సహాయపడుతుందని మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రంలో జరిగిన అభి వృద్ధి కార్యక్రమాల వల్ల ముఖ్యంగా పేదవారి పట్ల చేస్తున్న కార్యక్రమాల వల్ల ముఖ్యంగా పేదవారి పట్ల చేస్తున్న కార్యక్రమాల వల్లనే ఈ రోజు ఇక్కడ కాంగ్రెసు నిలబడకల్గిందని చెబుతున్నాను భవిష్యత్తులో కూడా అటువంటి కార్యక్రమాలలో ముందుకు సాగుతుందని, ఆ కార్యక్రమాల కొరకు కేంద్ర సహాయం చేయండని కోరుతాము అని, అందుకు మీరు కూడా మాతో చేతులు కలపండి అని కోరుతున్నాము. ఈ రోజు స్టీల్ ప్లాంటు గురించి చెప్పారు. దానిని ప్రజల కోర్కెగా, ప్రజల సమస్యగా తీసుకొని ఈ ప్రభుత్వం పనిచేసిన విషయం అందరకూ తెలుసు దస్తుల్ కమిటి రిపోర్టు బట్టి సేలం, ఇతర ప్లాంటుకు ఎలా కేషన్ జరిగింది. అట్లాగే మనకు చేస్తామని కాంగ్రెసు ప్రభుత్వం ఇంతవరకూ చెప్పింది. దానిని సాధించాలనే దృఢ విశ్వాసం వుంది. అందరం కలసి సాధి ద్దాము. ఇప్పుడు కూడా దానిని సాధించలేక పోతే అది ఎవరి తప్పుగా పరి గణింపబడుతుందో ప్రజలు గుర్తిస్తారు.

(శ్రీ కె. రంగదాస్ — మీ పార్టీ అధికారంలో వున్నప్పుడు చేయలేక ఇప్పుడు మాపై నిందవేయటానికి ఆలోచిస్తున్నారా ? 1-30 p.m.

(శ్రీ పి రంగారెడ్డి —నేను ప్రతిపక్షాలవారికి మనవిచేసేది ఏమిటంటే మరొక మాసములో ఎన్నికలు మరల రాబోతున్నవి మరల శాసన సభ్యుల కుస్తి ప్రారంభము అవుతుంది అపుడు ప్రజలు అందరూ కూడా మనం చేసిన పనులు చూడకుండా ఉండరు. కాబట్టి మీరు కూడా మాతో సహకరించండి. ఇక సూపర్ థర్మల్ స్టేషన్ ప్లాంటు ఉన్నది. దాని విషయంలో పంతీగారితో మాట్లాడినాము 6 వ ప్లాంటు ఎక్వరీ చేసాము రామగుండము దగ్గర వీర్వాటు చేయడానికి బెస్టు మెరిట్స్ ఉన్నాయన్నారు కాని అది యీరోజున రాకపోవడానికి భాధ్యులు ఎవరని తెలుగు ప్రజలు అడుగుతున్నారు.

(శ్రీ కె రంగదాసు — ఈ విషయంలో రాష్ట్రప్రభుత్వానికి భాధ్యత ఉన్నది.

(శ్రీ ఎ. శ్రీరాములు —మీపార్టీవారిదే బాధ్యత.

శ్రీ పి. రంగారెడ్డి —ఎవరు బాధ్యులో తెలుస్తుంది ఇక్కడి చాలెంజెస్ వద్దు. మనము అందరము కలిసి ప్రజలకు సేవచేద్దాము. మనకు ఎన్నికల మానిఫెస్టోలు ఉంటాయి దాని ప్రకారం ఎవరు ఏది నిర్ణయిస్తే దానికి తలొగ్గుదాము. ఈ ఎన్నికల సమస్యను రెచ్చ కొట్టకూడదు. అసలు సమస్యలు మరువకూడదని మనవిచేస్తున్నాను శ్రీరాములుగారు ఎన్నో విషయాలు మాట్లాడారు మన రాష్ట్రి ఆర్థిక ప్రగతి ఏ విధముగా ఉందో అంకెలతో సవివరముగా చెప్పాను వారు నా పాయింటులు కోట్ చేస్తూ ఎట్లాగు 40.5 శాతము ఫుడ్ ప్రొడక్షన్ ఇంక్రీజ్ అయినదో వారు చెబితే యీ సంవత్సరములో ఎంత డ్రుడక్షన్ అయింది అని వారు ఎదురు ప్రశ్న వేసారు మీరు చేసినది ఏమున్నది అన్నారు రుతుపవనాలు అనుకూలంగా ఉండటము వల్ల ప్రొడక్షన్ పెరిగింది కాని కాంగ్రెసుపార్టీ, ప్రభుత్వమూ ఏమి చేసినది అన్నారు ఈ రాష్ట్రిములో వ్యవసాయక రంగంలో ఉన్న పరిస్థితులు చూసుకుంటే వర్షము మీద ఆధారపడకుండ ఎక్కడైన సేద్యము అవుతున్నదా ? వర్షము కావాలంటే మనము ప్రకృతికి విరద్ధముగా ఉండే ఫుఫానులను, బీభత్సములను ఆపగలమా? దానివల్ల ఆర్థిక పరిస్థితి దెబ్బతింటోంది అనే విషయను మనము చూస్తున్నాము 3 సం.ములనుంచి చూసినట్లయితే ఇదే పరిస్థితి ఉన్నదనిచెబుతున్నాను. వ్యవసాయ రంగములో ఎరువుల కోసము ఇబ్బందులు పడ్డాము ఈ కొరత యిక్కడనే కాదు. అనేకమైన రంగాలలో దేశమంతటా ఉన్నాయి. కాని రైతులు అగ్రికల్చరల్ రంగంలో కాపింగ్ పేటరన్ మారే పర్చరుచుకొని వారు తెలివితేటలతో అధిక పంటలు పండించారు. కాబట్టి యిపుడు యీ సాధించిన ప్రగతి మనమందరము కలిసి సాధించినదిగా చెబుతున్నాను. ఇక పారిశ్రామిక రంగంలో తీసుకుంటే ఇండస్ట్రీయల్ ప్రొడక్షన్ ఏ విధంగా ఉందో ఆల్ ఇండియాలో కలిసి కంపేర్ చేసి చెబుతున్నాను. 1973-74లో ఆల్ ఇండియాలో 2.05 లక్షలు ఉంటే ఆంధ్రప్రదేశ్‌లో 12 84 ఉండి. 1974-75లో ఆల్ ఇండియాలో 4.38 ఉంటే ఆంధ్రప్రదేశ్‌లో 12.04 ఉన్నది. 1975-76లో ఆల్ ఇండియాలో 9.14 ఉంటే ఆంధ్రప్రదేశ్‌లో 10.08 ఏవరేజ్ 10 నెలలకు తీసుకుంటే ఉన్నది. అంటే ఆల్ ఇండియా లెవెల్‌తో మనము కంపేర్ చేసుకుంటే ఇండస్ట్రీయల్ పొడక్షన్‌లో మనము ఎక్కువగానే సాధించాము. మన ఆర్థిక పరిస్థితి బలపడిందనే మనవి చేస్తున్నాను. ఇక షుగర్ ఇండస్ట్రీ విషయంలో వనస్పతి ఇండస్ట్రీ విషయంలో పేడిబుల్ ఆయిల్ ఉత్పత్తి విషయంలో పర్రిస్తావనకు తెచ్చారు. షుగర్ పొడక్షన్ ఫాల్ ఉన్నదన్న మాట వాస్తవమే. దానికి కారణము చెబుతున్నాను,

During 1976-77, the sugar factories in the State so far crushed 26.43 lakhs metric tonnes of cane and produced 2.38 lakhs metric tonnes of sugar with recovery of 9% against 31 95 lakhs metric tonnes crushed and 3 19 lakh tonnes of sugar produced with a recovery of 9 98 during the corresponding year 1975-76.

ఈ 9.88 రికవరీ ఎక్కువ ఉంటుంది. మనకు ఉన్నటువంటి కేన్ సప్లయి విషయంలో రుతు పరిస్థితులు ప్రభావము మీద కూడా ఆధారపడి ఉంది అందుచేత యీ షుగర్ ఫాల్ వస్తుంది. షుగర్ కేన్ ప్రొడక్షన్ తగ్గడమువల్ల

యీ పరిస్థితి వచ్చింది ఇక ఏడిబుల్ ఆయిల్స్ విషయంలో ప్రొడక్షన్ తక్కువగా ఉంది దానిని ఇంపోర్టు చేసుకుంటామని కేంద్ర ప్రభుత్వము వారు అన్నారు మొత్తముమీద నూనె వత్తనాలు ప్రొడక్షన్ తక్కువ ఉంది. ఈ వత్తనాల ప్రొడక్షన్ పెంపొందించుకొని యీ సమస్యను పరిష్కరించుకోవలసి ఉంది. ఇక అన్ ఏంప్లాయిమెంటు విషయం శ్రీ కృష్ణాగారు ప్రస్తావన చేసారు. ఈ అన్ ఏంప్లాయిమెంటు రెండు మూడు విధాలుగా ఉంది. అర్బన్ అన్ ఏంప్లాయిమెంటు, ఏడ్యుకేషన్ అన్ ఏంప్లాయిమెంటు, రూరల్ అన్ ఏంప్లాయిమెంటు ఇట్లా ఎన్నో విధాల ఏంప్లాయిమెంటు ప్రాబ్లమ్ ఉంది. అధికారములోకి వచ్చిన మన ప్రధాన మంత్రి మొరార్జి దేశాయిగారు 10 సంవత్సరములో స్కైము రౌండు ప్రోగ్రాము పెట్టుకొని యీ అన్ ఏంప్లాయిమెంటు ప్రాబ్లమ్‌ను సాల్వు చేసుకోవచ్చునన్నారు ఈ సమస్య ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు. మొత్తము దేశములో ఉన్నది. ఈ ప్రాబ్లమ్‌ను పారిశ్రామిక అభివృద్ధివల్ల పరిష్కరించడానికి ప్రయత్నాలు చేయాలి. ఈ విషయంలో విద్యా విధానములో కూడా మార్పులు తీసుకురావాలి. ఎందుకంటే మనము ఎన్నో ఆర్ట్స్ కాలేజీలు, పెంచుకుంటూ పోతున్నాము బి.ఏ,బి ఎస్. సి,బి.కాం స్టూడెంట్సును పెంచుకుంటూ పోతున్నాము. ఇతర దేశాలలో అయితే జీవించడానికి అనువుగా ఎక్కడ ఆగిపోయినా జీవనభృతి లభించే విధముగా వారు యితర దేశాలలో విజ్ఞానులు ఏర్పాటు చేసారు అదే ప్రకారము ఇక్కడ కూడా విద్యా వేత్తలు అటువంటి విద్యా విధానాలను ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నాను. బహుశ అటువంటి కూడా మన దేశములో వచ్చేదానికి విద్యావేత్తలు చేస్తారని ఆశిస్తున్నాను. ఆ విధంగా మనము ఆలోచన చేయవలసి వుంటుంది రేపు కొత్తగా చర్చించబోయే విద్యా బిల్లులో అటువంటిది చేర్చడానికి ప్రయత్నిస్తే మంచిదనే అభిప్రాయాన్ని వెలిబుచ్చుతున్నాను ఇకపోతే అనేక మంది సభ్యులు 20 అంశాలు ఆర్థిక కార్యక్రమము గురించి చెప్పారు హౌస్ సైట్సు విషయం విమర్శ చేశారు. కొంత మంది చాలా దూరము వెళ్ళి యిదంతా బూటకమనే పదాన్ని వుపయోగించారు అది ఎంతవరకు న్యాయమని అడుగుతున్నాను 8 లక్షల కుటుంబాలకు సరిపోయే 37 వేల ఎకరాలు యిచ్చామని తెలియజేశాము. ఆ విషయాన్ని వివాదాంశం చేయకుండా ఒకటి విజ్ఞప్తి చేస్తున్నాను ఆసలు చానివల్ల ఫలితము ఏముందని మరి కొంత మంది విమర్శ చేశారు అటు పక్షము యిటు పక్షము వారికి చెబుతున్నాను మీ మీ నియోజక వర్గాలలో ఎన్ని ఎకరాలు వీ ప్రోగ్రామాలలో ఎంత మందికి వచ్చింది కూడా రేపు మీ రెవ్యూ కమిటీలకు వెళ్ళినప్పుడు ఆ వివరాలు అందజేస్తే కలక్టర్లకు వుత్తర్వులు చేస్తాము. మీరు కూడా శ్రద్ధ తీసుకోండి. ఎక్కడ జరుగలేదో నేరుగా నాకు వ్రాయండి. నేను వాగ్దానము చేస్తున్నాను రెండు మాసాల్లో అయ్యేట్లు చూస్తాను. కొంత జరగకపోవచ్చు పరితి చోట గీతలు గీసి ప్లాట్సు చేసి 8 లక్షల మందికి అందజేశామని చెప్పడం లేదు. కాని యిది బూటకమైన కార్యక్రమం మంచే న్యాయమా? ఇన్ని సంవత్సరాల తరువాత మరికి కూపములో వున్న వేదవారు. మాకు కూడా యిండ్ల స్థలం వచ్చిందని సంతోషపడుతున్నారని సాహసించి మన్నవి

1-40 p m

చేస్తున్నాను. పోతే కుల ప్రాతిపదిక మీద గాకుండా ఎవరైతే పేదవారు వున్నారో అటువంటివారికి యిండ్ల స్థలము యివ్వాలనే కార్యక్రమానికి తలపడుతున్నామని ముఖ్యమంత్రిగారు చెప్పారు ఎక్కడో తీసుకువెళ్ళి యిండ్ల స్థలం యిచ్చారన్నారు గౌరవ సభ్యులు శ్రద్ధ తీసుకొని నిదోషకవర్గాలు తిరిగి చెప్పండి. ఏ గ్రామములో పేదలు ఏ స్థలం కావాలంటే ఆ స్థలం యిప్పించడానికి తయారుగా వున్నాము

(శ్రీ ఎన్. వెంకటరత్నం:—ప్రతిపక్షాల నుంచి చెబుతున్నా దిక్కు లేదు.

(శ్రీ పి. రంగారెడ్డి:—ఏ గ్రామమో చెప్పండి

(శ్రీ ఎన్. వెంకటరత్నం:—పది గ్రామాల సంగతి కలక్టరుకు వ్రాసి యిచ్చాము.

(శ్రీ పి. రంగారెడ్డి:—విచారణ చేస్తారు

(శ్రీ కె. రంగచారి:—మీ అధికారులు వ్రాసి యిచ్చినవి తుడిచివేస్తున్నారు. కావాలంటే కాపీస్ పంపిస్తాము 15 రోజుల్లో చేస్తామని చెప్పిన సంవత్సరము తరువాత రెండు మాసాల్లో చేస్తామని మళ్ళీ చెబుతున్నారు.

(శ్రీ పి రంగారెడ్డి:—పేదవారు కోరుకున్నటువంటి స్థలం యిప్పించాలనేది పాలసీ. ఒక ఎకరం పేదవాడి స్థలం వుంటే ఎట్లా అన్నారు. ఆ యిబ్బంది వుంది.

(శ్రీ సయ్యద్ వసన్:—Why go so far to particular villages. We will go into the city and see.

(శ్రీ పి. రంగారెడ్డి:—అటువంటి ఆయనకు భూమి ఖరీదు యిప్పించడమో లేక సర్ప్లస్ ల్యాండు నుండి లేక పోరంబోకు నుండి యిప్పించే కార్యక్రమం ఉంది. అందువల్ల అటువంటి వారికి నష్టపెట్టే విధానము లేదు. ఇక ముందు గ్రామీణ ప్రాంతాల వారికి సంవత్సరానికి యిన్ని యిండ్లు కట్టించాలనే ఆలోచనతో — కొన్ని స్టేట్సులో రూరల్ హౌసింగు కార్పొరేషన్సు ప్రారంభించారు — మనము కూడా అటువంటిది ప్రారంభించుకొని, ఐదవ వంతు యిండ్ల స్థలం పొందినవారు తమ శ్రమద్వారా మిగతా 4 వంతులు మాడొక్క నుండి గాని, రిజర్వు బ్యాంకు పర్మిషను యిచ్చింది గాబట్టి బ్యాంకుల నుండి గాని లోన్సు ఇవ్వాలనేది వుంది. తక్కువ వడ్డీతో ఇవ్వాలనేది ఉంది. దానిని అవకాశంగా తీసుకొని ఈ కార్యక్రమం కొంత ముందుకు తీసుకుపోయే ఆలోచన ఉంది.

(శ్రీమతి కె. ఈశ్వరీబాయి:—సింగపూర్ సైపులో కట్టాలి.

(శ్రీ పి. రంగారెడ్డి:—యిక రూరల్ క్రిడిట్ గురించి చెప్పాలంటే మారటోరియం పెట్టినప్పుడు ఫిగర్సు ఏమంటే Number of suits pending against the agriculturists on the date of promulgation of the ordinance is 21,946 and the amount involved is Rs. 5½ crores. కేసెస్ యీ ఆర్డినెన్సు వల్ల నిలుపుదల చేయడం జరిగింది. వారందరికి రుణ భారం లేకుండా

తీసి వేసేదిఅమలులో పెట్టాం. మీరందరు దానిని శాసనం చేయవలసి ఉంటుంది. దాదాపు 5 కోట్ల రూపాయలవరకు రుణగ్రస్తులై నటువంటి పేదవారికి సహాయం జరుగుతుంటే ఏమి జరుగ లేదని చెబితే ఎంత బాధ పడాలి, యిది మేలు కాదా ? రంగదాసుగారు కో-ఆపరేటివ్స్ లోన్సు తీసివేయాలి అన్నారు, ఎప్పుడో వంద రూపాయలు అప్పు తీసుకుంటే యావజీవితం వడ్డీ చెల్లిస్తూ బాండెడ్ లేబరుగా ఉంటున్న వారికి సహాయం చేస్తే ఏమి సహాయం చేశారు, మీ బ్యాంకుల లోన్సు కూడా తీసివేయండి అని చెప్పడం సరైన విధానం గాదు. ప్రత్యామ్నాయంగా క్రిడిట్ దొరకడానికి ఏమి చేశారన్నారు మేము చేసింది, to make available easy credit particularly to small farmers and to render their agricultural operations fruitful, as a first step it is decided that 75% of the total borrowing of the primaries should be disbursed to small farmers — కనుక యీ విధంగా చేయడం జరిగింది. ఎవరెవరైతే కో-ఆపరేటివ్ మెంబర్సు కావడానికి కష్టంగా ఉందని అన్నారో వారందరు మెంబర్సు కావచ్చని చేయడం జరిగింది. కంజక్షన్ లోను 250 రూపాయల వరకు యిచ్చే పద్ధతి కూడా పెట్టడం జరిగింది. పోతే వారు ల్యాండు డిస్ట్రిబ్యూషను సంఖ్య ఏదో చెప్పారు, ఒకరికి ఎకరం కూడా రాదని చెప్పారు, ఒక్కొక్కరికి 5, 10 ఎకరాలు లభిస్తున్నాయన్నారు, ఒక ఎకరం యిచ్చారా అంటే ఎవరికి యిచ్చాం ? పేదవారికి యిచ్చాము. 5 ఎకరాల పొందడానికి తర్వాత ఉన్న వారు పేదవారికి క్రింద వస్తారు, ఒక ఎకరం, అర ఎకరం యిచ్చినా, అంతవరకు రెండు ఎకరాలు ఉండి ఉండవచ్చు, 22 లక్షల ఎకరాల యితర ప్రాంతాలు యిచ్చినవి ఉన్నవి.

(శ్రీ) కె. రంగదాసు —అది మాత్రం రెవిన్యూ మినిస్టరు గారిని అడిగి చెప్పండి. రెండు ఎకరాలు ఉన్నవారికి మళ్ళీ ఒక ఎకరం యివ్వడం నిజమా ? అనేది. అక్కడ ఉన్నటువంటి పరిస్థితులనుబట్టి — అక్కడ పేదవారికి సంఖ్య తక్కువ ఉండి సర్ప్లస్ లాండు ఎక్కువ ఉంటే వారికి 5 ఎకరాలు కూడా ఇచ్చే దానికి అవకాశం ఉందని నేను చెబుతున్నాను. వారికి భూములను పంచడమే కాకుండా దానిని బాగు చేసుకోడానికి, దానిని తనఖా పెట్టి క్రెడిట్ తెచ్చుకోనడానికి కూడా వసతులు కలుగజేయడం జరిగింది. యిది బూటకంగా పెట్టిన కార్యక్రమం అని చెప్పడం భావ్యం కాదు. మన ఆంధ్ర పరిదేశ్‌లో యీ కార్యక్రమంవల్ల పరిగతి సాధించామని, పరిజలలో విశ్వాసం ఉందని భావిస్తున్నాను. అది మా సంపూర్ణమైన విశ్వాసం. 1-50 p.m.

(శ్రీ) సి. వి. కె. రావు —ఎక్కడ పరిగతి సాధించారు ?

(శ్రీ) కె. వెంగళరావు —ఎన్ని చెప్పినా మీకు నచ్చితే కదా.—చెవిటి వారి దగ్గర శంఖం ఊదినట్లు. అది మీ తాతతరం కాదు అన్నారు యిదివరకు.

(శ్రీ) వి. (శ్రీ)కృష్ణ · —ఆర్డినెన్సు వచ్చిన తర్వాత, యాక్టు పెట్టిన తర్వాత 5 కోట్ల రూపాయలు రిలీఫ్ వచ్చింది. ప్రయారిటీ వారికి యిచ్చినప్పుడు, వారికి

క్రెడిట్ కావాలని అన్నప్పుడు యివ్వాలి కదా. వికర్ సెక్షన్సుకు ఏ బ్యాంకు ఎంత అడ్వాన్సు యిస్తుందో ఆ రేషియోలో మన కార్పొరేషన్సు డబ్బు కాని, గవర్నమెంటు డబ్బు కాని అక్కడ డిపాజిట్ చేస్తారా ?

(శ్రీ జె. వెంగళరావు —ఏ బ్యాంకు అయితే జిల్లాలలో వికర్ సెక్షన్సుకు లోన్సు యిప్పించడానికి ముందుకు వస్తున్నాయో ఆ బ్యాంకులలో కార్పొరేషన్సు ఫండ్సు డిపాజిట్ చేయడం జరుగుతున్నది. కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకుకు యిచ్చేటటువంటి దానిలో 75% చేస్తున్నాయి.

(శ్రీ బి. శ్రీకృష్ణ —తిరుపతి దేవస్థానంవారికి రోజుకు ఒక లక్ష 20 వేల రూపాయలు ఆదాయం వస్తుంది.

(శ్రీ జె. వెంగళరావు — ఆ పేరేచాని క్రిందకు వస్తుంది.

(శ్రీ బి. శ్రీకృష్ణ —మంగళగిరిలో ఉన్న దేవస్థానం డబ్బు తీసుకొనివెళ్ళి గుంటూరులో ఉన్న వైశ్యా బ్యాంకులో డిపాజిట్ చేస్తున్నారు — తన కొడుకుకు బ్యాంకులో ఉద్యోగం వస్తుందని.

(శ్రీ జె. వెంగళరావు —అది మంచి సూచనే. నేను దానిని తప్పకుండా ఆలోచిస్తాను.

(శ్రీ పి. రంగారెడ్డి.— కో ఆపరేటివ్ బ్యాంకులను స్ట్రెంథెన్ చేయాలని, కోఆపరేటివ్ బ్యాంకులలో తప్పకుండ ఉండాలని చెప్పడం జరిగింది. ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్సులో ఉన్న సర్ప్లస్ డబ్బును ప్రతి తాలూకాలో ఒక కోఆపరేటివ్ బ్యాంకులో ఉంచాలని మనం ఏర్పాటు చేస్తున్నాము అంతేగాకుండా క్రెడిట్‌కు సంబంధించి ప్రతి జిల్లాలో ఒక క్రెడిట్ ప్లానును తయారు కావాలని చెప్పి—అగ్రికల్చర్‌కు ఎంత, ఇండస్ట్రీస్‌కు ఎంత, ఏ బ్యాంకు ఎంత యిస్తుంది, మన అవసరం ఎంత అని దృష్టిలో పెట్టుకొని అచ్చటున్న కన్‌సల్టేటివ్ కమిటీ ద్వారా దానిని తీర్చాలనే ప్రయత్నం కూడా చేస్తున్నాము. ఈ క్రెడిట్ చాలా ముఖ్యమైన విషయం. ఇరిగేషన్ పొటెన్షియాలిటీ 5 మిలియనుల హెక్టార్సు అని శ్రీ రామలింగారెడ్డిగారు చెప్పారు. అది ఆల్ ఇండియా టార్గెట్. మన రాష్ట్రంలో ఏవిధంగా ప్రతి సంవత్సరం ఖర్చు పెట్టామో నేను చెప్పాను. అట్లాగే మేజర్ ప్రాజక్టుల క్రింద అదనంగా ఎంత వస్తుందనే విషయం కూడా చెబుతాను During 1976-77, 1.24 lakh hectares will be drought under Major and Medium Projects and 54,000 hectares under minor Irrigation Projects During 1977-78 the corresponding figures would be 90,000 hectares and 49,300 hectares పంచాయతీ రాజ్ క్రింద ఉన్నటువంటి చెరువుల క్రింద డి. పి. ఏ. పి. క్రింద కట్టే చెరువుల క్రింద కాని మొత్తం 41 వేల హెక్టార్సు ఇరిగబుల్ లాండు అదనంగా వస్తుందని చెబుతున్నాను. మనం ఇరిగేషనుకు కాని పవర్‌కు కాని అదనంగా డబ్బు ప్లానింగు కమీషనునుంచి తెచ్చుకుంటే అవి సత్వరంగా పూర్తి చేసుకోవచ్చును. భవిష్యత్తులో హెచ్చు డబ్బు ఇరిగేషనుకు ఖర్చు పోతుంది కనుక అదనంగా నిధులు తెచ్చుకొని దానిని అభివృద్ధి చేయవచ్చునని చెబుతున్నాను.

(శ్రీ ఎ. శ్రీరాములు:— టోటల్ పవర్ ఫెయిల్యూర్ గురించి ఏమి చెప్పలేదు. Almost all the Members have referred to the collosal mismanagement of the Electricity Board and the total failure of electricity. From both sides this issue has been raised.

(శ్రీ పి. రంగారెడ్డి:— మనం వెళ్ళిలోగా ఎలక్ట్రిసిటీ మినిష్టరుగారితో స్పెషల్‌గా చెప్పిస్తాను. I would request him to make a statement in detail rather than to deal it myself.

(శ్రీ ఎ. శ్రీరాములు :—మంత్రిగారు రెండు పాయింట్ క్లెరిఫికేటుగా వదలివేసారు. There are two important points. One is the misuse of official machinery for the collection of funds and the other is the production of colour film 'Memorable Events' "మరుపురాని మధుర ఘటనాలు" ఏమిటో, దానికి ఎంత ఖర్చు పెట్టారో—ఆ వివరాలు చెప్పండి.

(శ్రీ పి. రంగారెడ్డి :—దానిని ప్రొడ్యూస్ చేసింది నిజం ఆ డిటెయిల్సు నా దగ్గరలేవు. ఇప్పుడు దానిని గురించి మరచిపోదాము.

Sri A. Sriramulu :—This is an evasive reply. I would like to know the money spent on that picture and what exactly is the authority for this Government to spend, because this is a deliberate malpractice. I think the Ministry will have to take full responsibility. There is no justification for spending that money.

Sri P. Ranga Reddy :—I do not have that figure I will give figure to the House on some other occasion.

(శ్రీ సి.వి.కె రావు :— ఆ మరపురాని మధుర ఘటనాలలో యాక్టు చేసిన పిసి స్టార్ ఎవరు ?

Sri Syed Hasan :—Can you assure me that the points raised by me would be looked into.

Sri P. Ranga Reddy :—I assure not only the hon. friend Mr. Syed Hasan but all others who have raised the points which I have not covered, I shall personally take care to look into them and try to do my best in the matter.

Sri A. Sriramulu :—And give a reply, because your predecessor Sri N. Ramachandra Reddy adopted a very good practice. When there was no time to give a reply, he was sending the replies on the points of the Members.

ANNOUNCEMENT

Mr. Speaker :—I received a letter from the Governor. It says : "Mr. Speaker, I write to acknowledge with thanks the receipt of your D. O. Letter in which you were kind enough to send me a copy of the Resolution adopted by the Andhra Pradesh Legislative Assembly thanking me for the Address of the Joint Session of both the Houses of Legislature on the 21st March, 1977. I am extremely grateful to the House for the Resolution".

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1977-78

Mr Speaker —The question is. on the recommendation of the Governor a sum not exceeding 390,97,27,300 rupees be granted in advance in respect of the essential expenditure for a part of the financial year 1977-78 as per the heads of Demands shown below

Demand Number	Service and purpose	Sums not exceeding
		Rs
I	State Legislature	33,81,300
II	Governor and Council of Ministers	17,30,300
III	Administration of Justice	1,85,18,500
IV	Elections	1,37,45,300
V	General Administrative Services	1,89,07,400
VI	District Administration	7,29,14,300
VII	Land Revenue Department	2,54,44,700
VIII	Stamps and Registration	68.07,500
IX	Excise Administration	1.61,32.000
X	Commercial Taxes Administration	1,39,36,700
XI	Transport Department	3,65,73,300
XII	Treasury and Accounts Administration	1,50,30,600
XIII	Police Administration	12,02,25,000
XIV	Jails Administration	99,92,300
XV	Stationery and Printing Department	1,53,79,000
XVI	Public Works	3,24,12,000
XVII	Fire Services	62,50,000
XVIII	Pensions	7,03,86,000
XIX	Political and other Pensions	74,57,000
XX	Education	51,93,19,200
XXI	Medical and Health Services	23,04.70,700
XXII	Housing	1,17,65,200
XXIII	Urban Development	9,77.00,300
XXIV	Information and Publicity	81,47,000
XXV	Labour and Employment	1,27,93,700
XXVI	Civil Supplies Administration	92,00,000
XXVII	Social Welfare	8,57,57,100
XXVIII	Tribal Welfare	3,81,51,300

Demand Number	Service and purpose	Sum not exceeding
XXIX	Women and Child Welfare ..	63,72,700
XXX	Relief on account of Natural Calamities	1,66,81,600
XXXI	Relief and Rehabilitation ..	53,15,000
XXXII	Administration of Relgious Endowments ..	19,72,000
XXXIII	Co-operation ..	7,99.54,900
XXXIV	Agriculture	25,39,94,800
XXXV	Minor Irrigation ..	7,45,85,200
XXXVI	Animal Husbandry	3,87,53,800
XXXVII	Dairy Development .	1,09,36,300
XXXVIII	Fisheries .	93,18,800
XXXIX	Forests .	3,91,60,000
XL	Community Development .	6,62,49,600
XLI	Industries	5,31,07,500
XLII	Village and Small Industries .	1,16,63,900
XLIII	Mines and Minerals ..	1,83,79,100
XLIV	Multipurpose River Projects .	30,57,24,300
XLV	Irrigation .	65,69,84,000
XLVI	Power Development ..	47,01,14,800
XLVII	Minor Port Development ..	48,92,500
XLVIII	Road Development .	16,23,71,600
XLIX	Tourism .	6,81,700
L	Compensations and Assignments to Local Bodies and Panchayatraj Institutions	4,19,59,100
LI	Other General Economic Services ..	4,32 75,700
LII	Loans to Government Servants and other Miscellaneous Loans ..	1,87,51,000
	Total ·	390,97,27,300

The motion was adopted and demands granted.

Mr. Speaker —The House now stands adjourned till half past eight O'Clock on the 30th day of March, 1977.

(The House then adjourned till 8.30 a.m. on 30th March, 1977).